ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారం, జనవరి 9, 2014

13 వ శా. స. XII – III సమావేశం, వాల్యూం -- VI నంబరు -- 6

శక సంవత్సరం – 1935, పుష్యం – 19

WEDNESDAY, THE 9th JANUARY, 2014

13 L.A. XII - III SESSION, VOL— VI No. - 6

19 - Paush, 1935 - S.E.

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ నాదెండ్ల మనోహర్
ఉప సభాపతి	:	శ్రీ మల్లు భట్టి విక్రమార్క
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ పి. కిష్టా రెడ్డి శ్రీ జి. వెంకట శేషు శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్
కార్యదర్శి	:	శ్రీ ఎస్. రాజ సదారామ్
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె. సత్యనారాయణ రావు శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు శ్రీ వి. నరసింహాచార్యులు శ్రీమతి టి. సుశీల శ్రీ ఎం. విజయ రాజు శ్రీ వి. రమేష్ కుమార్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. వి. సుబ్బారెడ్డి శ్రీ టి. బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ కె. రాజ్ కుమార్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి ఎ. చంద్రభాగ శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి శ్రీమతి ఆర్. వనితా రాణి శ్రీ పి. నరసింహ శ్రీ బి. కమలాకర్ డా.(శ్రీమతి) వై. కామేశ్వరి శ్రీ ఇ. సంజీవ రావు శ్రీ కె. వెంటేశ్వర రావు శ్రీ డి. జగన్ మోహన్ రావు శ్రీ బి. ప్రభాకర రావు శ్రీమతి కె. భారతి శ్రీమతి డి. విజయ కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(13వ శాసన సభ)
(12వ సమావేశపు మూడవ సమావేశము : పన్నెండవ రోజు)

గురువారము, జనవరి 9, 2014

సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. సభా కార్యక్రమము
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
3. సభా కార్యక్రమము
4. సభా కార్యక్రమము
5. ప్రభుత్వ తీర్మానము
వై.ఎస్.ఆర్.సి.పి. సభ్యులను సభ నుంచి ఒకరోజు సస్పెండ్ చేయుట గురించి
6. భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (రెండవరోజు) (కొనసాగింపు)
7. సభా కార్యక్రమము
8. భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (రెండవరోజు) (కొనసాగింపు)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

గురువారం, జనవరి 9, 2014

* * *

(ఉదయం 9.00 గంటలకు సభ సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సభా కార్యక్రమము

(సభ ప్రారంభమైన వెంటనే కొందరు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "సేవ్ ఆంధ్రప్రదేశ్" "సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి" "మన ఆంధ్రప్రదేశ్‌ను సమైక్యంగా ఉంచాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డులను అధ్యక్ష స్థానంవైపు ప్రదర్శిస్తూ పోడియం వద్దకు చేరి "రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ బిల్లుపై ఓటింగ్ పెట్టాలి", "సీమాంధ్రకాళ *" "జై సమైక్యాంధ్ర" "జై జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

మిస్టర్ స్పీకర్ : ఈనాటి వాయిదా తీర్మానాలు :

(1) సమైక్య ఆంధ్ర, తెలంగాణ ఉద్యమాల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై చర్చను కోరుతూ శ్రీ ఎస్. ఆనంద్ బాబు గారు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(నినాదాలు కొనసాగింపు)

శ్రీమతి విజయమ్మగారిచ్చిన వాయిదా తీర్మానం కూడా చదవాలా వద్దా? Let me first read out the notices given for Adjournment Motions.

(Interruptions)

మీ స్థానాల్లో మీరు కూర్చోండి. మీకో పరిష్కార మార్గం చూపిస్తాను కూర్చోండి. Please go back to your respective seats. I will give you a suggestion and a solution. Please go back to your seats. మీరిచ్చిన నోటీసుకి నేను మీకు పరిష్కారం చూపిస్తాను. శ్రీమతి విజయమ్మ గారు నిన్న రాసిన ఉత్తరానికి నేను పరిష్కారం చూపిస్తాను. Please go back. Vijayamma garu, please call back your Members. I will give a solution,

(నినాదాలు కొనసాగింపు)

---

* Expunged as oredered by the Chair

I will speak to your Leader. Please go back your respective seats. Let me talk to your Leader. Put off the Placards please. మీరు లేవనెత్తిన అంశంపైన పరిష్కారం చూపిస్తాను. దయచేసి మీ స్థానాలకు మీరు వెళ్లి కూర్చోండి. మీ ఫ్లోర్ లీడర్‌తో నేను చర్చిస్తాను. మీకు మాట్లాడటానికి అవకాశం ఇస్తాను. Please go back your seats. What is this that are you doing everyday?

(వినాదాలు కొనసాగింపు)

అర్థం చేసుకోండి. మీరు లేవనెత్తిన అంశానికి పరిష్కారం చూపిస్తాను. సభా సమయాన్ని ఈవిధంగా మీరు వృథా చేయకండి. I will give a solution. Please go back to your seats. What is it that are you doing? You should not obstruct business like this. What is this? Show some restraint.

Another notice given for Adjournment Motion was with regard to:

(2) రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలని కోరుతూ శాసనసభలో తీర్మానం చేయుట గురించి శ్రీమతి వై.ఎస్. విజయమ్మ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(3) గ్రామ సేవకుల వేతనాల సవరణ గురించి చర్చను కోరుతూ శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(Interruptions Continued)

The House is adjourned for half-an- hour.

(The House then adjourned at 9.05 A.M for half-an-hour)

ఉ.11.10

(విరామానంతరం సభ తిరిగి ఉదయం గం. 11.13 నిమిషాలకు సమావేశమైనది.)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

సభా కార్యక్రమము

(ఈ సందర్భంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు 'జై సమైక్యాంధ్రప్రదేశ్' 'సేవ్ ఆంధ్రప్రదేశ్' 'మన ఆంధ్రప్రదేశ్‌ని సమైక్యంగా ఉంచాలి' 'సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి' అని రాసి ఉన్న పేపర్ ప్లకార్డులు చేబూని స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని 'జై సమైక్యాంధ్ర' 'జై జై సమైక్యాంధ్ర' అంటూ నినాదాలు చేయసాగారు.)

MR. SPEAKER: I request the Members to please cooperate. ఐదు రోజులుగా సభా సమయం వృధా అయిపోయింది. అందరూ జాగ్రత్తగా, కలసికట్టుగా చర్చలో పాల్గొని మీ, మీ అభిప్రాయాలను చెప్పండి. తద్వారా మీ ప్రజల నాడి మీరు వినిపించుకోవచ్చు. అందుకు మీకు అవకాశం ఉంది. అందరూ కూడా చర్చలో పాల్గొనవచ్చు. దయచేసి కూర్చోండి. I urge the Members to please go back to your seats. మీకున్నటువంటి అనుమానాలన్నింటినీ కూడా....

(పోడియం వద్దనున్న వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'సర్, మా డిమాండ్‌లను కన్సిడర్ చేయండి' అంటూ పదే పదే అభ్యర్థించసాగారు.)

వినండి, ఒక్క నిమిషం వినండి. మీకున్న అనుమాలన్నింటినీ కూడా తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. ఐదు రోజుల నుండి అన్ని విధాలుగా చర్చలు జరిపాం. మీరు కూడా సహకరించండి. కొంచెం సహనంతో, సభా సాంప్రదాయాల గురించి తెలుసుకోండి. ఏ విధంగా చర్చలు జరుపుకోవాలి, ఏ విధంగా రూల్స్ పాటించాలి వంటి వాటి పైన మీకు కూడా అవగాహన కలగాలి.

('సార్ మాకు ఒక్క అవకాశమివ్వండి' అంటూ పోడియం వద్దనున్న వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు.)

నేను తప్పకుండా అవకాశం ఇస్తాను. O.K. you go back. నేను విజయమ్మ గారికి మైకిస్తాను. పదండి. Go back to your seats. విజయమ్మ గారికి మాట్లాడేందుకు నేను అవకాశం ఇస్తాను. దయచేసి కూర్చోండి. సభలోకి ప్లకార్డులు దయచేసి తీసుకు రావద్దు. Please co-operate. Go back to your seats.

('జై సమైక్యాంధ్ర' అంటూ నినాదాలు చేస్తూ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి వారి స్థానాలకు తిరిగి వెళ్ళారు)

శ్రీమతి వై.ఎస్. విజయమ్మ (పులివెందుల): అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. మేము చర్చకు వ్యతిరేకమూ కాదు, చర్చను అడ్డుకోవాలనీ కాదు. అధ్యక్షా, మేము పోరాడుతోంది ఎందుకంటే – బిల్లు విచిత్రమైన పరిస్థితుల్లో, ఎన్నడూ లేని విధంగా.. 1956 తరువాత ఒక పాలసీ, ఒక విధానం లేకుండా, ఒక సాంప్రదాయం పాటించకుండా, కనీసం ముఖ్యమంత్రి గారు సభలో లేకుండా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభలో లేకుండా...

(ఈ సందర్భంలో అధికార పార్టీకి చెందిన చెందిన కొందరు సభ్యులు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన మరి కొందరు సభ్యులు గౌరవ ముఖ్యమంత్రిగారు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభలోనే ఉన్నారంటూ అభ్యంతరం వ్యక్తం చేయసాగారు.)

(అదే సందర్భంలో 'ఇప్పుడు కాదు, బిల్లును సభలో ప్రవేశ పెట్టినప్పుడు ఇద్దరూ సభలో లేరు' అంటూ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రతి స్పందించారు)

...బిల్లు ప్రవేశ పెట్టడం మన దురదృష్టం అధ్యక్షా. ఆర్టికల్–3 ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉన్నా కూడా, ఇష్టమొచ్చినట్లుగా రాష్ట్ర విభజన చేయాలి అని కాదు...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)
(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'మాట్లాడవద్దనడానికి మీకు హక్కు ఎక్కడిది' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి అనసాగారు.)

...ఒక పాలసీ ఉండాలని, రాష్ట్రం తరపున తీర్మానం ఒకటి ఉండాలని ఎన్నో కమీషన్‌లు చెప్పాయి. కానీ మనం అదేదీ పాటించకుండా, ఈ అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టుకోవడం జరిగింది. ఇది చాలా దురదృష్టకరం. అధ్యక్షా, ఒక్క ఉదాహరణ చెబుతాను. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ....

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)
ఒక్క ఐదు నిముషాలే అధ్యక్షా...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం కొనసాగింది)
SRI P.KESHAV: Let them confine to subject. They cannot comment on us.

మిస్టర్ స్పీకర్: (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) మీరు కూర్చోండి. నేను చెప్తాను. దయచేసి మీరు కూర్చోండి. ... విజయమ్మగారూ....

శ్రీమతి వై.ఎస్.విజయమ్మః అధ్యక్షా, ఒక్క ఐదు నిముషాల్లో ముగిస్తాను. ఎక్కువ మాట్లాడను...

మిస్టర్ స్పీకర్ః మరొక రెండు పార్టీల వారు మాట్లాడిన తరువాత మరలా మీకు మాట్లాడడానికి అవకాశం వస్తుంది. అప్పుడు మీరు సుదీర్ఘంగా మాట్లాడవచ్చు...

శ్రీమతి వై. ఎస్. విజయమ్మః నేను డిబేట్ చేయడం లేదు అధ్యక్షా...

(ఈ సమయంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

MR.SPEAKER: I am talking to your Leader. Why are you speaking on behalf of her? కూర్చోండి. దయచేసి కూర్చోండి. (శ్రీమతి వై.ఎస్.విజయమ్మను ఉద్దేశించి) మీ పార్టీకి కొన్ని అభ్యంతరాలు ఉన్నాయన్నారు. అలాగే కొన్ని అంశాలపైన మీకు అనుమానాలున్నాయన్నారు. కాబట్టి వాటిని ప్రస్తావించడానికి మీకు అవకాశం ఇచ్చాను. దయచేసి మీరు వాటి గురించి ప్రస్తావించండి.

ఉ.11.20

శ్రీమతి వై.ఎస్.విజయమ్మః పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బీ.సీ.రాయ్ ఉన్నప్పుడు బేరుబారు ప్రాంతం పాకిస్తాన్‌లో కలపాలని శాసనసభలో తీర్మానం చేసినప్పుడు శ్రీ వి.వి.రాజేంద్రప్రసాద్ సుప్రీం కోర్టుకు పోయినందువల్ల ఈ రోజు భారతదేశములో అంతర్భాగమై ఉంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి, మీరు కూర్చోంటే వారందరూ కూర్చుంటారు. Please sit down.

శ్రీమతి వై.ఎస్.విజయమ్మః కేంద్ర నాయకులు, రాష్ట్ర నాయకులందరూ శాసనసభలో జరిగేది సభ్యుల అభిప్రాయాలు మాత్రమేనని, ఓటింగ్ ఉండదని చెబుతున్నారు. మా భయాలు మాకున్నాయి. అందుకే శాసనసభలో తీర్మానం పెట్టాలని చాలా పోరాడాము. కేబినెట్‌కు రాకమునుపే తీర్మానం పెట్టాలని ముఖ్యమంత్రిగారిని కోరాం. దీని కొరకు తీర్మానం పెట్టించాలని రాష్ట్రపతి గారిని కూడా కోరాం. శాసనసభలో తీర్మానం పెట్టాలని అన్ని రకాలుగా ప్రయత్నం చేశాం. కాని తీర్మానం పెట్టకుండానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టారు. బిల్లును ప్రవేశపెట్టటం వల్ల ఓటింగ్ జరుగుతుందో లేదో మా పార్టీకి నమ్మకం లేదు. విభజనకు అనుకూలమా, వ్యతిరేకమా అనేది ముందే ఓటింగ్ ద్వారా తీసుకోవాలని తమను కోరుతున్నాం. బిల్లుపై ఓటింగ్ ఉండాలని కోరుతున్నాం. మా పార్టీ సభ్యులు మాట్లాడకపోతే రాష్ట్ర విభజనకు అనుకూలమని అందరూ మా పార్టీని టార్గెట్ చేస్తున్నారు.

(అంతరాయం)

ఈ రోజు మనం చర్చలో పాల్గొంటే, పదేళ్లు కలిసి ఉండాలని, రాష్ట్ర రాజధాని ఎక్కడని, వివిధ అంశాల గురించి మాట్లాడితే రాష్ట్ర విభజనకు అనుకూలమే కదా! నాయకులందరికీ చేతులెత్తి అభ్యర్థిస్తున్నాను. ఈ రోజు మన రాష్ట్రం అభివృద్ధి చెంది, దేశంలో మూడవ స్థానంలో ఉంది. అటువంటి రాష్ట్రాన్ని విభజించకుండా సమైక్యంగా ఉంచాలని కోరుతున్నాను. మేము రాష్ట్ర విభజనకు వ్యతిరేకం, చర్చకు ముందు ఓటింగ్ పెట్టాలని కోరుతున్నాం. ఈ విషయాన్ని రికార్డ్ చేయాలని కోరుతున్నాం. మేము చర్చలకు వ్యతిరేకం, అడ్డు కాదు. మా 23 మంది శాసనసభ్యులు విభజనకు వ్యతిరేకం, సమైక్యంగా ఉండాలని కోరుతున్నాం.

(అంతరాయం)

MR.SPEAKER: Let me clarify. దయచేసి కూర్చోండి. శ్రీమతి వై.ఎస్.విజయమ్మ గారు లేవనెత్తిన కొన్ని అంశాలపై ఇప్పటివరకు రెండు దఫాలుగా బీ.ఏ.సీ. నిర్వహించుకున్నాం. బీ.ఏ.సీలో చాలా స్పష్టంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుపై ఏ విధమైన పద్ధతిని అవలంభించి ఎలా చర్చించుకోవాలి, ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా జరిగింది, మనం ఏ విధంగా చేసుకుంటే బాగుంటుందని అందరితో చర్చించి ఒక నిర్ణయానికొచ్చాం. ఆ నిర్ణయం మేరకు సభ జరుగుతోంది. ఎవరికైతే బిల్లుపై అభ్యంతరాలు, అనుమానాలున్నాయో వాటిని తొలగించడానికి ప్రభుత్వం తరపు నుంచి మరియు శాసనసభాపతిగా నేను మీ అందరితో చర్చించి ఆ అనుమానాలు తొలగించడానికి ప్రయత్నం చేశాం. బిల్లుపై చర్చ జరగాలి, చర్చ జరిగిన తరువాత సభ్యులుగా మీకున్న వెసులుబాటు, అవకాశాలను మీరు ఉపయోగించుకోవచ్చు. అది సాధారణంగా శాసనసభలో జరుగుతున్న ప్రక్రియ. దాన్ని మీరు గౌరవించండి. అందరు కూడా ఇంత ముఖ్యమైన విభజన బిల్లు మీద చర్చించకపోవడం మంచిది కాదనే నిర్ణయానికొచ్చి, సభ్యులందరూ కూడా మీ సహకారాన్ని కోరుతున్నారు. మీరు కూడా వారి విజ్ఞప్తి మేరకు, తప్పకుండా సహకరించాలని నేను కోరుతున్నాను.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

Before I go further, I request the Hon'ble Minister for Finance to add. Then I will come to you.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(ఆర్థికశాఖా మంత్రి): గౌరవనీయులైనటువంటి శ్రీమతి వై.ఎస్.విజయమ్మ గారు మాట్లాడుతూ వారికి, వారి పార్టీకి కొన్ని అనుమానాలు ఉన్నాయని ప్రస్తావించారు. గడిచిన రెండు బీ.ఏ.సీ. సమావేశాలు చూసినట్లైతే వారు కూడా స్వయంగా అన్ని పార్టీ నాయకులతో, ప్రతినిధులతోపాటు బీ.ఏ.సీ. సమావేశాలలో పాల్గొన్నారు. ప్రభుత్వం వైపు నుంచి, ప్రతిపక్ష పార్టీ నుంచి, ఇతర రాజకీయ పార్టీల నుంచి వచ్చిన సభ్యులు మాకు అనేక అంశాలపట్ల అవగాహన కావాలని తమను అడిగాం అధ్యక్షా. తమరు కూడా తమకున్న ఆలోచనలతో, ఇతర రాష్ట్రాలలో విభజన ప్రక్రియని మీరు అధ్యయనం చేసిన తరువాత మనం ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకొని ఆ విధానం ప్రకారం మనం వెళదామని సభ్యులందరికీ నచ్చజెప్పారు. రెండవ దఫా జరిగిన బీ.ఏ.సీలో కొన్ని

అనుమానాలొచ్చాయి. వచ్చిన అనుమానాల విషయంలో కూడా మీరు చాలా స్పష్టంగా ప్రశ్నించినపుడు తిరిగి చెప్పడం జరిగింది. ఈ వేళ శాసనసభలో బిల్లు మీద చర్చించాల్సిన అవసరం ఉంది. రెండు, మూడు ప్రాంతాలలో ప్రజల మనోభావాలకు అద్దం పట్టే విధంగా, ప్రజాప్రతినిధులుగా ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన మనం, ప్రాంతాలకు అతీతంగా సభ్యుల అభిప్రాయాలను స్పష్టంగా చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. వాటిని రికార్డు చేసుకోవాల్సిన బాధ్యత మా మీద ఉంది. అలాగే ఈ చర్చ కొనసాగే సందర్భంలో సభ్యులకు శాసనసభ నియమ, నిబంధనల ప్రకారం అనేక హక్కులు, విధానాలు ఉన్నాయి. వాటి బాధ్యతలను నెరవేర్చుకొనే అవకాశం ఉంది. దానికి మేము, మిగిలిన సభ్యులు తమరిని బీ.ఏ.సీలో అడిగినప్పుడు కూడా ఏయే సందర్భాల్లో ఏ విధంగా వెళదాం అనే విషయాలలో ఆయా సంద ర్భాలనుబట్టి మనం చర్చించుకోవచ్చు. ఆ కార్యక్రమాన్ని మనం కొనసాగించుకుంటాం. కానీ ప్రత్యేక పరిస్థితి ఎదురైన సందర్భమిది. రాష్ట్ర ప్రజానీకమంతా శాసనసభ, శాసనపరిషత్తు వైపు చూస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న ప్రజాప్రతినిధులందరికీ కూడా ఆయా ప్రాంతాల ప్రజల ఆలోచనలు చెప్పా లనే కోరిక, ఆలోచనతో ఉన్నాం. తప్పనిసరిగా ఇవన్నీ కూడా చర్చల్లోనే మనం సాధించుకోగలం. మనం దాన్ని ఒప్పించుకొనే ప్రయత్నం చేయాలని అందరం కూడా అనుకున్నాము. బి.ఎ.సి.లో కూడా చర్చ జరగడానికి అందరం సహకరించాలని అనుకున్నాము. శ్రీమతి వై.ఎస్.విజయమ్మ గారు ప్రతీ బి.ఎ. సి.కి కూడా వస్తున్నారు. వారితోపాటు వారి సభ్యులు కూడా వస్తున్నారు. వారిప్పుడు లేవనెత్తిన అంశాలు బి.ఎ.సి.లో అడిగినప్పుడు మీరు కూడా స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి మేము కూడా చెప్పాం. అయితే ఇవాళ మనం చర్చను జరగకుండానే మనమేదైనా ఒక తీర్మానం మీద ఓటింగ్ జర గాలా, మరొకటి జరగాలా అంటే ఇవాళ పరిస్థితి ఎవరి ప్రాంతంలో ఏమి జరుగుతుందో చెప్పాలి కదా అధ్యక్షా. ఆయా ప్రాంతాల్లో ఆయా ప్రజల మనోభావాలేంటో ఈ సభకు తెలియాలి, అన్ని ప్రాంతాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఇక్కడున్నారు. అందరికి కూడా తెలియాల్సిన అవసరం ఉంది. ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియాల్సిన అవసరం ఉంది. ఈ బిల్లుని మనం ఏర్పాటుచేసుకొన్నది కాదు అధ్యక్షా. ఈ బిల్లు రాష్ట్రపతి అనుమతితో కేంద్ర ప్రభుత్వం నుంచి సభ్యుల అభిప్రాయాల్ని తీసుకోవడానికి వచ్చిన బిల్లు.

ఉ.11.30

కాబట్టి దీని మీద మనం చర్చ జరపకుండా తీర్మానం పెట్టుకోవాలా లేకపోతే ఇంకోటి పెట్టుకోవాలా, లేకపోతే ఓటింగ్ పెట్టుకోవాలా అనేది కాకుండా అసలు మన అభిప్రాయాలు చెప్పకుండానే ఏమి చెయ్యాలనేదాని గురించి ....

(ఆ దశలో ఓటింగ్ అంటున్నారేమిటి సార్...... అంటూతెలంగాణారాష్ట్ర సమితి పార్టీ సభ్యులు శ్రీ టిహరీశ్వర్ రావు తదితరులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ అంతరాయం కలిగించారు. ప్రతిగా వైఎస్ఆర్‌సిపి సభ్యులు కూడా అంతరాయం కలిగించసాగారు.)

అధ్యక్షా, రాష్ట్రపతి గారు ఈ ముసాయిదా బిల్లును పంపినప్పుడు సభ్యుల యొక్క అభిప్రాయాలను, ఆలోచనలను, సభ యొక్క అభిప్రాయాన్ని కూడా మాకు పంపమని చెప్పడం జరిగింది. సభ్యుల అభిప్రాయాన్ని కాని, సభ్యుల యొక్క ఆలోచలను కాని ఏ విధంగా రికార్డు చేసి పంపిస్తారనేది మీరు నిర్ణయించి తీసుకోవలసిన ఆలోచన. మీరు బిఎసిలో చెప్పారు. బిఎసిలో నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం మీరు చర్యలు చేట్టండి. మాకేమీ అభ్యంతరం లేదు. కాని అధ్యక్షా, ఇవ్వాళ వారు చెప్పినట్లు దీనిని(ఓటింగ్) ముందు జరపాలనడం సరియైనది కాదు. చర్చ సుదీర్ఘంగా జరగాలి. అన్ని ప్రాంతాల ప్రజల అభిప్రాయాలు మనం ప్రస్ఫుటంగా ఈ సభలో అన్ని పక్షాల నుంచి చెప్పాలి. ఇది జరిగిన తరువాతనే ఏ రకమైన ఆలోచన చేయాలనేది మీరు నిర్ణయం తీసుకుంటారు. అది అందరితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని మీరు బిఎసిలో కూడా చెప్పడం జరిగింది. ఆ అభిప్రాయాన్ని మేము గౌరవిస్తున్నాము. కాబట్టి అధ్యక్షా, నేను గౌరవనీయురాలైన విజయమ్మ గారిని మీ ద్వారా కోరేదేమంటే ఇప్పుడే తీర్మానానికి ఓటింగ్ పెట్టాలి, లేకపోతే ఇప్పుడే తీర్మానాన్ని సభలో ఉంచాలనడం సరియైనది కాదు. మా సభ్యులు చర్చను ప్రారంభించారు. వాళ్ల సభ్యులను కూడా చర్చలో పాల్గొనమనండి. చర్చను కొనసాగించమనండి. అన్ని పార్టీల నాయకులు మాట్లాడవలసి వుంది. మా పార్టీ తరువాత తెలుగు దేశం పార్టీ వారు మాట్లాడవలసి వుంది. అట్లాగే తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ వారు మాట్లాడవలసి వుంది. వైఎస్ఆర్‌సిపి వారు మాట్లాడవలసి వుంది. ఆయా పార్టీల నాయకులు మాట్లాడేటప్పుడు వాళ్లవాళ్ల ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను, మనోభావాలను చెప్పే అవకాశం వుంది.

అధ్యక్షా, ఒక బండిని నడిపేటప్పుడు ఎద్దు ముందూ, బండి వెనక వుంటాయి. ఆ విధంగా అయితేనే బండి సాఫీగా నడుస్తుంది. ఆ బండి సాఫీగా నడవాలంటే ఆ ప్రకారం వుండాలి. అట్లాగే ఈ సభ సజావుగా నడవాలంటే అందరం కలిసి తీసుకున్న నిర్ణయం మేరకు, అందరం కలిసి బిఎసిలో చేసిన ఆలోచన మేరకు సభ సజావుగా నడవడానికి గౌరవ ప్రతిపక్ష నాయకులైన విజయమ్మ గారు, వారి సభ్యులు సహకరించాలి. వారు కాని, వారి పార్టీ సభ్యులు కాని లేవనెత్తిన అంశాలను మీరు పరిగణనలోకి తీసుకున్నారు. ఇవ్వాళ జరిగే చర్చల్లో మనం ఇవ్వాల్టి నుంచైనా పాల్గొనకపోతే బాగుండదు. ఇప్పటికే పది రోజులు ఈ చర్చలు జరగలేదు. ఈ రాష్ట్ర ప్రజల యొక్క ఆలోచనలను మనం ఈ సభ ద్వారా చెప్పే ప్రయత్నం చేయడం లేదు. ఇప్పటికే ప్రజలు మన వైపు చూస్తున్నారు. అన్ని పార్టీలు కూడా వారి వారి అభిప్రాయాలను చెప్పడానికి, అన్ని ప్రాంతాలకు సంబంధించిన ప్రజల అభిప్రాయాలను పార్టీలకు అతీతంగా చెప్పడానికి అందరూ సిద్ధంగా వున్నారు. దయచేసి వారంతా సహకరించి వారి వారి అభిప్రాయాలను ఈ సభలో చెప్పడానికి సహకరించమని, సభ సజావుగా నడవడానికి వారి పూర్తి సహకారమందించమని తమ ద్వారా గౌరవ విజయమ్మ గారికి, వారి సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఆ దశలో సభలో వున్న కొంతమంది వైఎస్ఆర్‌సిపి సభ్యులు వెల్‌లోకి వచ్చారు.)

మిస్టర్ స్పీకర్: మీరు చైర్‌కు ఇచ్చిన హామీ ఏమిటి? మీరు మళ్లీ వెల్‌లోకి వస్తున్నారేమిటి? I request the Floor Leader to ask your Members to please go back to their seats and sit down.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ): సార్, విజయమ్మ గారు తమ పార్టీ గురించి ఎంత ఊహించుకున్నా మాకు అభ్యంతరం లేదు. కాని ఈ సభ సమావేశాలు ప్రారంభమైనప్పట్నుంచి సభలోనే వుంటున్న మా పార్టీ నాయకుడు చంద్ర బాబు నాయుడు గారు సభలో లేరు అన్న అభిప్రాయాన్ని బయటికి పంపడం సరియైనది కాదు. నేను ఒకటే కోరుతున్నాను. సభకు సహకరించమని వైఎస్ఆర్ కాంగెస్ పార్టీ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవ్వాళ ఒక గంభీరమైన సమస్య మనముందుంది. ప్రజల యొక్క ఆకాంక్షలకు మనోభావాలకు అనుగుణంగా మనం ఇవ్వాళ ఇక్కడ మాట్లాడవలసిన అవసరముంది. ఓటింగ్ పెట్టి దానిని ఓడించాల్సిన బాధ్యత మనందరి మీదా వుందని నేను కోరుతున్నాను. ఇది శాసన సభ బాధ్యత. నేను ఈ శాసన సభ సాక్షిగా జగన్మోహన్ రెడ్డి గారిని మీరు కలిసి రండి అని పిలుపునిస్తున్నాను. మీరు మాతో కలిసిరండి, సమైక్యవాదానికి ఓటు వేద్దాం....... ఈ బిల్లును ఓడిద్దామని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను సార్.

(ఆ దశలో సభలో వున్న వైఎస్ఆర్‌సిపి సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని వుయ్ వాంట్ ఓటింగ్........ వుయ్ వాంట్ ఓటింగ్ అంటూ గట్టిగా నినాదాలు చేస్తూ అంతరాయం కలిగించసాగారు.)

MR.SPEAKER: He only wanted to clarify. Please sit down. Why are you showing your anger?

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for half an hour.
(Then the House adjourned at 11.36 a.m.)

మ.12.20

(స్వల్ప విరామానంతరం సభ మ.12.22కి ప్రారంభమైంది. మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

సభా కార్యక్రమము

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్‌ఆర్‌సిపికి చెందిన శాసనసభ్యులు బిల్లుపై ఓటింగ్ జరపాలి అని నినాదాలు చేయసాగారు.)

MR.SPEAKER: Please go back to your seats. అనేక సందర్భాలలో చర్చలు జరిపి, ఐదు రోజుల నుండి అన్ని విధాలుగా ప్రయత్నం చేసి, దయచేసి సహకరించాలని సభలో ఉన్న పార్టీలన్నీ కోరిన తరువాత, మరల నేను కోరిన తరువాత కూడ ఈ విధంగా సభను అడ్డుకోవడం సబబు కాదు. మీకు ఎటువంటి అనుమానాలు ఉన్నా వాటిని తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రతి ఒక్క సభ్యుడికి ఉన్న హక్కును మీరు కూడా ఉపయోగించుకోండి. ప్రతి సందర్భంలో మీకు అవకాశం ఇచ్చాము. మీ అనుమానాలను తొలగించడానికి మేము ప్రయత్నం చేశాము. అయినా మీరు సహకరించడం లేదు. ఇది సబబు కాదు. దయచేసి కూర్చోండి. Please go back to your seats.

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్‌ఆర్‌సిపికి చెందిన శాసనసభ్యులు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అంటూ నినాదాలు చేయసాగారు.)

డా. ఎస్. శైలజానాథ్ (శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, మరొక్కసారి మీ ద్వారా వైఎస్‌ఆర్‌సిపి సభ్యులకు, వారి నాయకురాలికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు సంక్లిష్టమైన పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును ఏ విధంగా ఈ శాసనసభ చేస్తుందోనని మొత్తం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువాళ్లు అందరూ చూస్తున్న నేపథ్యంలో మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. క్షణక్షణానికి మాటలు, నిర్ణయాలు మార్చుకుంటూ తెలుగు వాళ్ల యొక్క ఐక్యత కోసం ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం చర్చలో పాల్గొనవలసిందిగా వారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: Please go back to your seats. దయచేసి సహకరించండి. మీ సభ్యులను పిలవండి. Please go back to your seats.

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్‌ఆర్‌సిపికి చెందిన శాసనసభ్యులు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అంటూ నినాదాలు చేయసాగారు.)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, అనేక సందర్భాలలో రాష్ట్ర ప్రజల యొక్క భవిష్యత్తును నిర్దేశించే ఈ ముసాయిదా బిల్లు మీద చర్చించాలని అన్ని పార్టీలు సిద్ధమై చర్చకు సిద్ధ పడుతుంటే ఈ రోజు వైఎస్ఆర్‌సిపి సభ్యులు కూడా చర్చలో పాల్గొనాలని చెప్పి పదే పదే విజ్ఞప్తి చేస్తున్నా, వాళ్లు చర్చలో పాల్గొనడానికి సిద్ధ పడడం లేదు. ఇది చాలా బాధాకరము. 9 కోట్ల మంది ప్రజానీకం యొక్క భవిష్యత్తు ఈ సభలో చర్చించవలసిన అవసరం ఉందని అన్ని ప్రాంతాల ప్రజా ప్రతినిధులు కోరుకుంటూ ఉంటే ఈ రోజు వైఎస్ఆర్‌సిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి ఈ విధంగా అసభ్యంగా ప్రవర్తించే పద్ధతి ఇప్పటికైనా విడనాడి చర్చలలో పాల్గొనాలని ప్రభుత్వం నుండి వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ పార్టీ సభ్యులందరూ వారి సీట్లలో కూర్చొని చర్చలో భాగస్వాములు కావాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం తరఫున మీ ద్వారా వైఎస్ఆర్‌సిపి సభ్యులకు మరోసారి అప్పీల్ చేస్తున్నాను.

(అప్పటికే పోడియం వద్దనున్న వైఎస్ఆర్‌సిపికి చెందిన శాసనసభ్యులు జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర అంటూ నినాదాలు చేయసాగారు.)

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, ఈ రాష్ట్ర శాసనసభలో రాష్ట్ర భవిష్యత్తు పైన రాష్ట్రపతి ద్వారా కేంద్ర ప్రభుత్వం పంపిన బిల్లుపై చర్చ జరగాలని ప్రభుత్వం ఆశించింది. అన్ని ప్రాంతాల నుండి అన్ని పక్షాల ప్రజల అభిప్రాయాలు శాసనసభలో వ్యక్తీకరించాలని తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నలుమూలలా ఉన్న ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించాలని, రాష్ట్ర శాసన సభ్యుల యొక్క మూడ్‌ను బట్టి కఠిన నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అత్యంత బాధాకరమైన నిర్ణయం తీసుకునే అవకాశం కల్పించినందుకు నిజంగా చింతిస్తున్నాము. ఇది మాకు ఏ మాత్రం సంతోషం కాదు.

ప్రభుత్వ తీర్మానము

వై.ఎస్.ఆర్.సి.పి. సభ్యులను సభ నుంచి ఒకరోజు సస్పెన్డ్ చేయుట గురించి

Speaker Sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members be suspended from the service of the House for one day i.e., today:

Sri A. Amaranath Reddy
Sri Golla Babu Rao
Sri Tellam Balaraju
Sri Mekapati Chandrasekhar Reddy
Sri. B. Gurunath Reddy
Sri Bhumana Karunakara Reddy
Sri Dharmana Krishna Das
Sri Kapu Ramachandra Reddy
Sri Pinnelli Rama Krishna Reddy
Smt. Bhooma Shoba Nagi Reddy
Sri G. Srikanth Reddy
Sri Balineni Srinivasa Reddy
S K. Srinivasulu

Smt. Mekathoti Sucharitha
Sri Venkata Rami Reddy. K

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members be suspended from the service of the House for one day i.e., today:

Sri A. Amaranath Reddy
Sri Golla Babu Rao
Sri Tellam Balaraju
Sri Mekapati Chandrasekhar Reddy
Sri. B. Gurunath Reddy
Sri Bhumana Karunakara Reddy
Sri Dharmana Krishna Das
Sri Kapu Ramachandra Reddy
Sri Pinnelli Rama Krishna Reddy
Smt. Bhooma Shoba Nagi Reddy
Sri G. Srikanth Reddy
Sri Balineni Srinivasa Reddy
S K. Srinivasulu
Smt. Mekathoti Sucharitha
Sri Venkata Rami Reddy. K

(PAUSE)

The motion was carried and the Members named by the Hon'ble Minister for Legislative Affairs were suspended from the service of the House for one day.

MR. SPEAKER: I request the Members suspended to please withdraw from the House.

మ.12.30

భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (రెండవరోజు) (కొనసాగింపు)

శ్రీ వట్టి వసంతకుమార్ (పర్యాటక మరియు సాంస్కృతిక శాఖా మంత్రి) : అధ్యక్షా, మీ అనుమతితో నేను నిన్న ఈ డిబేట్‌ను ప్రారంభించడం జరిగింది. నేను రెండు వాక్యాలు పూర్తిగా మాట్లాడకముందే గందరగోళం జరిగిన నేపథ్యంలో సభను ఈరోజుకి వాయిదా వేయడం జరిగింది. I seek the permission of the Chair to reiterate my stand once again as my opening remarks.

అధ్యక్షా, భారత రాజ్యాంగానికి మూల స్థంభమైన ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా, established Constitutional and Democratic పద్ధతులకు విరుద్ధంగా ప్రత్యేకించి ఆంధ్ర, రాయలసీమ ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా, వారిపై రుద్దబడుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన కొరకు పంపబడిన ఈ బిల్లును నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీమతి వై.ఎస్. విజయలక్ష్మి : అధ్యక్షా, బిల్లుకు ముందు ఓటింగ్ జరపాలని మా డిమాండ్‌ను మీరు అంగీకరించనందుకు నిరసన తెలుపుతూ బయటకి వెళ్తున్నాము.

(ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి వై.ఎస్. విజయలక్ష్మి సభ నుండి బయటకు వెళ్లారు)

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకి అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి సహకరించండి. Please sit down …… I request you to please sit down. Next you will get an opportunity. Please sit down,

శ్రీ వట్టి వసంతకుమార్ : ఈ రాష్ట్రాన్ని un-democratic, anti constitutional పద్ధతులలో రెండుగా విడదీయడానికి ప్రయత్నించడంలో భాగంగా, రాష్ట్ర భాగం మొత్తం ఆర్థిక ప్రగతి, ఆదాయం, నదీజలాలను పొందవలసిన వాటా, సాంఘిక విద్య, ఆరోగ్య మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలకు సంబంధించి లెక్కించలేనంత తీవ్ర నష్టానికి బలవంతంగా గురవుతుంది. ఈ నష్టాన్ని తిరిగి పూడ్చుకోవాలంటే, హెచ్ఎండిఏ పరిధి మాదిరిగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అయిదు దశాబ్దాల కాలం పడుతుంది. ఇదంతా ఈ రాష్ట్రంలోని మెజారిటీ ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా, జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ సిఫార్సులకు వ్యతిరేకంగా ………… జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ యొక్క మాటల్లో చెప్పాలంటే ఈ విభజన జరగకపోతే తెలంగాణా ప్రాంతం ఆర్థికంగా, ఇతర విధాలుగా నష్టపోదు కాని విభజన జరిగినట్లయితే కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు యాభై సంవత్సరాలు నష్టపోతాయి. నేను ఈ సందర్భంగా శ్రీ కృష్ణ కమిటీ నివేదికలో ఒక మాటను కోట్ చేస్తున్నాను. I quote :

> "Subsequently, the State saw significant academic and social progress for over three decades. As a result, Andhra Pradesh today stands as one of the front runners among the progressive States in the country. It could arguable be said that this very progress has led Telangana to revive the demand for separate State in order to gain greater political gain."

ఇది శ్రీకృష్ణ కమిటీ యొక్క అబ్జర్వేషన్. ఏ విభజన ప్రక్రియ అయినా కూడా అన్ని ప్రాంతాల వారికి, న్యాయసమ్మతం గానూ, పారదర్శకంగా ఉండవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన ఆ విధంగా కనబడడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెజారిటీ ప్రజల వ్యతిరేకత ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో మెజారిటీ శాసనసభ్యుల యొక్క అభీష్టానికి వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం ఎందుకు ఈ రాష్ట్ర విభజన విషయంలో ముందుకు వెళ్తుందో అర్థం కావడం లేదు. ఇదంతా చూస్తుంటే కేంద్రప్రభుత్వానికి ఫెడరల్ స్ఫూర్తి పట్ల, అమలులో ఉన్న రాజ్యాంగ సాంప్రదాయాల పట్ల చాలా చిన్నచూపు ఉన్నట్లు కనబడుతుంది. కేంద్ర, రాష్ట్ర సంబంధాల విషయమై ఏర్పాటుచేయబడ్డ రెండు ముఖ్యమైన కమీషన్లు ఏమిటంటే జస్టిస్ సర్కారియా కమీషన్, రెండవది జస్టిస్ పూంచీ కమీషన్. ఈ రెండు కమీషన్లు కూడా నూతన రాష్ట్రాల ఏర్పాటును రాజ్యాంగంలోని ఆర్టికల్ 3ని అనుసరించి,

అందుకోసం ఏర్పాటు చేయబడిన కమీషన్, కమిటీ గాని వాటి సిఫార్సుల మేరకు మరియు సంబంధిత రాష్ట్ర శాసనసభ యొక్క అభ్యర్థన మేరకు మాత్రమే చేపట్టాలని చెప్పడం జరిగింది. ఇతర రాష్ట్రాల ఏర్పాటు విషయంలో ఇలాంటి పద్ధతులను, సాంప్రదాయాలను పాటించినట్లే, కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన విషయంలో ఎందుకు పాటించడంలేదో అర్థం కావడంలేదు. ముఖ్యంగా తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు విషయమై కేంద్రప్రభుత్వం నియమించినట్టి జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ - తమ యొక్క 461 పేజీల సుదీర్ఘ నివేదికలో ఆంధ్రప్రదేశ్‌ను ఐక్యంగా ఉంచడం మాత్రమే మంచి ఆప్షన్ అని చెప్పిన మాటను నేను గుర్తుచేస్తున్నాను. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం ఎందుకు అత్యుత్సాహంతో ముందుకు వెళ్తుందో అర్థం కావడం లేదు. జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ నివేదికలో చాలా ముఖ్యమైన భాగాన్ని మీకు చెబుతున్నాను.

మ.12-40

Some other options particularly brining into focus the issue of backwardness of Rayalaseema region and some other parts of the State were also suggested by different stakeholders and these two points have been examined. After considering all aspects, the Committee found keeping the State united. The United Andhra Pradesh Assembly is being suggested for continuing the development movement of three regions and keeping in mind the National perspective. With firm political and administrative management, it should be possible to convey conviction to the people that this option would be in the best interest of the people and would provide satisfaction to the maximum number of the people in the State. It would also take care of the uncertainty over the future of Hyderabad as an Educational, Industrial and IT Hall. Our destination for management of water and Irrigation resources on an equitable basis, a technical body that is water management Board and on Irrigation project development corporation in expanded role have been recommended. The above course of action should meet all the issues raised by Telangana people satisfactorily".

చాలా క్లారిటీతో జస్టిస్ శ్రీకృష్ణ కమీషన్ రిపోర్టు ఇచ్చింది. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం తాము నియమించిన జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోని ప్రజలతో, వివిధ వర్గాలతో పది మాసాలు పాటు విస్తృతంగా సంప్రదింపులు జరిపి సమర్పించిన నివేదికపై కనీసం చర్చించకుండా, ఈ రాష్ట్ర శాసనసభ కనీసం తీర్మానాన్ని చేపట్టకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించడం మిక్కిలి దురదృష్టకరం. అసలు కేంద్ర ప్రభుత్వం జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్‌ను ఎందుకు నియమించింది? మరలా ఆ కమిషన్ నివేదికను ఎందుకు వదిలివేసింది? అసలు జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఇష్టానికి వ్యతిరేకంగా ఉన్నందుననే విస్మరించారని, తనకు నచ్చిన విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు డిమాండ్లు అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. 1956కు ముందు నుంచి విదర్భ ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ ఉంది. 1956లో మొదటి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమీషన్ విదర్భ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సిఫార్సు చేసింది. అదే విధంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని నాలుగు రాష్ట్రాలుగా విభజించడానికి ఆ రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసినప్పటికీ ఏమాత్రం స్పందించని కేంద్ర ప్రభుత్వం కేవలం తెలంగాణ అంశాన్ని మాత్రం చేపట్టడం చాలా విడ్డూరంగా ఉంది. పార్లమెంట్‌లో 2000 ఆగస్టు 1వ తేదీన విదర్భ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్ర

ప్రతిపత్తి విషయమై కేంద్ర హోంశాఖ చేసిన ప్రకటనను అనుసరించి నూతన రాష్ట్రాల ఏర్పాటు విషయంలో పాటించాల్సిన విధివిధానాల గురించి, ఆ విషయంలో ఉండాల్సిన దృఢవిధానాల గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలుసునని అర్థమవుతుంది. పార్లమెంట్‌లో అప్పటి హోం మంత్రి గారు మాట్లాడినది నేను కోట్ చేస్తున్నాను.

"In the year 1953 and 1954, the State Re-organization Commission was constituted and Indian states were re-organised on a linguistic basis. It will be in fitness of things, if another State's Re-organization Commission is constituted today. There have been different demands from different States as well as different regions. The people of Vidharba raised with a particular demand is opposed by the people of the rest of Maharastra. We have begun in the mind that we can exceed to a demand from a particular region only if due weightage is given to it by passing a resolution to that effect in the State Legislative Assembly. It does not mean that we will concede everything passed by the State Assembly, but with regard to creation of a State, the Assembly Resolution signifies a general consensus".

మరొక ముఖ్యమైన విషయం కోట్ చేస్తున్నాను. అప్పటి కేంద్ర హోం శాఖా మంత్రి చిదంబరం గారు తెలంగాణ అంశంపై తేది.9.12.2009న ఒక ప్రకటన చేస్తూ ఈ విషయమై రాష్ట్ర శాసనసభలో ఒక ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు.

"The process of forming the State of Telangana will be initiated and an appropriate resolution will be moved in the State Assembly".

పైన పేర్కొన్న విధంగా రాజ్యాంగబద్ధమైన సంప్రదాయాలను పరిశీలించడం ద్వారా మాత్రమే ప్రస్తుతం ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం చాలా అన్యాయంగా ప్రవర్తిస్తున్నదని అర్థమవుతుంది.

రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, చట్టాలకు, నియమనిబంధనలకు అత్యంత గౌరవమిచ్చే మనం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో రాష్ట్ర శాసనసభ తీర్మానం పొందకుండా చేపట్టిన అప్రజాస్వామిక ప్రక్రియను నిలుపుదల చేయమని, అందుకు కావలసిన చర్యలు తీసుకోమని గౌరవ రాష్ట్రపతి గారికి, గౌరవ ప్రధానమంత్రి గారికి గతంలోనూ, ఇటీవల కాలంలో కూడా అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేశాం. దురదృష్టవశాత్తు ఈ విభజన ప్రక్రియ యావత్తు ఎలాంటి సంప్రదాయాలు, పద్ధతులు పాటించకుండా ముందుకు పోతున్నది. ఎలాంటి కారణాలు, లక్ష్యాలు కూడా తెలియజేయకుండా 2013 ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ బిల్లు 2013లోని అంశాలపై పూర్వ సమాచారం అందించకుండా హడావిడిగా పునర్‌వ్యవస్థీకరణ బిల్లును తయారుచేసి శాసనసభ అభిప్రాయం కోరడం చూస్తుంటే ఈ రాష్ట్రంలోని 8.5 కోట్ల మంది జనాభా భవిష్యత్తుపై అత్యంత ప్రభావంతోబాటు ఇతర అనేక అంశాలపై ఎలాంటి చర్చ అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం భావిస్తుందని అనుకొంటున్నాను.

ఈ సందర్భంగా మీకొక విషయం తెలియజేయాలనుకుంటున్నాను. నేనొక రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. రాజకీయాలలో మా కుటుంబం నుంచి నేను నాల్గవ తరానికి

చెందినవాడిని. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం విడిపోయినప్పటి ఉమ్మడి శాసనసభలో మా తాతగారు డిప్యూటీ స్పీకర్‌గా ఉండేహరు. మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి ఆంధ్ర రాష్ట్రం కర్నూలు రాజధానిగా ఏర్పాటైన తర్వాత అప్పటి శాసనసభలో కూడా మా తాతగారు డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించారు. ఆ విషయం పెద్దలు అశోక గజపతిగారికి తెలుసు. వారి తండ్రిగారు మా తాతగారు శ్రీ పసల సూర్యచంద్రరావు గారు చాలా సన్నిహిత మిత్రులు. కానీ ఈ రోజు ఈ చర్చను సభలో ప్రారంభించవలసిన అగత్యం నాకు వస్తుందని నేను అనుకోలేదు.

భారతదేశ రాజకీయ చరిత్రలో జరిగిన ఒక ముఖ్యమైన అంశాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించదలచాను. 1969లో భారత రాష్ట్రపతి పదవికి ఎన్నిక జరిగింది. అప్పుడు ప్రధానమంత్రిగా శ్రీమతి ఇందిరా గాంధీ గారు ఉన్నారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కానీ, కేంద్ర ప్రభుత్వాన్ని గానీ కొద్ది మంది చేతుల్లో పెట్టుకొని నడుపుతుండేవారు. వారినే అప్పుడు సిండికేట్ అనేవారు. ఆ సిండికేట్‌లో కామరాజ్ నాడార్ గారు, నిజలింగప్ప గారు, మొరార్జీ దేశాయ్ గారు ఉండేవారు. ఇందిరా గాంధీ గారిని ప్రధానమంత్రిని చేయడానికి కూడా వారే దోహదపడ్డారు. ఆ తరవాత వచ్చిన రాష్ట్రపతి ఎన్నికలలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నీలం సంజీవరెడ్డి గారిని రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించింది. వారి నామినేషన్ పత్రాల మీద వారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ శ్రీమతి ఇందిరాగాంధీగారు సంతకం పెట్టారు. కానీ తరవాత ఏ కారణంవలనో, లేక సిండికేట్ చెప్పుచేతల్లో ఉండడం ఇష్టం లేకనో, వారి చెప్పుచేతల్లో దేశ భవిష్యత్తు ఉండకూడదని అనుకున్నారో సిండికేట్ వల్ల ప్రజలకు మేలు జరగదని అనుకున్నారు. అప్పటికే రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా శ్రీ వి.వి. గిరి గారు, సి.డి.దేశ్‌ముఖ్ గారు నామినేషన్ వేసినందున త్రిముఖ పోటీ ఉన్నది. అప్పుడు శ్రీమతి ఇందిరా గాంధీ గారు మనసు మార్చుకొని అత్మప్రబోధానుసారం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ సందర్భంలో చాలా తీవ్రమైన పోటీ ఉన్నది. రాష్ట్రపతి పదవికి ఎలిమినేషన్ ప్రాసెస్‌లో ఎన్నిక జరిగింది. ఎన్నికల ఫలితాల తొలి రౌండ్‌లో ఎన్నిక పూర్తి కాలేదు. వి.వి.గిరి గారు వెనుకబడ్డారు. తొలి రౌండ్‌లో వెనుకబడ్డప్పుడు అప్పటి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి.పి.మిశ్రా గారు ఇందిరా గాంధీ గారి వద్దకు వచ్చి మేడం, మన అభ్యర్థి ఓడిపోయే పరిస్థితిలో ఉన్నారు, వారు ఓడిపోతే మాత్రం మిమ్మల్ని ప్రధానమంత్రి పదవి నుంచి తప్పిస్తారు, లేదంటే అటువంటి పరిస్థితిని తప్పించాలంటే మీరు రాజీనామాకు సిద్ధంగా ఉండండని, ఎన్నిక ఫలితాలు ప్రకటించగానే రాజీనామా చేయాల్సి వస్తుందని చెప్పారు. అంత క్లిష్టపరిస్థితుల్లో సి.డి.దేశ్‌ముఖ్ గారు ఎలిమినేట్ అయితే, ఆయన ఓట్లు రెండవ ప్రాధాన్యతాక్రమంలో వి.వి. గిరి గారికి పడడంవల్ల వారు రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.

(అంతరాయం)

ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే..................

మ.12.50

అధ్యక్షా, కొన్ని రాజకీయ నిర్ణయాలు ఈ సమాజం మీద, ఈ రాష్ట్రం మీద, దేశం మీద ప్రజలకు మేలు చేయడానికి గానీ, కీడు చేయడానికి గానీ ఏ రకంగా ప్రభావితం చేస్తాయో ఉదాహరణగా చెబుతున్నాను. శ్రీమతి

ఇందిరా గాంధీ గారు ఆ రోజున స్వతంత్రంగా వ్యవహరించే నిమిత్తం ఆ నిర్ణయం తీసుకుని వి.వి.గిరి గారిని రాష్ట్రపతిని చేయడం ద్వారా తదుపరి కాలంలో బ్యాంకుల నేషనలైజేషన్ చేసినా, ల్యాండ్ సీలింగ్ యాక్టుని తీసుకుని వచ్చినా ఇవన్నీ రాష్ట్రపతి ఆమోదంతో అమలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అప్పట్లో మా ఇంట్లో జరిగిన సంఘటన చెబుతాను. "అప్పుడు నేను ప్రీయూనివర్సిటీ పూర్తి చేసి డిగ్రీలో చేరాను. ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ మూలంగా రాజకీయాల్లో చురుకుగా ఉండేవాడిని. మా తాతగారు ఇందిరా గాంధీ గారు చేసింది తప్పని పది మంది పెద్దల దగ్గర మాట్లాడేవారు. ఆయన నెహ్రూ కూతురు అయి ఉండవచ్చు కానీ ఆరోజుల్లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయం తీసుకుని సంజీవరెడ్డి గారిని క్యాండిడేట్‌గా డిక్లేర్ చేస్తే పార్టీకి వ్యతిరేకంగా ఇందిరా గాంధీ గారు పనిచేస్తారా అని ఆరోజు మా తాతగారు మాట్లాడటం నేను విన్నాను. దానిని మా తండ్రి వ్యతిరేకించారు. పార్టీ నిర్ణయం ఏదైనా కావచ్చు, ప్రధాన మంత్రిగా ఆమెకు వెసులుబాటులో ఉండే ఒక మంచి వ్యక్తిని ఎన్నుకోవడానికి ఆమె దోహదపడింది అని మా తండ్రి గారనేవారు." కేవలం ఈ రాజకీయ విభేదాల మూలంగా మా తండ్రి, మా తాత గారు కొన్ని సంవత్సరాలు మాట్లాడుకోలేదు. ఆరోజుల్లో రాజకీయాలు అంత సున్నితంగా ఉండేవి. అదే ఇందిరమ్మ అనేక సంస్కరణలు అమలు చేసిన తరువాత 'భారత దేశానికే ఇందిరమ్మ' అయింది. భారత దేశ ప్రజానికే సొంత తల్లి అనిపించింది. నేను కూడా ఇందిరా గాంధీ గారిని సొంత తల్లిగా భావిస్తాను. ఇందిరా గాంధీ గారు 1972వ సంవత్సరంలో పార్లమెంటులో మాట్లాడుతూ.......

MR.SPEAER: You can come back to that Vasanth garu....

SRI VATTI VASANTH KUMAR: Yes sir, I will be coming back. అధ్యక్షా, నేను ఇంతకు ముందే క్లియర్‌గా చెప్పడం జరిగింది. మమ్మల్ని దోపిడీదారులు అన్నారు, దోచుకున్నామని అన్నారు. నేను ఈరోజు సభాపూర్వకంగా చెబుతున్నాను, మేము గానీ, మా పూర్వీకులు గానీ దోపిడీ విధానంలో ఎటువంటి తప్పు చేసినా ఆ తప్పును సరిదిద్దుకుంటానని, దానికి బాధ్యత వహిస్తానని చెబుతున్నాను. దయచేసి దీనిని సాధికారికంగా నిరూపించమని కోరుతున్నాను. జస్టిస్ శ్రీకృష్ణ కమీషన్ నివేదికలో ఈ దోపిడీ ఆరోపణలు తప్పని నిరూపణ జరిగింది. అయితే ఈ రాష్ట్ర విభజనకు కారణం శ్రీకృష్ణ కమీషన్ రిపోర్టని......

(శ్రీ టి.హరీశ్‌రావుచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: హరీష్‌రావు గారు మీకు కూడా మాట్లాడటానికి అవకాశం వస్తుంది. Please don't interrupt. Let the Member express then you can come back.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి): సార్, ఇది చాలా సున్నితమైన అంశానికి సంబంధించిన చర్చ. దయచేసి సభ్యులెవరూ ఇంటరప్ట్ చేయవద్దు. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరేమి మాట్లాడతారో మాట్లాడండి. వేరే వాళ్లను ఇంటరప్ట్ చేయకండి.

శ్రీ టి.హరీష్.రావు(మైకు లేకుండా): వాస్తవాలు చెప్పమనండి సార్.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: మీకు వాస్తవాలు అనిపిస్తే వాస్తవాలుగా తీసుకోండి లేకపోతే మీరు మాట్లాడేటప్పుడు రివర్ట్ చేయండి. సెన్సిటివ్ ఇష్యూస్ మాట్లాడినప్పుడు రెచ్చగొట్టే విధంగా కాకుండా వేరే ప్రాంతాల వాళ్లను ఒప్పించే విధంగా మాట్లాడవలసిందిగా సభ్యులందర్నీ కోరుతున్నాను. ప్రతీ ఒక్కరూ వారి భావాల్ని చెబుతూ వేరే వాళ్ల భావాలను కూడా ఒప్పించే విధంగా మాట్లాడవలసిన అవసరం ఉంది. ఇంత ముఖ్యమైన చర్చ జరిగేప్పుడు ప్రజా ప్రతినిధులుగా మనం ఏదంటే అది మాట్లాడి, రెచ్చగొట్టుకోవలసిన అవసరం లేదు. రాజ్యాంగం ఏ విధంగా ఉందో, మన పద్ధతులు ఏ విధంగా ఉన్నాయో, కన్వెన్షన్స్ ఏ విధంగా ఉన్నాయో అదే పద్ధతుల్లో మనం సభను

జరుపుకుందాం. ఒకరికొకరు మర్యాద ఇచ్చుకోవలసిన అవసరం ఉంది. ఇంత క్లిష్ట పరిస్థితిలో కూడా మనం పెద్ద మనుషులుగా వ్యవహరిస్తామా, లేదా అని 9 కోట్ల మంది ప్రజలు మనల్ని చూస్తున్నారు. దయచేసి ఒకర్నొకరు రెచ్చగొట్టుకోకుండా మీరు మాట్లాడేటప్పుడు మీరు మాట్లాడండి మేము అడ్డు రాము. వేరే వాళ్లు మాట్లాడేటప్పుడు వాళ్లను మాట్లాడనీయండి.

శ్రీ టి.హరీష్ రావు(మైకు లేకుండా)ః అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ః హరీష్‌రావు గారూ దయచేసి కూర్చోండి. You will get it next time. Let him continue. The Leader of the House has made a very good appeal.

శ్రీ వట్టి వసంత కుమార్ః అధ్యక్షా, ఈ సందర్భంగా స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారు తేదీ.21.12.1972 న ముల్కీ నిబంధనల్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంపై చర్చిస్తూ ఆమె అన్న మాటల్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకుందాం. I quote that:

"There is over all rationality in the formation of our various states and we should be very careful not to break this foundation of rationality in momentary passions. We should consider the feelings of the people, but it will be very wrong for the Government to set aside the feelings. We must see what is there in the larger interest of the people. She further said that this State has long cultural and historical tradition and each state has become a political entity in its own special way. Andhra Pradesh has a distinct cultural unity for thousands of years. The name has been found in the earlier Bhuddist writings. All the parts which now constitute Andhra Pradesh have been under one umbrella for long periods of history. Let us just not look at just the immediate period of history".
ఈ మాటలు పార్లమెంటులో శ్రీమతి ఇందిరా గాంధీ గారు అన్నారు.

అధ్యక్షా, "ఈ బిల్లు విషయంలో ఆల్‌రెడీ మేము శ్రీ కృష్ణ కమీషన్ వేశాము, ఆ రిపోర్టు బేస్ చేసుకుని మేము ఈ చర్చను చేపట్టాము" అని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అధ్యక్షా, శ్రీకృష్ణ కమీషన్ రిపోర్టులో 5వ రికమెండేషన్ ద్వారా రాష్ట్ర విభజన జరిగిందని చెబుతున్నారు కాబట్టి ఆ రిపోర్టులో ఉన్న ఒక పదానికి చాలా విలువ ఉంది. ఈ రాష్ట్ర విభజన జరిగితే "consensus" ద్వారా జరగాలని శ్రీకృష్ణ కమీషన్ రికమెండ్ చేయడం జరిగింది. గత నెల డిసెంబరు, 10వ తేదీన లోక్‌సభలో హోం మినిస్టర్ గారు మాట్లాడుతూ "consensus" అన్నారు. కానీ అది ఆచరణలో ఎక్కడా కనబడటం లేదు. అధ్యక్షా, ఈరోజు శాసన సభ, శాసన మండలి, లోక్‌సభ, రాజ్యసభల్లో "consensus" కి నిర్వచనం ఇప్పుడు జరుగుతున్నదైతే బహుశా నిఘంటువులను కూడా మార్చాల్సిన అవసరం ఉంటుంది. అధ్యక్షా, "consensus" అంటే ఏకీభావం కాకపోవచ్చు not solely, everybody is accepting it, కానీ ప్రస్తుతం మెజారిటీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఈ రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తున్నారు. దీనికి కారణమేమిటి, ఎలా consensus తీసుకు రావాలి, దీనికి పరిష్కారం ఎలా తీసుకు రావాలి? Consensus అంటే group decision making process that seeks consent of all participants. కానీ మనం అది సాధించామా? గడచిన కొద్దిరోజులుగా శాసన సభ సభ్యులు గానీ, శాసన మండలి సభ్యులు గానీ, పార్లమెంటు సభ్యులు గానీ, టెలివిజన్, ప్రింట్ మీడియాలో మాట్లాడుతున్నా, వాదులాడుకుంటున్నా, కొట్లాడుకుంటున్నా సంఘటనలు మనం చూస్తున్నాం. అధ్యక్షా, నాలుగైదు రోజుల క్రితం "ముఖ్యమంత్రి గారు తెలంగాణా ప్రాంతంలో ప్రాజెక్టును ఇనాగరేట్ చేయడానికి వస్తే ముఖ్యమంత్రి గారి హెలికాప్టర్‌ను పేల్చేస్తాము" అని ఒక బాధ్యత కలిగిన పార్లమెంటు సభ్యులన్నారు.

("షేమ్, షేమ్" అని కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు)

నిన్న టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గారి కుమార్తె కవిత గారు మాట్లాడుతూ 'ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు బ్యాటింగ్ చేస్తున్నారంటే, మేం బంతుల బదులు బాంబులు విసురుతాం' అని చెబుతున్నారు. అధ్యక్షా, ఈ సమాజం ఎక్కడికి వెళుతోంది? భావితరాల వారికి మనం ఏం చెబుతున్నాం?

శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, ఒక్క నిమిషం మైకివ్వండి.

శ్రీ వట్టి వసంత కుమార్ః అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్ః వసంత కుమార్ గారూ.. ఒక్క నిమిషం.

శ్రీ టి. హరీష్‌రావుః ఒక్క నిమిషం..

MR.SPEAKER: I have given you an opportunity to clarify. Let him also clarify.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట)ః వట్టి వసంత కుమార్ గారు బాగా చెబుతున్నారు. మేం ఇంకొక విషయం వారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మీరు ఆయన అన్న దానిపైనే, you want to clarify.

శ్రీ టి. హరీష్‌రావుః ఎస్ సార్.. సకల జనుల సమ్మె జరిగేటప్పుడు, గౌరవ పార్లమెంటు సభ్యుడు వేణుగోపాల్ రెడ్డి గారు బాంబులు పెట్టి రైళ్లపట్టాలు పేల్చివేస్తామంటే, దాంట్లో వారికి అబ్జెక్షన్ లేదా? వారు కూడా పార్లమెంటు సభ్యులే కదా? కాబట్టి, మీరు రూలింగ్ ఇవ్వండి సార్.

MR.SPEAKER: I have given an opportunity for you to clarify. Do you want to clarify what he had said?

శ్రీ టి. హరీష్‌రావుః మైకివ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ వట్టి వసంత కుమార్ః అధ్యక్షా, మీకు కొన్ని విషయాలు చెప్పాలి. నేను..

MR.SPEAKER: I request that let's not get into any personal remarks against anybody, especially those who are not in the House. Please avoid the names of those who are not in the House.

SRI. VATTI VASANTHA KUMAR: Yes Sir. I will do that.

శ్రీ డి. నరేంద్ర కుమార్‌: సార్, చిన్న సబ్మిషన్ ఉంది సార్.

మిస్టర్ స్పీకర్‌: నేను మీకు అవకాశం ఇస్తానండీ. నేను మీకు అవకాశం ఇస్తానని చెప్పాను కదండీ? I have assured the Member, that I will give an opportunity.

శ్రీ వట్టి వసంత కుమార్‌: అధ్యక్షా, నేను పాఠశాల విద్యాభ్యాసం మద్రాసులోని రామకృష్ణ మిషన్ హైస్కూల్లో చేయడం జరిగింది. కానీ, భాషా బేధం మూలంగానేమో గానీ, ఈ రోజుక్కూడా మద్రాసు నాది అన్న భావన నాకు కలగలేదు. నేను హైదరాబాదులో పుట్టి పెరిగిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాను. నాకు పిల్లనిచ్చిన మామ ఈ రాష్ట్రంలో ఒక పేరు మోసిన అడ్వకేట్ శ్రీ తలారి అనంత్‌బాబు గారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో..

(తె.దే.పా. సభ్యులు శ్రీ పి. కేశవ్‌చే అభ్యంతరం..)

MR.SPEAKER: Firstly, you must cooperate Kesav Garu. It is not fair. You must cooperate.

శ్రీ వట్టి వసంత కుమార్‌: శ్రీయుతులు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనూ.. జనార్ధన రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనూ రెండు విడతలు వారు అడ్వకేట్ జనరల్‌గా పని చేశారు.

MR.SPEAKER: I have given an opportunity earlier. మళ్లీ అదేవిధంగా అడిగితే ఎట్లా? Let's not have any interruptions. Let the member conclude his speech. Then the other member will get an opportunity. Please sit down.

శ్రీ వట్టి వసంత కుమార్‌: మద్రాసు అడ్వకేట్ జనరల్ రాజ అయ్యంగార్ దగ్గర కూడా ఆయన జూనియర్‌గా పని చేశారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR.SPEAKER: Any member, who is speaking, let him conclude his speech. Please resume your seats.

శ్రీ వట్టి వసంత కుమార్‌: ఈ రాష్ట్రం విడిపోతే అసలు నేను ఎక్కడమ్మాయిని పెళ్లి చేసుకున్నానన్న భావన కలుగుతుంది. అధ్యక్షా, నాకు ఈ ఊర్లో సెంటు భూమి లేదు. నాకున్న ఆస్తులన్నీ సీమాంధ్రలోనే ఉన్నాయి. నేను స్వతహాగా శ్రీమంతుల కుటుంబంలో పుట్టాను. కానీ, ఇవాళ ఎవరైనా వచ్చి నీకు

సీమాంధ్రలో ఉన్న ఆస్తులు కావాలా? లేదూ.. హైదరాబాదు నాది కాదన్న అనుభూతి కావాలా? అని అడిగితే నాకే తెలియని పంథాలో నేనుండిపోయే పరిస్థితి అధ్యక్షా. అంటే ఈ సెంటిమెంటు తెలంగాణా ప్రాంతంలో ఎంత ఉందో, మాక్కూడా అంతే ఉంది.

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషం వసంత కుమార్ గారూ.. కేశవ్ గారూ.. నేను ఇంతకుముందు when you wanted to clarify on what Vijayamma garu said, I have given an opportunity. Similarly, I have given an opportunity to Mr. Harish Rao. Please let the member complete his speech.

SRI. P. KESHAV: This is only a submission to the Chair. That's it. No issue at all.

MR.SPEAKER: I have given an opportunity to clarify. You are going into some other subject. మీరందరూ కూడా సహకరించాలి. ఈ విధంగా మనం చర్చను జరుపుకోలేం కదా? ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు, Let him have an opportunity to speak.

శ్రీ డి. నరేంద్ర కుమార్: ఒక్క నిమిషం సార్.

మిస్టర్ స్పీకర్: ఎందుకండీ? What is there to submit now? దయచేసి కూర్చోండి. Why are you getting agitated? We have to run the House. Please don't get agitated?

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): స్పీకర్ సార్, మీ ద్వారా ప్రభుత్వానికి అప్పీల్ ఏమంటే – సభలో వైకాపా సభ్యులు చర్చను అడ్డుకున్నారని వారిని సస్పెండ్ చేశారు. కానీ, వాళ్లను అరెస్ట్ చేయడమనేది కరెక్టు కాదు. వాళ్లు కూడా ఈ సభలో జరిగే చర్చలో పాల్గొనాల్సిన అవసరముంది. వాళ్ల అభిప్రాయాలు చెప్పాల్సిన అవసరముంది. అలాగే, క్లాజ్‌లపై జరిగే ఓటింగ్‌లో కూడా పాల్గొనాల్సిన అవసరం కూడా ఉంది కాబట్టి, వాళ్లని అరెస్ట్ చేయడం మంచిది కాదు. కాబట్టి, ప్రభుత్వానికి మేం విజ్ఞప్తి చేసేదేమంటే, వాళ్లని అరెస్ట్ చేయడం సబబు కాదు. వాళ్లని విడుదల చేసి, సభా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా చేయమని అప్పీల్ చేస్తున్నాం.

శ్రీ వట్టి వసంత కుమార్: అధ్యక్షా..

MR.SPEAKER: Leader of the House has already made an appeal and request and I will also make an appeal from the Chair, please do not interrupt any member when he is speaking, let them conclude and after that, you will get an opportunity.

శ్రీ వట్టి వసంత కుమార్: అధ్యక్షా.. నాకీ ఊళ్లో సెంటు భూమి లేదు. రూపాయి ఆస్థి కూడా లేదు. అలాగే, ఎకరానికి కోటి రూపాయలు సంపాదించ గలిగే ఆస్తులు కూడా నాకు లేవు. నాకున్నవన్నీ కూడా మా ప్రాంతంలో, నా గ్రామంలో ఉన్న ఆస్తులే. కానీ, ఈ రోజు హైదరాబాదు నీది కాదంటే మాత్రం

అది చాలా సెంటిమెంటల్‌గా హర్ట్ చేసే విషయం. ఈ సెంటిమెంట్ అనేది తెలంగాణా ప్రజలకు ఎంత ఉంటుందో, మాక్కూడా అంతే ఉంటుంది. ఈ హౌస్‌లో నాకు తెలిసి, సుమారు 10 నుండి 15 శాతం మంది ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత పుట్టిన వాళ్లే. నేను ఆంధ్రరాష్ట్రంలో పుట్టాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుట్టలేదు. 1953 లో నేను పుట్టడం జరిగింది. ఎక్కడో ఆంధ్ర రాష్ట్రంలో పుట్టిన వాళ్లం మేము. నాకే ఈ రాష్ట్రం విడిపోతోంది, రెండు ముక్కలౌతోందని బాధకలుగుతోంటే, మరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుట్టి పెరిగిన వాళ్లకి ఎంత బాధ కలుగుతుందో దయచేసి మీరే చెప్పండి.

(కొందరు అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)
(ఈ సందర్భంలో గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఈ మధ్యకాలంలో కేంద్ర హోం మంత్రి గారి స్టేట్‌మెంట్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఏకాభిప్రాయం వచ్చిందనే ఆలోచనలో ఉన్నట్లు అర్థమయ్యింది. బహుశా ఇది గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన లేఖ వల్లో, లేక గౌరవ వైఎస్సార్ సీపీకి చెందిన జగన్మోహన రెడ్డి గారు పంపిన లేఖల వల్ల అయితే అయ్యుండొచ్చు.

శ్రీ టి. హరీష్‌రావు: మీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు చెప్పిన దాన్ని బట్టి అయ్యుండొచ్చు. (మైకు లేదు.)

శ్రీ వట్టి వసంత కుమార్: తప్పు లేదు. ఆ రోజున ఉన్న పరిస్థితులను బట్టి..... ఇందాక నేను ఇందిరాగాంధీ గారిని ఎందుకు క్వోట్ చేశానంటే.. ప్రజల అభిప్రాయాల మేరకు, వారి అభిప్రాయాలు తెలుసుకుని నడుచుకోవాల్సిన అవసరం ప్రతి నాయకుడికీ ఉంది. అలాగే, ఆనాటి పరిస్థితులను బట్టి నేను ఉత్తరమిచ్చాను. కానీ, ఈనాటి పరిస్థితులను బట్టి నేను అభిప్రాయాన్ని మార్చుకున్నాను అనంటే అందులో తప్పిదముందని నేనైతే అనుకోవడం లేదు. ఎందుకంటే మేమందరం కూడా ఇందిరాగాంధీ వారసులం. చంద్రబాబు నాయుడు గారు కూడా ఆమె వారసులే. జగన్మోహన రెడ్డి గారు కూడా ఆ వారసత్వం నుండి వచ్చిన వాళ్లే. అందరం కూడా అదే వారసత్వం నుండి వచ్చాం.

మ.1.10

ఇందిరమ్మను ప్రాతిపదికగా తీసుకుంటే దీంట్లో తప్పుందని నేను అనడం లేదు. కానీ ఒక్క విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. మొదటి నుంచి కూడా సమైక్య రాష్ట్రం కోసం పోరాడింది మాత్రం సీమాంధ్ర ప్రాంతానికి సంబంధించిన కాంగ్రెస్ వాళ్లే, వేరే ఎవ్వరూ లేదు.

(ఈ దశలో టిడిపి పార్టీ సభ్యులు శ్రీ కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

నేను కూడా గ్రూప్ ఆఫ్ మినిస్టర్ల ముందుకు వెళ్లి సీమాంధ్ర ప్రజల యొక్క ఆకాంక్షలను గురించి విపులంగా చెప్పడం జరిగింది. అలాగే ముఖ్యమంత్రి గారు, పిసిసి అధ్యక్షులు, కేంద్రంలో ఉన్న సీమాంధ్ర ప్రాంత పార్లమెంటు సభ్యులు, మంత్రులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు అందరూ కూడా ప్రజల ఆకాంక్షలను తెలియజేయడం జరిగింది. ఒక వేళ ఈ విభజనంటూ జరిగితే, మిగులు రాష్ట్రం, residuary state ఏదైతే ఉంటుందో అక్కడ ఉన్న ప్రజలు తీవ్రమైన సమస్యలను వారి ప్రమేయం లేకుండానే, వారి తప్పు లేకుండానే ఎదుర్కోవాల్సిన అవసరం వస్తుంది. అందరూ గుర్తుంచుకోవాల్సిన విషయమేమంటే ఈ ప్రస్తుత విభజన కార్యక్రమం ఈ రాష్ట్రంలోని అందరి ప్రజల ఆశయాలకు విరుద్ధంగా నడుస్తోంది. ముఖ్యంగా రాయలసీమ కోస్తాంధ్ర ప్రాంత ప్రజల యొక్క ఆకాంక్షలకు విరుద్ధంగా ఈ ప్రస్తావన నడుస్తోంది. ఇందువలన రాయలసీమ ఆంధ్ర ప్రాంత ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ కూడా తీవ్రంగా నష్టానికి గురయ్యే పరిస్థితి ఈ రెండు ప్రాంతాల్లో కడబడుతోంది.

(అంతరాయం)

ఎందుకంటే, ఈ రెండు ప్రాంతాల్లోని సామాన్య ప్రజలు కూడా తెలంగాణా ప్రజలకు ఫేవర్ చేయడం ద్వారా తమకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందనే భావనను ఏర్పరచుకుంటున్నారు. వాస్తవంగా వారి భావనలు, భయాలు వాస్తవ విరుద్ధమైనవి కావు. ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ బిల్లు, 2013 గనుక ఇప్పుడు ప్రతిపాదించబడిన విధంగా ఆమోదం పొందినట్లయితే residuary state చెప్పలేనంత పేదరికాన్ని అనుభవించే పరిస్థితి వస్తుంది. ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరిపించాల్సిన గురుతరమైన బాధ్యత మనందరి మీద ఉంది. అది నిర్వహించకపోతే రాబోయే తరాల వారెవరు మనల్ని ఎప్పటికీ క్షమించరు.

(అంతరాయం)

ప్రధానంగా చెప్పాలంటే residuary state పారిశ్రామిక, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఐటి రంగాల్లో పూర్తిగా జీరో అయిపోతుంది. దీనికి కారణాలు ఆనాటి ముఖ్యమంత్రులు మాత్రమే చెప్పగలరు. ఇతర రాష్ట్రాల వలె కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం పబ్లిక్ సెక్టార్స్, ప్రైవేట్ సెక్టార్స్, ఉత్పాదక రంగాలు వాటి అనుబంధ వ్యవస్థలు అన్నీ కూడా హైదరాబాద్ చుట్టుప్రక్కలే కేంద్రీకృతమై ఉన్నాయి. అదే విధంగా పౌర, రక్షణ, పరిశోధన రంగాలు కూడా హైదరాబాద్ చుట్టుప్రక్కలే కేంద్రీకృతమై ఉన్నాయి. ఈ కారణంచేత ఉన్నత విద్యారంగం సైతం హైదరాబాద్ చుట్టు ప్రక్కల కేంద్రీకృతమై ఉన్నది. 1990వ సంవత్సరం తర్వాత భారతదేశం ఐటి రంగంలోకి అవుట్ సోర్సింగ్‌కి కేంద్రంగా మారినప్పుడు, ఆ నాటి ప్రభుత్వం ఊహాతీతంగా మొత్తం ఐటి పరిశ్రమలను హైదరాబాద్ చుట్టుప్రక్కల పెంచి పోషించింది.

(అంతరాయం)

అందువలన ఈ రాష్ట్రం మొత్తం సాఫ్ట్‌వేర్ టర్నోవర్‌లో 99.97 పర్సెంట్ హైదరాబాద్ నుంచే జరుగుతోంది. దీని మూలంగా మిగిలిన రాష్ట్రం యావత్తు కూడా వారి యొక్క విద్యా ఉపాధి మొదలైన వాటి కొరకు హైదరాబాద్ వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

(తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా సభ్యులు శ్రీ కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అభ్యర్థించసాగారు)

ఎందుకంటే దేశం మొత్తం మీద హైదరాబాద్ నగరం ఒక ముఖ్యమైన పట్టణంగా విద్య, వైద్య ఉపాధి రంగాల్లో పేరు పొందింది.

(అంతరాయం)

అధ్యక్షా, 1990వ సంవత్సరం తర్వాత అప్పుడున్న ప్రభుత్వాలు మొత్తం ఈ ఐటి రంగాన్ని తీసుకొచ్చి, హైదరాబాద్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో పెంచి పోషించడం వలన ఈ రాష్ట్రంలో ఉన్న ఐటి ఉత్పత్తుల్లో 99.97 శాతం కేవలం హైదరాబాద్ నుంచే జరుగుతున్నాయి. మిగిలిన రాష్ట్రం మొత్తం వారి యొక్క విద్యా ఉపాధి మొదలైన వాటి కోసం కేవలం హైదరాబాద్ వైపు చూసే పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే దేశం మొత్తం మీద హైదరాబాద్ నగరం ఒక ముఖ్య పట్టణంగా విద్య, వైద్య మరియు ఉపాధి రంగాల్లో పేరు పొందింది. ఈ విషయాలను అందరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరి విశాల ప్రయోజనాల నిమిత్తం ప్రభుత్వ రంగం వారు హైదరాబాద్‌లో స్థాపించినట్టి వివిధ సివిల్, డిఫెన్స్, సైంటిఫిక్ పరిశోధన సంస్థల ప్రయోజనాలన్నింటినీ ఈ రాష్ట్ర విభజన వలన మిగిలిన రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం ఉంది.

ఇది ఆ ప్రాంత ప్రజలకు తరతరాలకు కూడా తీవ్ర నష్టం కలుగజేసే పరిస్థితి ఏర్పడింది. దేశంలోని మిగతా అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం వివిధ సంస్థలను ఏర్పాటు చేయమని అవకాశం కల్పించినప్పుడు ఆయా రాష్ట్రాలు రాష్ట్రం యొక్క అన్ని ప్రాంతాల్లో విడివిడిగా స్థాపించుకున్నాయి. కానీ ప్రస్తుతం పబ్లిక్ ప్రైవేట్ రంగాల్లో ఏర్పరచబడిన వివిధ రకాల విద్య వైద్య ఉపాధి శాశ్వత పరిశోధనా శాలలన్నీ కేవలం హైదరాబాద్ చుట్టు ప్రక్కల స్థాపించబడటం వలన వాటన్నింటినీ కోల్పోవడం ద్వారా residuary state వారు వారి వాటాను శాశ్వతంగా కోల్పోవడం, జీరో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సూన్యంగా మిగిలిపోయే పరిస్థితి ఉంది. ఈ కారణం చేతనే ఈ రాష్ట్ర విభజనను రాయలసీమ ఆంధ్ర ప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

ఇంకొక ముఖ్యమైన విషయమేమంటే ఇప్పుడు ఏర్పరచబడిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా కూడా ఏర్పాటు కావడానికి 57 సంవత్సరాల కాలం పట్టింది. ఇప్పుడు residuary state ఇంతటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ఏర్పాటు చేసుకోవాలంటే సమీప భవిష్యత్తులో సాధ్యమయ్యేనా? అసలు సాధ్యమవుతుందా? మొత్తం ప్రపంచమంతా పారిశ్రామిక ఐటి రంగాల అభివృద్ధి గురించి చూస్తున్న సమయంలో residuary state, ఈ ప్రాంతంలో ఏర్పరుచుకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కోల్పోవాల్సి రావడం అత్యంత దురదృష్టకరమైన పరిణామమని నేను భావిస్తున్నాను.

తెలంగాణా ప్రజల యొక్క అభిష్టాన్ని నెరవేర్చడానికి ఇతర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు, బాధలు పడటమనేది అంత అవసరం కాదు. ఇటీవల ఏర్పడిన జార్కండ్, ఛత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల ఏర్పాటు విషయంలో ఇలాంటి ఇబ్బందులు ఏర్పడలేదు. ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల విషయంలో వారికి న్యాచురల్ రిసోర్సెస్, సహజ వనరులైన బొగ్గు ఇనుప ఖనిజం ఇలాంటివన్నీ పెద్ద మొత్తంలో ఉండి, పెద్ద మొత్తంలో అక్కడ పెట్టుబడులను ఆకర్షించడం జరిగింది. ఉత్తరాఖండ్ విషయంలో సహజ వనరులు లేనందున మొత్తం ఆర్థిక ప్యాకేజీని పారిశ్రామిక రాయితీలను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ప్రస్తుత సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఈ residuary state కి భారీ స్థాయి ఆర్థిక ప్యాకేజీ మరియు పారిశ్రామిక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం, వాణిజ్య రైతులను ఆకర్షించడానికి అవసరమైన ఆర్థిక రాయితీలను ఇవ్వగలదా?

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి ః అడగండి.

శ్రీ వట్టి వసంతకుమార్ ః ఎందుకంటే ఈ ప్రస్తుత విభజన ప్రతిపాదన residuary state ప్రజల యొక్క ఆకాంక్షలకు, అవకాశాలకు తీవ్ర వ్యతిరేకంగానూ తీవ్ర నష్టాన్ని కలిగించే విధంగానూ ఉంది.

మ.1.20

ఈ నష్టాన్ని భర్తీ చేయాలంటే భారీ స్థాయిలో పారిశ్రామిక ప్యాకేజీని రాయలసీమ ప్రాంతంలో, ఆంధ్ర ప్రాంతంలో ఏర్పాటు చేయగలిగే పరిస్థితి ఉండాలి, కానీ అటువంటి పరిస్థితి లేదు. కొత్త రాష్ట్రం ఏర్పడినప్పుడు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున లక్షల కోట్ల రూపాయల ప్యాకేజి ఇస్తుందని భావించడం కరెక్ట్ కాదు. అవశేషాంధ్రప్రదేశ్ కేవలం అగ్రేరియన్‌గా మిగిలిపోయే పరిస్థితి ఉన్నది. ఇంకొక ప్రధానమైన విషయమేమిటంటే తెలంగాణ మరియు మిగిలిన రాష్ట్రాల మధ్య ఆదాయ వనరుల పంపిణీకి సంబంధించి రీ-ఆర్గనైజేషన్ బిల్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పులను, ఆస్తులను దామాషా పద్ధతిలో పంపిణీ చేయాలని ప్రతిపాదించింది. ఆదాయ వనరులకు సంబంధించి రీ-ఆర్గనైజేషన్ బిల్లులో ఏమీ పేర్కొనలేదు, they have simply kept quiet. హైదరాబాదు చుట్టుప్రక్కల ఆర్థిక కార్యక్రమాలు కేంద్రీకరించడం మూలంగా రాష్ట్రం మొత్తం ఆదాయంలో దాదాపు 70% ఆదాయం వస్తుంది. ఎక్సైజ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్‌లు, మోటారు వెహికిల్స్, గనులు, ఎస్.ఇ.జడ్స్ వంటివన్నీ తెలంగాణ ప్రాంతానికి చెందుతున్నాయి. మిగిలిన 30% మాత్రమే అవశేషాంధ్రప్రదేశ్‌కి చెందుతూ 60% అప్పులకు బాధ్యత వహించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ సందర్భంలో జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ నివేదికను మళ్లీ ఒకసారి కోట్ చేస్తున్నాను.

"In the year 2008-09 a total of just Rs.22,000 crores is the sales tax accrual in Andhra Pradesh. Incidentally almost 75% of the amount collected comes from Hyderabad alone. The sales tax collection is undertaken as per the sales tax division and often one division can cover more than one District. However, broadly it can be said that excluding Hyderabad City the business activity is concentrated in Coastal Andhra and just about 15% sales tax collection takes place. Tax collection in Rayalaseema is about 3%".

దీనిని బట్టి మనకు అర్థమౌతున్నదేమిటంటే రాష్ట్ర విభజన జరిగినట్లైతే హైదరాబాదుతో కూడిన తెలంగాణకు మొత్తం ఆదాయంలో 82% ఆదాయాన్ని పంచగా, 60% జనాభా ఉన్న మిగిలిన రాష్ట్రం కేవలం 18% ఆదాయం పొందే అవకాశం ఉన్నది. అవశేషాంధ్రప్రదేశ్‌కి రాజధానిని హైదరాబాదులో పది సంవత్సరాలు కొనసాగించమని చెబుతున్నారు. హైదరాబాదు ఆదాయంలో చట్టబద్ధంగా ఎలాంటి ఆదాయాన్ని పొందే అవకాశాన్ని బిల్లులో అవశేషాంధ్రప్రదేశ్‌కి కల్పించలేదు. అసలు అవశేషాంధ్రప్రదేశ్‌లో సిబ్బందికి జీతాలు, పెన్షన్‌లు ఎలా చెల్లిస్తుంది? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏ రకంగా ఏర్పాటు చేసుకుంటుంది? ఈ చర్య అవశేషాంధ్రప్రదేశ్‌కి మరణశాసనమై తీరుతుంది కాబట్టి దయచేసి గమనించమని కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి అనేక ప్రత్యేకమైన సమస్యలున్నాయి. ఇతర రాష్ట్రాల మాదిరిగా కాకుండా 57 సంవత్సరాల కాలంలో హైదరాబాదు మెట్రోపాలిటన్ డెవలప్‌మెంటు ఏరియా ఆంధ్రప్రదేశ్‌కి క్యాపిటల్‌గానే కాకుండా పబ్లిక్, ప్రైవేట్ రంగాల ప్రొడక్టివ్ యూనిట్స్‌తో కూడుకొని పౌర, రక్షణ, పరిశోధన వ్యవస్థలతో కూడిన ఒక సూపర్ ఎకనమిక్ పవర్‌గా ఎదిగింది. భారీ మొత్తంలో పారిశ్రామిక పెట్టుబడులు గడచిన 57 సంవత్సరాలలో హైదరాబాదు నగరంలో వెచ్చించడానికి కారణం హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని కావడమే. లేదంటే సగ భాగం పెట్టుబడులు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో వెచ్చించబడేవి.

1990 సంవతరం వరకు ప్రభుత్వ రంగాన్ని ఆర్థిక ప్రగతికి ఒక ముఖ్య సాధనంగా కేంద్ర ప్రభుత్వం వాడుతుండేది. ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి 90% పబ్లిక్ సెక్టార్ యూనిట్ పెట్టుబడులు హైదరాబాదు చుట్టుప్రక్కలకు మాత్రమే ఏర్పాటయ్యాయి. ఇతర రాష్ట్రాల విషయంలో ఇలాంటి పెట్టుబడులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు కేటాయించారు. ఉదాహరణకు మన రాష్ట్రంలో బి.హెచ్.ఇ.ఎల్ కర్మాగారాన్ని హైదరాబాదులో పెడితే ఉత్తర్‌ప్రదేశ్ మాత్రం ఆ రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతమైన హరిద్వార్‌లో స్థాపించుకున్నది. తమిళనాడు రాష్ట్రంలో తిరుచానూర్‌లో స్థాపించుకున్నది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌ను మనం హైదరాబాదులో స్థాపించుకున్నాము. ఒరిస్సా ప్రభుత్వం మాత్రం కోలాపూర్‌లో, మహరాష్ట్ర ప్రభుత్వం నాసిక్‌లో స్థాపించుకున్నారు. ఇదే రకంగా HMT, BDL, IDPL, ECIL, BHEL, MIDHANI, NFC, NMDC, NRSA, NGRI, NFDB, HCL, DMRL, DRDL. DRDC, CCMB, IICT and DRDO వంటి సంస్థలన్నీ హైదరాబాదులో స్థాపించబడ్డాయి. పబ్లిక్ సెక్టార్ యూనిట్లన్నీ హైదరాబాదులో స్థాపించినందున వాటి యాన్సిలరీ యూనిట్లు కూడా హైదరాబాదు చుట్టుపక్కలే స్థాపించడం జరిగింది. దీనివల్ల హైదరాబాదు నగరం ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ హబ్‌గా మారడానికి కారణం IDPL. ఆ రోజులలో కేంద్ర ప్రభుత్వం IDPL ఫ్యాక్టరీని హైదరాబాదులో స్థాపించినందున సంబంధిత యాన్సిలరీ ఇండస్ట్రీలు రావడం మూలంగా ఇంటర్నేషనల్ జెయింట్స్ అయ్యాయి.

హైదరాబాదులో ప్రైవేట్ పెట్టుబడులకు సంబంధించి దాదాపు తొంభై శాతం పెట్టుబడులు ఆంధ్ర ప్రాంతానికి చెందిన పారిశ్రామికవేత్తలవే. వీళ్లందరూ ప్రీ-ఇండిపెండెన్స్ నుంచి కూడా దశాబ్దాలుగా పేరుమోసినవారు. వాణిజ్యవేత్తలు, పారిశ్రామికవేత్తలు. గ్లోబలైజేషన్ కాలంలో కేంద్ర ప్రభుత్వం IFBI, IDBI, ICICI వంటి బ్యాంకులు అందించిన సహకారంతో వివిధ పరిశ్రమలను హైదరాబాదు చుట్టూ స్థాపించి వేల మందికి ఉపాధి కల్పిస్తూ హైదరాబాదు నగరాభివృద్ధికి కృషి చేశారు.

సాఫ్ట్‌వేర్ రంగానికి సంబంధించి 2012-13 సంవత్సరం తలసరి రూ.55,000 కోట్ల టర్నోవర్ ఉంటే రూ.54,800 కోట్లు ఒక్క హైదరాబాదు నుంచి వచ్చింది. దీని పర్యవసానంగా నిజంగా రాష్ట్ర విభజన జరిగితే ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు కేవలం వ్యవసాయిక ప్రాంతాలుగా మిగిలిపోతాయి. ఉపాధి అవకాశాలు కూడా లభించవు.

ఉన్నత విద్యకు సంబంధించి IIT, ISB, IIIT, NALSAR, CENTRAL UNIVERSITY, BITS, TISS, TIFR వంటి ఆరోగ్య విద్యా సంస్థలన్నీ తెలంగాణ ప్రాంతంలోనే కేంద్రీకృతమయ్యాయి. భారతదేశంలో అత్యంత చిత్రాలు నిర్మిస్తున్న తెలుగు చలనచిత్ర పరిశ్రమ కూడా హైదరాబాదులోనే కేంద్రీకృతమైనది. ఒక్క బెంగళూరును మినహాయిస్తే ఏ రాష్ట్రంలోనూ ఇలా ఒకే ప్రాంతంలో అభివృద్ధి కేంద్రీకరణ జరగలేదు. వీటన్నింటి మూలంగా మొత్తం రాష్ట్ర ఆదాయంలో 60% ఆదాయం HMDA నుంచి వస్తున్నది. 75% ఆదాయం మాత్రం 40% జనాభా ఉన్న తెలంగాణ ప్రాంతం నుంచి వస్తున్నది. నూతనంగా ఏర్పడిన జార్ఖండ్, ఉత్తరాఖండ్, చత్తీస్‌గఢ్ విషయంలో రాష్ట్ర రెవెన్యూలో 65% వాణిజ్య పన్నుల ద్వారా వస్తున్నది. ఈ వాణిజ్య పన్నులకు సంబంధించి I am quoting from Justice Sri Krishna Committee.

> "Sales tax accruals in the year 2008-09 is Rs.22,000 crores in Andhra Pradesh". ఈ కొటేషన్‌ను ఇదివరకే కోట్ చేయడం జరిగింది.

నిజంగా విభజన జరిగితే 2012-13 రెవెన్యూ 60% భౌగోళిక ప్రాంతమున్న అవశేషాంధ్రప్రదేశ్‌కి రూ.30,000 కోట్లు, కేవలం 20% జనాభా ఉన్న తెలంగాణకు రూ.70,000 కోట్లు ఇచ్చే విధంగా ఉన్నది. రాజ్యాంగం ప్రకారం చూస్తే ఒక రాష్ట్ర ఆదాయాన్ని ఇంకొక రాష్ట్రంతో పంపిణీ చేసుకోవడానికి అధికారం లేదు. కేవలం ఆర్టికల్ 2(viii) ప్రకారం కేంద్ర ప్రభుత్వ నిధులు మాత్రమే రాష్ట్రాలు పంచుకోవడానికి వీలుంటుంది. విభజనలో ప్రధానమైన సమస్య నిధులు. ఇంత తక్కువ ఆదాయంతో ఏర్పడబోయే అవశేషాంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులకు జీతాలు ఏ విధంగా చెల్లిస్తుందనేది అర్థం కావడం లేదు. 1991 సంవత్సరానికి ముందు ఎకనామిక్ డెవలప్‌మెంట్ కోసం ఏ ప్రాంతాన్నైనా అభివృద్ధి చేయాలంటే ఇందాక మీరు చెప్పినట్లుగా కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ యూనిట్లను ఇన్‌వెస్ట్‌మెంట్ పాలసీగా పెట్టుకొని పబ్లిక్ సెక్టార్ యూనిట్లను ఆ ప్రాంతాలలో ఏర్పాటుచేయడం లేదంటే ఎవరైనా ప్రైవేట్ ఎంటర్‌ప్రెన్యూర్స్ వచ్చి పెద్ద పరిశ్రమను స్థాపిస్తామంటే నేను ఫలానా ప్రాంతంలో ఈ పరిశ్రమ పెడితేనే మేం లైసెన్సు ఇస్తామని చెబుతుండేవారు.

మ.1.30

1991వ సంవత్సరం తరువాత ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ అన్నీ పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లిపోతున్నాయి. ప్రభుత్వాలు కూడా వాటి గురించి మాట్లాడుకుంటున్నాయి. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్‌ను ఏర్పాటు చేసే పరిస్థితి కనబడటం లేదు. 1991వ సంవత్సరానికి ముందు డిలైసెన్సింగ్ చేశారు. ఏ ప్రైవేట్ ఎంట్రెపెన్యూర్‌ను కేంద్ర ప్రభుత్వం పిలిచి మీరు ఫలానా ప్రాంతంలో ఎంట్రెపెన్యూర్‌ను ఏర్పాటు చేయండి అని పిలిచే పరిస్థితి ప్రస్తుతం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రెసిడ్యూయరీ స్టేట్‌లో బి.హెచ్.ఇ.ఎల్. గానీ, హెచ్.యం.టి. గానీ, ఇ.సి.ఐ.ఎల్. గానీ, ఎన్.ఎఫ్.సి.గానీ, బి.డి.ఎల్. గానీ, బి.ఏ.ఎల్. గానీ, డి.ఎం.ఆర్.ఎల్. గానీ, డి.ఆర్.డి.ఎల్. గానీ, డి.ఆర్.డి.ఓ.గానీ, హెచ్.సి.ఎల్. గానీ, మిథాని గానీ, హెచ్.ఏ.ఎల్. గానీ, ఎన్.ఎఫ్.సి.ఎల్. గానీ, ఎన్.ఆర్.ఎస్.ఏ. వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను స్థాపించడానికి వీలు కల్పుతుందా అధ్యక్షా?

అధ్యక్షా, నేను ఇందాక చెప్పడం జరిగింది. సాఫ్ట్‌వేర్ రంగంలో 99.9% ఈ మధ్య కాలంలోని ప్రొడక్షన్ కేవలం హైదరాబాద్ నుంచే లభిస్తోంది. Adding insult to injury అన్నట్లు ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం మళ్లీ హెచ్.ఎం.డి.ఏ. పరిధిలోనే సాఫ్ట్‌వేర్ రంగం హైదరాబాద్ నందు బాగా అభివృద్ధి

చెందినప్పటికీ ఐ.టి.ఐ.ఆర్. ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించింది. కొన్ని లక్షల కోట్ల రూపాయలు ఆ ప్రాజెక్టు క్రింద కేటాయించబడతాయనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తరఫున సంబంధిత కేంద్ర మంత్రివర్యులు ఈ మధ్యే ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఎలాంటి అత్యుత్తమమైన ఆర్థిక వ్యవస్థలు లేకుండా ప్రకటనలు ఇవ్వడం సమంజసంగా ఉండదనేదే నా భావన. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దివాళాతీసినట్లు కనబడుతోంది. దివాళాతీసిన ఆర్థిక విధానంతో నూతన రాష్ట్రానికి అవసరమైన నిధులను ఎక్కడ నుండి తెచ్చుకోవాలి? ఈ దుర్గతి ఎందుకు పట్టింది? కేవలం మన రెసిడ్యూయరీ స్టేట్ వ్యవసాయ రాష్ట్రంగానే మిగిలిపోవాలా? వాళ్లు చేసిన తప్పేమిటి? హైదరాబాద్ నగరాన్ని సొంత నగరంగా భావించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధానిని సొంత రాజధానిగా భావించి, నగరాన్ని ఒక super affirmative power క్రింద తయారు చేయడంలో lion's share అంటే సింహ భాగం క్రింద బాధ్యత వహించి హైదరాబాద్‌ను ఆ విధంగా తీర్చిదిద్దడం మనం చేసిన తప్పా?

అధ్యక్షా, ఇదే పారిశ్రామికవేత్తలను హైదరాబాద్ వదిలి మళ్లీ రెసిడ్యూయరీ స్టేట్‌కు వెళ్లమంటే వెళ్లే పరిస్థితి ఉంటుందా? హైదరాబాద్‌లోనే పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ఉంది కాబట్టి ఇక్కడే ఉంటామని చెప్పే పరిస్థితి ఉంది. రాష్ట్ర విభజన పూర్తయితే అసలు రెసిడ్యూయరీ స్టేట్‌కు రావల్సిన ఆదాయాన్ని ఎలా కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది? అదే విధంగా రెసిడ్యూయరీ స్టేట్‌లో పారిశ్రామిక మరియు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగాల స్థాపనకు వాటి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏ రకంగా తోడ్పడుతుంది? అసలు ప్రస్తావించిన అంశాలకు సంబంధించి ఏ రకమైన స్పష్టత లేకుండా, అన్నింటినీ ఒక గ్రే ఏరియాలో ఉంచి ఈనాడు విభజన ముసాయిదా బిల్లును ఆమోదించండని రాష్ట్ర చట్ట సభలకు పంపితే దాదాపు ఐదు కోట్ల ప్రజానీకం ఉన్న రెసిడ్యూయరీ స్టేట్ ఏరియా ఏ రకంగా ఇబ్బందిపడే పరిస్థితి ఉంటుందో అర్థం చేసుకోండి. ఇంకో ముఖ్యమైన ప్రశ్నేమిటంటే, రెసిడ్యూయరీ స్టేట్‌లో కొత్త రాష్ట్ర రాజధాని గురించి కేంద్ర ప్రభుత్వం ఏదో కమిటీని వేస్తోందని, 45 రోజుల వ్యవధిలో ఆ కమిటీ కొత్త రాష్ట్ర రాజధాని ఏర్పాటు ఎక్కడ జరగాలనే అంశాన్ని తెలుస్తుందనే మాటలను చెబుతున్నారు. అసలు కొత్త రాష్ట్ర రాజధాని నిర్మాణానికి అవసరమయ్యే నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చగలదా? ఇండస్ట్రియల్, ఐ.టి. రంగాల నిర్మాణం, అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చగల్గుతుందా?

అధ్యక్షా, రెసిడ్యూయరీ స్టేట్ ఎదుర్కొన్న సమస్యలను కొన్నింటినే నేను నా ప్రసంగంలో సభ ముందు ప్రస్తావించాను. భవిష్యత్తులో ఈ రెసిడ్యూయరీ స్టేట్ ఎదుర్కోబోయే సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. వాటన్నింటినీ పరిష్కరించాలంటే ఎవరి వల్ల కాదు. అందుకనే ఈ రాష్ట్రాన్ని విడదీయవద్దనే విషయాన్ని నేను ఈ సభాపూర్వకంగా మిమ్మల్నందరినీ నమస్కరిస్తూ కోరుతున్నాను.

రాష్ట్ర జనాభాలో కొంత మందిని సంతృప్తిపరచేందుకు గానీ, మెజారిటీ ప్రజల యొక్క సెంటిమెంట్‌ను బాధించిడం మంచిది కాదనే విషయాన్ని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఇది తెలంగాణ ప్రాంతం వెనుకబాటుతనం అనే అంశం కాదు. ఈ విషయాన్ని జస్టిస్ శ్రీకృష్ణ కమీషన్

ఎప్పుడో తేల్చింది. అదే విషయాన్ని నేను "గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్" ముందు కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

అదే విధంగా నదీ జలాల పంపిణీ విషయానికొస్తే ఆ అంశం మరింత ఆందోళనకల్గించేలా ఉంది. సీమాంధ్ర ప్రాంత రైతాంగం ఎంతో ఆదోళన చెందుతోంది. కర్నూలు లగాయితు ఏలూరు వరకు ఉన్న రైతాంగం అంతా కూడా కృష్ణా నది జలాలపైన ఆధారపడి ఉన్నారు. మీరు ఒక విషయాన్ని గమనించండి. దాదాపు 150 సంవత్సరాల క్రితం కృష్ణా నది మీద మొట్టమొదట నిర్మించబడినటువంటి ప్రాజెక్టు విజయవాడ నందలి కృష్ణా బ్యారేజ్ ప్రాజెక్ట్. దాని తరువాత పై భాగాన నాగార్జునసాగర్ ప్రాజెక్ట్, ఆ పై భాగాన శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. ఆ పై భాగాన నారాయణ్‌పూర్ (కర్ణాటక రాష్ట్రం) ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. ఆ ముందు భాగాన ఆల్‌మట్టి ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. కృష్ణా డెల్టాలో దాదాపుగా 23 లక్షల ఎకరాల్లో కేవలం వరిసాగును సీమాంధ్ర ప్రాంత రైతాంగం చేస్తోంది. ఇవాళ కరువు క్షామ పరిస్థితులను మనం చూసినట్లైతే, ప్రతి ఐదు సంవత్సరాల కాలంలో కనీసం మూడు సంవత్సరాలు దుర్భిక్షమైన పరిస్థితులు ఏర్పడటం కృష్ణా నదీ జలాల్లో మనం చూస్తున్నాం. ఈ సందర్భంగా ఇంకో ముఖ్యమైన విషయం గురించి నేను ప్రస్తావించాలి. శ్రీశైలం ప్రాజెక్టును ఓరిజినల్‌గా ప్రభుత్వం నిర్మించింది. ఆ ప్రాజెక్టును ఒక పవర్ జనరేషన్ ప్రాజెక్ట్‌గా గుర్తించడం జరిగింది. ఆ పవర్ జనరేషన్ ప్రాజెక్ట్‌ను సబ్సిక్వెంట్‌గా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌గా కూడా మార్చడం జరిగింది. ఆ శ్రీశైలం జలాశయంలో ఒక పర్టిక్యులర్ స్థాయి నీటి మట్టం మెయింటేన్ చేస్తేనే తప్ప, రాయలసీమ జిల్లాలకు నీళ్లు వెళ్లే పరిస్థితి కనబడదు. అదే విధంగా తెలుగుగంగ ప్రాజెక్ట్ ద్వారా నెల్లూరు జిల్లాకు తద్వారా తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైకి నీళ్లు వెళ్లే పరిస్థితి లేనే లేదు. రేపొద్దున రాష్ట్ర విభజన అంటూ జరిగితే శ్రీశైలం నది ప్రవహించే దారి చూస్తే, ఒక గట్టు తెలంగాణ ప్రాంతంలో, మరొక గట్టు ఆంధ్ర ప్రాంతంలో ఉంది. మనమంతా కూడా ప్రత్యక్ష సాక్షులమే. శ్రీయుతులు గౌరవ డా.కె.రోశయ్య గారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించే సమయంలో కనీ, విని ఎరగని రీతిలో కృష్ణా నదికి వరదలు వచ్చినాయి. 14 లక్షల క్యూసెక్కుల బేరింగ్ కెపాసిటీ ఉన్న శ్రీశైలం జలాశయానికి దాదాపుగా రోజుకు 25 లక్షల క్యూసెక్కుల ఫ్లో జలాశయానికి వచ్చింది. ఆ దశలో అసలు శ్రీశైలం డ్యామే కొట్టుకుపోతుందేమోనని భయపడిన పరిస్థితులను మనం చూశాం. కేవలం ఒకే రాష్ట్రంగా ఉండటం మూలాన శ్రీశైలం నదీ పరివాహక ప్రాంతంలో అటు మహబూబ్ నగర్ జిల్లా నుంచి మొదలుపెట్టి క్రింది ప్రాంతమంతా కూడా జిల్లా కలెక్టర్లను, ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి ప్రభుత్వం తగు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. ఆనాటి ముఖ్యమంత్రి గౌరవ రోశయ్య గారు రెండు రాత్రులు రాష్ట్ర సచివాలయంలోనే నిద్రించారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం అధికారులకు సూచనలు, ఆదేశాలిచ్చుకుంటూ జాగ్రత్త పడుతూ ఆ ప్రమాదం నుంచి మనం ఒడ్డున పడటం జరిగింది. అటువంటి పరిస్థితుల్లో కలిసి ఉండటం పోయి, మనం ఈ రకంగా విడిపోదల్చుకున్నప్పుడు అన్ని అంశాలను సమానంగా షేర్ చేసుకోవాల్సిన అవసరముంది. "నొప్పి ఒకరికి ఆనందం మరొకరికి" అనే సామెత ప్రకారం అంటే మాత్రం ప్రాపర్‌గా దైనందిన నిర్ణయం, కమిట్ కాదు. ఆ విషయాన్ని కూడా జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ ఆల్‌రెడీ రెకమెండ్ చేసింది. ప్రాసిక్యూషన్ చేసే అధికారం గానీ, జ్యుడిషియరీ

సంస్థను గానీ, క్వాసి జ్యుడిషియరీ సంస్థను గానీ ఏర్పాటుచేస్తే తప్ప ఈ నదీ జలాల నిర్వహణ, దిగువ ప్రాంతాలకు నదీ జలాల కేటాయింపులు ఎంతవరకనేటటువంటి అంశాలన్నీ కూడా తేల్చుకోవాలంటే, తెచ్చుకోవాలంటే ఎంతో కష్టమౌతుంది. రాష్ట్ర విభజనంటూ జరిగితే సీమాంధ్ర ప్రాంతమేమో టెయిలెండ్ ప్రాంతమౌతుంది, ఆల్‌రెడీ తెలంగాణ ప్రాంతమేమో టెయిల్ ఉన్న ప్రాంతమౌతుంది. ఇప్పటికే కృష్ణా నది గురించి మనం మహారాష్ట్ర మరియు కర్ణాటక రాష్ట్రాలతో గడచిన కొద్ది దశాబ్దాలుగా తగువు పడుతున్నాం. ఆయా రాష్ట్రాలకు నీటి పంపకాలు లేకున్నా కూడా ఆయా ప్రభుత్వాలు without caring for any impertinence ఆ నీటిని వాడుకుంటూ, కొత్త, కొత్త ప్రాజెక్టులను నిర్మించుకుంటుంటే మనం ఏమి చేయలేని నిస్సహాయ పరిస్థితుల్లో చూస్తున్నాం. రేపొద్దున ఈ శ్రీశైలం ప్రాజెక్టు నీటిని విద్యుత్ ఉత్పత్తి కొరకు ఉపయోగించుకుంటామని ఒక ప్రాంతమంటే, మీరు విద్యుత్ ఉత్పత్తి కొరకు శ్రీశైలం నీటిని వాడుకుంటే మాకు వ్యవసాయం కొరకు నీరు అవసరమనే దోరణిలో మరో ప్రాంతమంటే, సమస్యను పరిష్కరించే నాథుడెవరు? అదే విధంగా గోదావరి నది విషయాన్ని కూడా చూడండి. గడచిన పది సంవత్సరాల కాలంలో ఇప్పటికి నాలుగు విడతల్లో గోదావరిలో తీవ్రమైన కరువు వచ్చి నీటి లభ్యతకు ఇబ్బందిగా మారి దాలువా పంటలను రైతాంగం దక్కించుకునేందుకు సీలేరులో పవర్ జనరేషన్ ప్రాజెక్ట్ ఏదైతే ఉందో పవర్ జనరేట్ చేస్తూ ఉండగా విడుదలైన నీటినే కాకుండా అక్కడ స్టోరేజ్ నందు ఉన్న నీటిని కూడా బైపాస్ చేసి తీసుకువచ్చి దాదాపుగా పదిన్నర లక్షల ఎకరాల్లో పంటను రైతాంగం దక్కించుకోవడం జరిగింది.

MR.DEPUTY SPEAKER: Please conclude, Vatti Vasant Kumar garu.

SRI VATTI VASANT KUMAR: Sir, I am only initiating the debate.

మ.1.40

MR. SPEAKER : Please conclude.

శ్రీ వట్టి వసంత కుమార్ : I am only initiating the debating speaker sir. దాదాపు 70, 80 సంవత్సరాల క్రితం ప్రతి సంవత్సరం వర్షాకాలంలో దాదాపు 3,000 టియంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటి వృధాను అరికట్టడానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తప్పనిసరి అయినది, కాబట్టి ఆ వృధాను అరికట్టాలంటే కేవలం కోస్తాంధ్ర ప్రజలకే కాకుండా 80 టియంసిల నీటిని పోలవరం ప్రాజెక్టు ద్వారా కృష్ణా నదిలోకి డైవర్ట్ చేసి, 160 టియంసిల నీటిని దుమ్ముగూడెం ప్రాజెక్టు ద్వారా కృష్ణా నదిలోకి డైవర్ట్ చేస్తే ఆ మేరకు కృష్ణా నీరు పొదుపు అవుతాయి. దానివల్ల పైనున్న తెలంగాణా ప్రాంత ప్రజలకు, రాయలసీమ ప్రాంతంలోని రైతాంగానికందరికీ కావలసిన నీటి లభ్యత చేకూరుతుంది. ఇది మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని అనేక రకాలైన చర్యలు తీసుకోవడం జరిగింది.

ప్రాజెక్టులను ఆకాశంలో నిర్మించలేము, ఏ ప్రాజెక్టునైనా నిర్మించేప్పుడు ఖచ్చితంగా కొంత ముంపు ప్రాంతం ఉంటుంది. ముంపు భారిన పడే ప్రజలను సక్రమంగా రీహ్యాబిలిటేట్ చేస్తే ఖచ్చితంగా

వారి జీవితాలు కూడా మెరుగుపడతాయని భావించే వ్యక్తుల్లో నేను ఒకరిని. ఆ ముంపు ప్రాంతం గతంలో ఈ ఆంధ్రప్రదేశ్ ఏర్పడటానికి ముందు భద్రాచలం డివిజన్‌లో ప్రాంతాలు కానీ, మరికొన్ని ప్రాంతాలుకానీ ఆంధ్ర రాష్ట్రంలో భాగంగా ఉన్నాయి, కాబట్టి వాటిని తీసుకొని రెసుడ్యుయరీ స్టేట్‌కి అప్పజెప్పాలని అనేక రకాలుగా కేంద్ర ప్రభుత్వానికి చెప్పినా వాళ్లు ఏమి ఖాతరు చేసే పరిస్థితుల్లో లేరు. ఈ రోజు తెలంగాణా వారు కోరుతున్న తెలంగాణాకు ఏ రోజైనా ఒక ప్రత్యేకమైన రాజకీయ ఉనికి కలిగి ఉన్నదా అని చూద్దాం. వాస్తవంగా చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు అన్నది ఒక జాతీయ విధానంలో భాగంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా 'ఫస్ట్ ఎస్సార్సీ యొక్క తీర్మానం' ప్రకారం 1956లో మన రాష్ట్రాన్ని ఏర్పాటు చేయబడింది. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒకటే ఏర్పడలేదు, దక్షిణాదిలో మూడు ఇతర రాష్ట్రాలతోపాటుగా ఈ రాష్ట్రం కూడా ఏర్పడింది. దేశంలోని ఇతర ప్రాంతాలు కూడా అనేక రాష్ట్రాలు ఇదే విధంగా ఏర్పడ్డాయి. తెలంగాణా ప్రాంతము మాత్రమే ఇతర ప్రాంతాలతో కలిసి కొత్త రాష్ట్రంగా ఏర్పడింది. అనేక ఇతర ప్రాంతాలు, ఇతర ప్రాంతాలతో కలపడం, విడిపోవడం ద్వారా దేశ వ్యాప్తంగా కొత్త రాష్ట్రాలు భాషా ప్రాతిపదికన ఎస్సార్సీ ద్వారా ఏర్పడ్డాయి. ఉదాహరణకు గతంలో హైదరాబాద్ ప్రాంతంలోని తెలుగు మాట్లాడే 10 జిల్లాలను ఆంధ్ర రాష్ట్రంలో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు, మరాఠీ మాట్లాడే ఆరు జిల్లాలను మహారాష్ట్రలో రాష్ట్రంలో భాగంగా చేశారు, కన్నడం మాట్లాడే మూడు జిల్లాలను కర్ణాటకలో కలపడం జరిగింది. ఈ విషయం గురించి జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్ తన నివేదికలో పేర్కొనడం జరిగింది. Sir, "the Hyderabad Assembly discussed on Official Resolution on SRC Report from November 25th to December 03rd 1955. The trend of the debate was that out of the 174 Members of the House, barring the Speaker, participated in the discussion. 147 Members expressed their views. Out of these, 103 favoured Visalandhra, 29 favoured independent Hyderabad State and 15 Members remained neutral. From the Residuary State, 59 wanted Visalandhra and 25 wanted separate Hyderabad State and 1 was neutral." Sir, therefore, majority of people favoured the decision. How can they say now that we have compelled them to merge with us. ఈ రకంగా గత కాలపు హైదరాబాద్ స్టేట్ శాసన సభలో అత్యంత మెజారిటీ శాసన సభ్యులు తెలంగాణాను ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేసుకొని విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని తీర్మానించగా, దీన్ని బలవంతంగా మా మీద రుద్దారని ఏ బేసిస్‌లో మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడంలేదు. పైపెచ్చు పోస్ట్ ఇండిపెండెన్స్ పరిస్థితి చూస్తే ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది, ఈ పరిస్థితులో రెసుడ్యుయరీ స్టేట్‌ను ఏర్పాటు చేసేస్తే మీరు కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి మేము వంద కోట్లు ఇస్తాం, చంద్రబాబునాయుడు గారు అడిగినట్లుగా రూ.4.00 లక్షలు, రూ.5.00 లక్షల కోట్లను ఇస్తాం అంటే... ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇవ్వగలిగే పరిస్థితుల్లో లేదు. అసలు ఈ కొత్త రాష్ట్రం ఏ విధంగా బ్రతికి బట్ట కట్టాలో అర్థం కావడంలేదు. ఈ బిల్లు ద్వారా ఆంధ్ర ప్రాంతానికి యూనియన్ కేబినెట్ ఇచ్చిన ఒకే ఒక సదుపాయం.. మా యొక్క రాజధానిని హైదరాబాదులో 10 సంవత్సరాలు నిర్వహించుకోవచ్చు, తరువాత బయటికి పొండన్నారు. ఆంధ్ర ప్రాంతంలో హైదరాబాదును పోలిన నగరాన్ని మేము నిర్మించుకోవటానికి ఎన్ని నిధులు అవసరమవుతాయి, వాటిని ఎవరు ఇస్తారు అనేదానికి ఎక్కడా జవాబు లేదు. దాదాపు 60 సంవత్సరాలు పాటు కష్టపడి నిర్మించుకొన్న ఇంటిని

వదిలేసి వెళ్లమని ఇంటి యజమానిని బలవంతంగా వెళ్లగొడుతూ, 10 సంవత్సరాలు అద్దె కట్టమంటే... అసలు ఇది సాధ్యమా అధ్యక్షా!

(ఈ దశలో తెలంగాణా ప్రాంతానికి చెందిన సభ్యులనుంచి అభ్యంతరం వ్యక్తమయింది)

హైదరాబాదుతో సమానమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అవసరమైన నిధులెన్ని, ఎవరిస్తారు? ఈ కేంద్ర ప్రభుత్వం సీమాంధ్ర ప్రాంతం మీద ఎందుకు కక్ష కట్టిందో అర్థం కావడంలేదు.

(ఈ దశలో కొంత మంది సభ్యుల నుంచి అభ్యంతరం వ్యక్తమయింది)

బహుశా 2009 ఎన్నికల్లో 25మంది ఎంపిలకు గాను 22 మందిని ఎన్నిక చేసి పంపడమే మేము చేసిన దుర్మార్గమేమో అనే విషయం నాకు అర్థం కావడంలేదు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన 57 సంత్సరాల తరువాత ముఖ్యంగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంత ప్రజలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారు, తెలంగాణా ప్రజలు ఈ బిల్లు విషయమై నెత్తి, నోరు కొట్టుకుంటున్నారు, ఈ బిల్లుకు అనేక సవరణలు కావాలని, ఆంధ్ర ప్రాంత ప్రజలతో మేము పంచుకోలేమని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణా, ఆంధ్ర ప్రాంత ప్రజలు కూడా ఈ బిల్లును వ్యతిరేకి స్తున్నారు. విభజన కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమైనది కాదు, ఇది అనేక తీవ్రమైన రాజకీయ పరిణామాణాలను భారతదేశం యావత్తు ఎదుర్కోబోతుందని మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ అన్నది థర్డ్ లార్జెస్ట్ జిడిపి స్టేట్, ఈ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతూ దూకుడుగా ముందుకెళుతున్న సమయంలో ఇలాంటి నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఏమిటో అర్థం కావడంలేదు. We are in a Liberal Democracy. ఈ లిబరల్ డెమోక్రసీలో ఒక ప్రాంత ప్రజల యొక్క సెంటిమెంట్‌ను గౌరవిస్తూ మిగిలిన ప్రాంతంలోని ప్రజల యొక్క సెంటిమెంట్‌ను మేము పరిగణనలోకి తీసుకోము అంటే ఇది ఏరకమైన లిబరల్ డెమోక్రసీ అధ్యక్షా! 1947లో స్వాతంత్ర వచ్చేనాటికి దాదాపు 500 పైచిలుకు రాష్ట్రాలు భారతదేశంలో ఉండేవి, బహుశా రాబోయే కాలంలో అంతకు మించి రాష్ట్రాలు ఏర్పడే పరిస్థితులు వస్తున్నాయని నేను భావిస్తున్నాను. ఇప్పుడు నేను తెలిపిన కారణాల మూలంగా నేను ఈ విభజనను వ్యతిరేకిస్తున్నాను దయచేసి దీన్ని పరిగణనలోనికి తీసుకోండి. ఈ రాష్ట్రంలోని మెజారిటీ ప్రజలు మరియు వారి ద్వారా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ రాష్ట్ర శాసన సభ యొక్క తీర్మానంతో లేదా దీని విషయమై ప్రత్యేకంగా నియమించబడిన కమిటీ సిఫార్సు ద్వారా మాత్రమే, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 క్రింద మాత్రమే ఒక నూతన రాష్ట్ర ఏర్పాటును చేపట్ట వలసిన ప్రక్రియను యూనియన్ ప్రభుత్వం ఎలాంటి ప్రాతిపదిక లేకుండా చేపట్టడం మూలంగా దీన్ని వ్యతిరేకిస్తున్నాం.

మ. 1.50

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-3ను అనుసరించి ఉత్తరాఖండ్, జార్ఖండ్ మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఏర్పాటు ప్రక్రియలో సంబంధిత శాసనసభల తీర్మానం పొందిన విధంగా ప్రస్తుత సందర్భంలో రాష్ట్ర శాసనసభ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం పొందలేదు కాబట్టి మేము ఈ విభజనను వ్యతిరేకిస్తు న్నాము. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ 2010వ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న

పరిస్థితులను గమనించి సంప్రదింపుల నిమిత్తం నియమించిన జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ సూచించిన విధంగా రాష్ట్రాన్ని ఐక్యంగా ఉంచడమే మంచిదన్న సూచనకు విరుద్ధంగా కేంద్రం ముందుకు వెళ్తున్న మూలంగా మేము ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నాము. భారత రాజ్యాంగ ప్రాథమిక లక్ష్యం అయినటువంటి సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రస్తుత విభజన నడుస్తున్నందుకు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాము. కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కొత్త రాష్ట్రాల ఏర్పాటు విషయమై ఏర్పాటు చేయబడిన 1988వ సంవత్సరంలో జస్టిస్ సర్కారియా కమీషన్, మళ్లీ 2010వ సంవత్సరంలో ఏర్పాటుచేయబడిన జస్టిస్ పూంఛీ కమీషన్ యొక్క పరిశీలనకు వ్యతిరేకంగా ఈ బిల్లును తీసుకురావడం మూలంగా బిల్లును వ్యతిరేకిస్తున్నాము. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లోక్‌సభలో 01.08.2010వ తేదీన కొత్త రాష్ట్రాల ఏర్పాటు కేవలం రెండో ఎస్సార్సీ ఏర్పాటు చేయడం ద్వారా మరియు సంబంధిత రాష్ట్ర శాసనసభల తీర్మానం ద్వారా మాత్రమే చేపట్ట గలమని చేసిన ప్రకటనకి విరుద్ధంగా ఈ బిల్లు ఈరోజు ఇక్కడికి వచ్చింది కాబట్టి దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. 2010వ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో మూడు, నాలుగు తేదీల్లో భోపాల్ నగరంలో లోక్‌సభ స్పీకర్ శ్రీమతి మీరాకుమార్ అధ్యక్షతన జరిగిన 74వ ప్రిసైడింగ్ అధికారుల సమావేశంలో చేయబడిన తీర్మానం ప్రకారం భవిష్యత్‌లో నూతన రాష్ట్రాల ఏర్పాటు లేదా చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఎస్సార్సీ సిఫార్సులతో మాత్రమే చేపట్టాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రసుత్తం ఈ బిల్లు వ్యవహరిస్తున్న మూలంగా మేమందరం కూడా దీనిని వ్యతిరేకిస్తున్నాము. ఆర్టికల్ 371(డి) విఫలం కా బడుతుందన్న లక్ష్యంతో వ్యవహరిస్తున్నందున దీనిని వ్యతిరేకిస్తున్నాము. ఈ విభజన Residuary State కి చెందిన ఆర్థిక పురోగతి రంగం, ప్రోరేటా ఆదాయ వనరులు, ప్రోరేటా నదీ జలాలు, సామాజిక విద్య మరియు ఆరోగ్య వ్యవస్థాపక రంగాలకు లెక్కకందనంత తీవ్ర నష్టం కలుగజేస్తున్న మూలంగా మేము ఈ విభజనను వ్యతిరేకిస్తున్నాము. ఈ సందర్భంలో గతంలో హోం మంత్రిగా పనిచేసిన శ్రీ ఎల్.కె. అద్వానీ గారు అప్పుడు ఎం.పి. శ్రీ ఎ. నరేంద్రగారు తేది 01.04.2002వ సంవత్సరంలో రాసిన లేఖలో ఒక ముఖ్యమైన అంశాన్ని మీకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: పొన్నాల లక్ష్మయ్య గారూ.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (సమాచార సాంకేతిక విజ్ఞాన శాఖా మంత్రి) : అధ్యక్షా, గౌరవ మంత్రి గారికి మీరు అవకాశం ఇచ్చారు, మాట్లాడుతున్నారు. వారి వారి అభిప్రాయాలను చెప్పడానికి మాత్రమే ఈ చర్చ జరుగుతున్నదని మనకందరికీ తెలుసు. కానీ, పదే పదే "మేము మేము మేము" అని మాట్లాడడం, అందరికీ అభిప్రాయం వర్తించే విధంగా మాట్లాడటం తగదు. తమ అభిప్రాయం మాత్రమే చెప్పమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రికార్డులోనుంచి "మేము" అనే పదాన్ని తీసేయండి సర్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: వట్టి వసంత్‌కుమార్ గారూ.

శ్రీ వట్టి వసంత్‌కుమార్: అధ్యక్షా, నేనేమీ అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడలేదు. At this juncture, As a Union Home Minister Sri L.K.Adwani గారు, పార్లమెంటు సభ్యులు శ్రీ ఆలె

నరేంద్రగారికి రాసిన ఉత్తరానికి జవాబిస్తూ ఈ రకంగా మాట్లాడారు. The letter says “please refer the matter raised in the Lok Sabha on 26-02-2012, under Rule-377, regarding the need for creation of a separate State of Telangana. I have had the matter examined The Government of India is of the view that regional disparities in economic development can be tackled through planning and efficient use of available resources. The Government of India, therefore, do not propose creation of a separate State of Telangana.”

అధ్యక్షా, 03.10.2013 తేదీ నాడు కేంద్ర కేబినెట్ సమావేశమై హైదరాబాదు మహా నగరంతో సహా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకుంది. కానీ అంతటి ప్రధాన మైన నిర్ణయానికి బేసిస్‌గా అసలు వారు ఏ అంశాన్ని తీసుకున్నారనేది ఒక్క మాటా కూడా మాట్లాడ లేదు. పైగా ఆర్టికల్-3 క్రింద నూతన రాష్ట్రాల ఏర్పాటుకు సంబంధించి ఏ రకమైన ఒక విధాన నిర్ణయం కూడా చేయబడలేదు. నూతన రాష్ట్రాల ఏర్పాటు విషయమై ఒక స్పష్టమైన విధానం ఏర్పరచ కుండా యూనియన్ గవర్న్‌మెంట్ ఈ దేశంలో మొట్టమొదటిసారిగా ఏర్పడిన భాషా ప్రయుక్త రాష్ట్రాన్ని విభజించి చూడటం నిజంగా చాలా అయోమయంగా ఉంది. రాష్ట్రపతి నుంచి వచ్చిన ఒక సూచన పిమ్మట నూతన రాష్ట్రాల ఏర్పాటుకు ఆర్టికల్-3 ప్రకారం పార్లమెంట్ చేపట్టవలసి ఉంటుంది. అలాంటి అధికారాన్ని సరదాగానో లేక ఇష్టమొచ్చినట్టు కేసు వారీగా గానీ, అందుకు తగిన విధాన నిర్ణయం చేసిన తర్వాతనే దీనిని వినియోగించాలి అధ్యక్షా. విచక్షణారహితంగా కేసు వారీగా నిర్ణయించబడిన అట్టి నిర్ణయాలు డెఫినిట్‌గా జుడిషియల్ రివ్యూకు, విచారణకు నిలబడవు అని గుర్తుంచుకోవాలి. ప్రభుత్వం తీసుకున్న ప్రతీ నిర్ణయం నిలబడాలి అంటే అది ఒక వ్యక్తి విచక్షణకి, ఇష్టానికి వదిలేయకూ డదు. అలా చేస్తే అది మిగిలిన వ్యవస్థలను పాడుచేస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్-14కు, న్యాయ వ్యవస్థకు ఇది మూలం. అందుకే ప్రభుత్వం ఒక విధానమూ, పద్ధతీ లేకుండా కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు పూనుకోకూడదు. అనేక సందర్భాల్లో అపెక్స్ కోర్టు ఇచ్చిన అనేక నిర్ణయాల్లో ఇది నిరూపణ అయ్యింది. Smt. Maneka Gandhi గారికి ప్రజాయుతం దృష్ట్యా పాస్‌పోర్ట్‌ను నిరాకరిస్తే లేదా Sri SR Bhommai గారిని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రపతి పాలన విధించడం గానీ లేదా గవర్నర్‌ని తొల గించడం బి.పి.సింఘాల్ వేసిన కేసు గానీ లేదా, నేచురల్ రీసోర్సెస్‌ను కేటాయించడంలో ఆర్టిక ల్-140 కింద ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ ద్వారా ప్రిఫర్ చేయబడిన కేసు గానీ అనేక సందర్భాల్లో ఈ ఎగ్జి క్యూటివ్‌కి, పార్లమెంట్‌కి ఉన్న అధికారాల్ని, ఒక విధానం ప్రకారం వినియోగించాలని, అలా కాకుండా విధానరహితంగా arbitrariness గా వినియోగించకూడదని సుప్రీం కోర్టు అనేక సందర్భాల్లో తేల్చి చెప్పింది. ఆర్టికల్-3 ప్రకారం నూతన రాష్ట్రాల ఏర్పాటుకు అది ఎంత కష్టం కలిగించే నిర్ణయమైనా దానిని తీసుకోదలచినప్పుడు కేంద్ర ప్రభుత్వం మరింత జాగ్రత్తగా గురుతర బాధ్యతతో సహేతుకమైన పారదర్శక విధానాలతో ముందుకు రావాలి. ఎందుకంటే సంబంధిత రాష్ట్ర శాసనసభ అభిప్రాయాలు తెలియజేసేవరకు మాత్రమే రాజ్యాంగం అధికారం ఇచ్చింది అంటున్నారు. అందుకనే సరైన ప్రాతిపదిక విధానం అనగా భాషా, తెగలు, వెనుకబాటుతనం, చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు తగిన అవసరం ఇటు వంటివన్నీ కూడా పరిశీలించవలసిన అవసరం ఉంది.

మ.2.00

శ్రీ వట్టి వసంత కుమార్: అధ్యక్షా, ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు పంపబడిన ఈ బిల్లులో ఇలాంటి అంశాలేవీ పొందుపరచలేదు. కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని తీసుకు రావడం జరిగింది. దేశంలో ఉన్న ప్రజలందరికీ కూడా ఏ ప్రభుత్వం, ఏ సమయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంది, అలాంటి నిర్ణయం తీసుకోవడానికి బేసిస్ ఏమిటి? అని తెలుసుకునే హక్కును ఈ సమాచార హక్కు చట్టం కల్పించింది. భారత పార్లమెంటు ఈ దేశంలోని ప్రజలందరికీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని, ప్రభుత్వంలో ఉన్న అన్ని స్థాయిల్లో, అంటే క్లర్క్ నుండి ప్రధాన మంత్రి వరకు కూడా ఎవరు, ఏ బేసిస్‌లో నిర్ణయం తీసుకున్నారని తెలుసుకునే హక్కును కేంద్ర ప్రభుత్వం కల్పించింది. మరి ఈ యూనియన్ కేబినెట్ ఎలాంటి బేసిస్ లేకుండా, భారత దేశపు భాషా ప్రయుక్త రాష్ట్రాల్లో అతి పెద్ద రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్‌ను విభజిస్తూ, ఏ విధంగా నిర్ణయం తీసుకుందో! దీన్ని ఒక ఎజెండాలో పెట్టి, దానికి సంబంధించిన నోట్సును కేటినెట్ సహచరులందరికీ కూడా సర్క్యులేట్ చేసుంటే మరో రకంగా ఉండేది. తొమ్మిది కోట్ల ప్రజానీకానికి సంబంధించి, జీవితాలతో ఆడుకునే.... ఒక కీలకమైన నిర్ణయం తీసుకోవడానికి, దానిని టేబుల్ ఐటమ్ క్రింద కేబినెట్‌లో పెట్టడమేంటి? అసలు బిజినెస్ రూల్స్ నిర్వహణ, నిబంధనలు 1961 రూల్ 12ను భారత ప్రభుత్వం పాటించిందా? లేదా? అనే విషయం కూడా ఎవరికీ తెలీదు అధ్యక్షా. .

ఒక ప్రక్కన ఈ తెలంగాణా అంశం చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చెబుతూనే, రెండో ప్రక్కన తొమ్మిది కోట్ల ప్రజానీకానికి సంబంధించిన అంశాన్ని టేబుల్ ఐటంగా కేబినెట్ ముందుకు తీసుకు రావడమేంటి? కేబినెట్ సాదాసీదాగా, హడావిడిగా చర్చించి ఏవిధంగా ఈ నిర్ణయాన్ని తీసుకుంది? రాజకీయ నిర్ణయాన్ని మామూలు విషయంగా ఏ విధంగా తీసుకుంది? ఆ రోజునే, అదే కేబినెట్‌లో సీమాంధ్ర ప్రాంతానికి సంబంధించిన ఇద్దరు కేంద్ర మంత్రులు 'ఇన్ని పేజీల నోట్ మీరు టేబుల్ ఐటమ్ క్రింద తీసుకువచ్చి, ఇప్పుడు మా ముందు పెట్టారు. దీనిలో ఉన్న మంచి, చెడు లేమిటో మేము పరిశీలించాలి. కాబట్టి, దయచేసి మాకొక రెండు రోజులు గడువివ్వండి. ఈ రెండు రోజుల్లో మేము ఇవన్నీ చూసి మా సలహాలు, సూచనలతో వెనక్కి వస్తాం' అనంటే దాన్ని ఏ మాత్రం కూడా ఒప్పుకోలేదు. మీరు రెండు రోజుల తరువాతొచ్చినా, మూడు రోజుల తరువాతొచ్చినా జరిగేది ఇదే కాబట్టి, ఈ రోజే నిర్ణయం తీసుకోవాలని చెప్పి, వారు నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది అధ్యక్షా.

అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక కొత్త రాష్ట్రాల డిమాండ్లు వచ్చాయి. మొదటి ఎస్సార్సీలో కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు గాను Justice Fazal Ali Commission నియమించారు. చాలా కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. అందులో త్రిపుర, మిజోరాం, నాగాలాండ్ వంటి చిన్న, చిన్న రాష్ట్రాలు కూడా చాలా ఏర్పడ్డాయి. కానీ, ప్రధానంగా ఇవి భాషా పరంగా ప్రత్యేకత కలిగి ఉన్నాయి. జస్టిస్ సర్కారియా కమీషన్ సమర్పించిన నివేదికలో ఆర్టికల్-3 ని సవరించాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర రాష్ట్రాల సంబంధాలపై భారత ప్రభుత్వం నియమించిన జస్టిస్ పూంఛ్ కమీషన్ యొక్క సవివర నివేదిక

వాల్యూం-7లో ఆర్టికల్-3 గురించి ఈ విధంగా అన్నారు. 'Constitution of India generates a highly complex notion of its strong federal union. It assigns certain exclusive powers in terms of legislative, initiative and executive controls to the Central Government. The exercise of which can have a transforming impact on the polity, but, interestingly, these powers are made subject to varying digress of federal concurrence with in-built constitutional mechanisms – checks and balances, parliamentary accountability. The organic constitution as it is allows reorganization of the state provision of statehood to the Union Territories. For example: the Parliament by virtue of Article 3 of Constitution has exclusive powers for forming federal units. However, any legislative proposal in this regard cannot be introduced without obtaining prior presidential sanction which in turn must ascertain the views of the affecting states before introduction of the bill in the Parliament. In practice, it is rarely possible for the Parliament to ignore the views of the states. Central Government in effect cannot concede to the demands of the regional groups, communities for separate states unless such a proposal is received from the states in which these groups are currently relocated.

అధ్యక్షా, కొత్త రాష్ట్రాల ఏర్పాటు విషయంలో పాటించాల్సిన విధి విధానాలన్నీ కూడా కేంద్ర ప్రభుత్వానికి తెలుసు. వాళ్ళకి ఒక ఎస్.ఆర్.సి. సిఫార్సు గానీ, ఒక రాష్ట్ర శాసన సభ తీర్మానం గానీ కావలసిన అవసరముందనీ తెలుసు. ఈ విషయమ్మై ఎల్.కె. అద్వానీ గారు ఆ రోజు హోం మంత్రిగా చెప్పిన అంశాన్ని నేను మళ్ళీ చెబుతున్నాను. The First Sate Reorganization Commission was first constituted in the year 1951 and submitted its report in 1953 and according its recommendations, certain states in the country were reorganized on linguistic basis. It will be in the fitness of things, if another States Reorganization Commission is constituted today, there would have been different demands from different states and from different regions. The people of Vidarbha have been rising for a demand for creation of statehood to their region which has been opposing by the rest of the people of Maharashtra. We have taken a line that we can accede to a demand for a particular region only when due weightage is given to it by passing a resolution to that effect in the State Legislative Assembly by passing a resolution. Kindly make a note of it. I am quoting this from the official statement given by Sri L.K. Advani on the Floor of the Parliament in the year 2000. I am once again quoting "that if due weightage is given to it by passing a resolution to that effect in the State Legislative Assembly. It does not mean that we will concede everything passed by the State Legislative Assembly, but with regard to creation of state, the resolution passed by the State Legislative Assembly signifies general consensus.

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన జస్టిస్ సర్కారియా కమీషన్, జస్టిస్ పూంచ్ కమీషన్‌లలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ గురించి చెప్పిన విధంగా, చేసిన సూచనలను అనుసరించి బీహార్, మధ్యప్రదేశ్ మరియు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర శాసన సభలు కొత్త రాష్ట్రాల ఏర్పాటు కొరకు తీర్మానం చేసిన తరువాతే, జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్ మరియు ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. భాషా ప్రాతిపదికన కాకుండా, నూతనంగా రాష్ట్రాలను ఏర్పాటు చేయడం అదే తొలిసారి. ఆ రోజు కేంద్ర

హోం మంత్రిగా ఎల్.కె. అద్వానీ గారు పార్లమెంటులో చెప్పిన విధంగా కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు 'ఒక బేసిస్' కావాలన్నారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌ను విభజించడానికి అదే విధంగా కేంద్ర ప్రభుత్వం 'ఒక బేసిస్'ను ప్రాతిపదికగా తీసుకోవలసిన అవసరం ఉంది అధ్యక్షా. అదే విధమైన విధానాన్ని అవలంబించవలసిన అవసరం ఉంది. కానీ, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 'రాష్ట్ర శాసన సభ యొక్క తీర్మానం పొందడం' అన్న అంశాన్ని విస్మరించి, వారి ఇష్టానుసారంగా చేయడం మిక్కిలి బాధాకరంగా ఉంది. అధ్యక్షా, ఈ సందర్భంలో 2009 డిసెంబరు 9వ రోజున యూనియన్ హోమ్ మినిస్టర్ చిదంబరం గారు చేసిన ప్రకటనను మీకు నేను గుర్తు చేస్తున్నాను. – Sri P. Chidambaram, the Hon'ble Minister for Home, Government of India had made an announcement on 09th December, 2009 "that the process of forming the state of Telangana will be initiated and an appropriate resolution will be moved in the State Legislative Assembly". I am again quoting "that the process of forming the state of Telangana will be initiated and an appropriate resolution will be moved in the State Legislative Assembly".

అధ్యక్షా, ఈ తెలంగాణా అంశం గురించి కేంద్ర ప్రభుత్వం జస్టిస్ శ్రీ కృష్ణ కమీషన్‌ను నియమించింది. శ్రీ కృష్ణ కమీషన్ నివేదిక ప్రకారం ఈ నిర్ణయాన్ని నిలుపుదల చేయాలి. ఆ కమిటీ రాష్ట్రం అంతటా విస్తృతంగా పర్యటించి, దాదాపు 461 పేజీల నివేదికను ఇస్తే, ఆ నివేదికను ఎక్కడా టేబుల్ చేయకుండా, ఎక్కడా చర్చించకుండా, ఆ కమీషన్ సిఫార్సులను అసలు పరిగణనలోనికి తీసుకోకుండా ఆర్బిట్రరీగా ఈ రకంగా చెప్పడం కరెక్టు కాదు. కాంగ్రెస్ పార్టీకి కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేయడానికి 'ఒక బేసిస్' ఉండాలనే విషయం తెలియకపోలేదు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తేదీ.30.10.2000లో కొత్త రాష్ట్రాల ఏర్పాటుకై వస్తున్న వివిధ డిమాండ్‌లను పరిశీలించడానికి నిర్ణయించి, ఈ విషయాల్ని రెండవ ఎస్.ఆర్.సి.కి అప్పగించాలని తీర్మానం చేసింది. "While respecting the report of the First States Reorganization Commission, the Congress Party notes that there are many valid reasons for formation of separates states such as Vidarbha in Maharashtra and Telangana in Andhra Pradesh. However, the reorganization of existing states raises a large number of issues. The Congress Party feels that the whole matter could be best addressed by constituting another States Reorganization Commission to look into all these issues.

మ.2.10

అధ్యక్షా, జులై 30, 2013వ తేదీ నాటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానాన్ని పరిశీలిస్తే, వారు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తెలంగాణ డిమాండ్‌ను అంగీకరించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. దేశంలో ఇలాంటి డిమాండ్లు చాలా కాలంగా ఉన్నాయి. వాటినన్నింటినీ ఎందుకు పరిగణలోకి తీసుకోకుండా, కేవలం తెలంగాణ అంశంపై మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టిందనేది అర్థం కావడం లేదు. భారతదేశంలో దాదాపు 17 ప్రాంతాల నుంచి ప్రత్యేక రాష్ట్రాల కోసం డిమాండ్లు ఉన్నాయి. అందరి విన్నపాలను విస్మరించారు. 1956లో విదర్భను ఏర్పాటు చేయాలని మొదటి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం రెకమెండ్ చేస్తే దాన్ని

ఈనాటికీ ఏర్పాటు చేయలేదు. నేను ఇందాక కోట్ చేయడం జరిగింది. మీరా కుమార్ గారు 2010 ఏప్రిల్ 3వ తేది లోక్‌సభ స్పీకర్‌గా చెప్పిన విషయాన్ని కోట్ చేస్తున్నాను. It is also learnt that… I am quoting from the findings of the 74th Conference of Presiding Officers of the Legislative Bodies in the country held at Bhopal on 03-04-2010 which was presided over by Smt. Miera Kumar, Hon'ble Speaker of Lok Sabha: That the issue of creation of smaller states was discussed in the said conference. This extract is from the report of the Sri Krishna Commission. "It is understood that the report of the First States Reorganization Commission of 1956 was one of the reference points for this discussion. Reportedly, the majority view was that the emphasis should be on good discussion, on good governance and overall and balance development of all parts of the country rather than creation of more and more states. On the other hand, the view to the contrary was also articulated that the need for smaller states was a reality which could not be wished away and it would definitely be a positive step towards fulfilling the aspirations of the neglected and under developed parts of the country. Notwithstanding two divergent views, there was unanimity that nothing more is sacrosanct than the unity and integrity of India and this important matter keeping the present scenario in view, it deserves the rational approach and as such needs to be discussed threadbare at the national level with the active involvement of the political parties in the country. Further, the Government of India as per the constitution vests all the required powers to create new states by passing a bill in the Parliament as such the Parliament is the best institution to delineate different parameters and facilitate for a national view in the subject matter. Parliament in our view is the best forum, but whether the time is now ripe for constitution of another States Reorganization Commission, should be considered by the Government of India.

ఈ దేశంలోని అన్ని రాష్ట్రాలకు కూడా రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ సంఘం సిఫారసు మేరకు, రాష్ట్ర శాసనసభ తీర్మానం ద్వారా ఏర్పరచబడినాయి. మూడు ప్రముఖమైన కమీషన్లు జస్టిస్ సర్కారియా కమీషన్, జస్టిస్ పూంఛీ కమీషన్, జస్టిస్ శ్రీ కృష్ణ కమీషన్ నివేదికల ప్రకారం ఇదే విషయాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. కాబట్టి ప్రస్తుతం ప్రతిపాదించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన బిల్లు అత్యంత నిరంకుశం మరియు ముందుకు పోకూడనిదిగా ఉన్నదని మీకు తెలియజేసుకుంటున్నాను.

DY. SPEAKER: Please conclude.

SRI VATTI VASANTHA KUMAR: Few more minutes, అధ్యక్షా, ఇలాంటి ఉద్దేశపూరిత నిర్ణయాలు జుడిషియల్ ప్రివ్యూకు నిలబడవు. R.C. Patiyar Vs Union of India నందు సుప్రీం కోర్టు బెంచ్ నందు రాష్ట్ర ఏర్పాటు నియమ, నిబంధలన్నింటనీ విస్తృతంగా చర్చించారు.

I am quoting from the observations of the Supreme Court of India – "The power to admit new states into Indian Union under the Article 2 of Constitution of India is no doubt in the very nature of the power is very wide and its exercise necessarily guiding by the political issues, considerable complexity, many of which may not be judicially manageable, but for that reason it cannot be predictable that Article 2 confers on the Parliament on un-reviewable and unfettered powers immune from judicial scrutiny. The power is limited by the Indian constitutionalism and those terms and conditions which the Parliament deem fit to impose cannot be in consistent, irreconcilable with fundamental principles of constitution and cannot violate or subvert the supplemental scheme. Therefore, if the terms and conditions stipulated in a law made under Article 2 R/W 371 (f) go beyond the constitutionally

permissible attitudes that law can be questioned as it is its validity. Consequently, it cannot be said that the issues are non-justifiable.

ఈ సందర్భంలో రెండవ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టం కాబడిన ఆర్టికల్ 371డి అంశం, నూతన రాష్ట్ర ఏర్పాటుకు వెళ్ళేముందు ఆర్టికల్ 371డి ని తొలగించాలి లేదా దాన్ని రెండు రాష్ట్రాలలో అమలుచేసే విధంగా ఆర్టికల్ 371డి ని సవరణ చేయాల్సిన అవసరం ఉంటుంది. ఏ విధంగానైనా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 ప్రకారం మూడింట రెండు వంతుల మెజారిటీతో దీన్ని సవరణ చేయాల్సి ఉంటుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3, 4 ప్రకారం తీర్మానం ఆమోదం పొందిన పిదప ఆర్టికల్ 371D ఆటోమేటిక్‌గా తొలగిపోతుందనే భావన అభూతకల్పన మాత్రమే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 4 ఈ క్రింది విధంగా చెబుతున్నది. "Any law referred under Article 2 or 3 shall contain special powers for the purpose of amendment in the First and Fourth Schedule as may be necessary to give effect to the provisions of the law and may also contain supplemental, incidental and consequential provisions including the provisions as to representation in the Parliament and in the Legislature and Legislatures of the State or States affected by the such laws, the Parliament may deem it necessary, no such law as aforesaid shall be amended to the constitution for the purposes of Article 368".

అధ్యక్షా, నేను ఇంతకుముందే చెప్పాను శ్రీ కృష్ణ కమీషన్ ఆంధ్రప్రదేశ్‌ను సమైక్యంగా ఉంచాలని రెకమెండ్ చేసినదని ఇంతకుముందు చదివాను. I don't want to repeat them. కాంగ్రెస్ పార్టీ 2004లో రూలింగ్‌లో పెట్టిందని, 2009లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని చాలామంది క్లెయిమ్ చేస్తున్నారు. I am quoting from the Manifesto of the Congress Party for the General Elections – 2004. "The Congress Party recognizes the growing aspirations of the people of Telangana region for a separate state. However, there are several other similar demands from other parts of the country. The Congress Working Committee (CWC) in its meeting held on 30th October, 2000, considered this issue to be resolved in a larger perspective while respecting the report of the First States Reorganisation Commission. The Congress Party notes that there are many valid reasons for formation of separate states such as Vidarbha in Maharashtra and Telengana in Andhra Pradesh. However, reorganization of existing states raises a large number of issues; the Congress Party feels that the whole matter could be best addressed by constitution of another States Reorganisation Commission to look into all the issues involved in it.

మ.2.20

అధ్యక్షా, I would like to quote 2009 Congress Party Manifesto.

"On the Telangana issue, the Congress Party pledges to honour the stand taken by the Government on the Floor of the House. The Congress Government has already constituted a Committee of Members of both the Houses under the Chairmanship of a senior Congress Leader, Sri K.Rosaiah. The Report is awaited."

అధ్యక్షా, 2004లో తెలంగాణా మీద ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా కోటింగ్స్ గురించి కూడా మాట్లాడుతున్నారు. I would like to quote the President's Address which is as follows.

"The Sarkaria Commission has last looked at the issue of Centre State relations over two decades ago. The Government will set up a new Commission for this purpose keeping in view the sea changes that have taken place in the polity and economy of India since then. The National Development Council will be made a more effective instrument of cooperative federalism. The Inter State Council will also be activated. The Government will consider the demand for the formation of a Telangana State at an appropriate time after due consultations. "

MR.DEPUTY SPEAKER: Please conclude.

అధ్యక్షా, ఏ విధంగా చూసినా కూడా , ముఖ్యంగా రాయలసీమ, ఆంధ్ర ప్రాంత ప్రజలు నెత్తీ నోరూ కొట్టుకుంటూ ఈ రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తున్నా ఈ రాష్ట్రం ఏర్పడిన 57 ఏళ్ల తరువాత కూడా ఈ రాష్ట్ర విభజన బిల్లును ఇంత నిరంంకుశంగా చేపట్టిన ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన బిల్లు ఈ రాష్ట్రంలోనే కాకుండా యావత్ భారత దేశంలో కూడా తీవ్రమైన రాజకీయ పరిణామాలు సంభవించడానికి దోహదపడుతుందని నేను తెలియజేసుకుంటున్నాను. విచక్షణతో కూడిన ఈ రాష్ట్ర విభజన బిల్లుకు ప్రాతిపదిక ఏమిటన్నది ఏ రకంగానూ అర్థం కావడం లేదు. మనలాంటి ఫెడరల్ డెమోక్రసీలో ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే ముందు ఆబ్జెక్ట్‌బేస్‌డ్‌గా తీసుకోవలసిన అవసరముంది. ఈ పరిస్థితుల్లో ఈ బిల్లుపై చర్చ చేసి తీర్మానాన్ని ప్రవేశ పెట్టి అసెంబ్లీ యొక్క అభిప్రాయాన్ని రాష్ట్ర పతికి, కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా వుందని నేను భావిస్తున్నాను. ఈ సందర్భంగా రాత పూర్వకంగా నా అభిప్రాయాన్ని మీకు త్వరలోనే సమర్పిస్తానని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఆ సందర్భంగా ఆ తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు తమ సీట్ల వద్దనుండే జై తెలంగాణా ...... జై తెలంగాణా ......అంటూ గట్టిగా నినాదాలు చేశారు)

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డిః అధ్యక్షా, ఈ సభ చర్చలు జరుపుతున్న సందర్భంలో గౌరవ సభ్యులు పోడియం దగ్గరకు రావడం, చర్చలను అడ్డుకోవడం, సభలో వున్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు విజ్ఞప్తి చేసినా కూడా సభను సజావుగా సాగనివ్వని సందర్భంలో వైస్‌ఆర్‌సిపి సభ్యులను మనం సభలో సస్పెండ్ చేసిన తరువాత వారు సభను అడ్డుకుంటున్నారు, సభని సజావుగా సాగనివ్వడం లేదని కేవలం ఈ ఒక్క రోజుకు వారిని సస్పెండ్ చేయమని మేం కోరడం, తమరు అనుమతించడం జరిగింది. వారు సస్పెండ్ అయి బయటికి వెళ్లిన తరువాత శాసన సభ ఆవరణ వెలుపలికి వెళ్లి రవీంద్ర భారతి జంక్షన్ వద్ద గల రోడ్ల మధ్యలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడానికి గాను వారి నాయకురాలితోకూడా సభ్యులందరూ బైటాయించి మొత్తం ట్రాఫిక్‌నంతా అస్తవ్యస్తం చేయడం జరిగింది. పోలీసు అధికారులు అక్కడికెళ్లి అక్కడున్న అనేక రహదార్లు బ్లాక్ అవుతున్నాయి, ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నది, ట్రాఫిక్ నిలిచిపోతున్నదని చెప్పినా కూడా వారు విననటువంటి పరిస్థితుల్లో సెక్షన్ 151 కింద వారిని అరెస్ట్ చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు వాళ్లను తీసికెళ్లి అక్కడ కొద్దిసేపు వాళ్లను వుంచి తరువాత విడుదల చేసే కార్యక్రమం జరుగుతుంది. అంతే కాని ప్రత్యేకంగా

సభలో జరిగిన దానికి గాను వాళ్లను బయట అరెస్ట్ చేసి తీసికెళ్లారు అనే భావం వచ్చే విధంగా గౌరవ సభ్యులు సభలో ప్రస్తావన చేయడం జరిగింది. అది వాస్తవం కాదు. సభలో జరిగింది వేరు. బయట జరిగింది వేరు కాబట్టి దీన్ని దాన్ని పోల్చి చూడాల్సిన అవసరం లేదు. ఈ విధంగా సభలో ప్రస్తావన చేసినపుడు ఒకసారి కవల పిల్లల బాంధవ్యాన్ని నేను గుర్తుకు తెస్తూ అటువంటి ప్రయత్నం చేయవద్దని సభలో మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, మినిస్టర్ గారు చెప్పినట్లుగా ఇక్కడ చేసినందువల్ల బైట అరెస్ట్ చేశారని ఎవరూ చెప్పలేదండీ. కాని మా సభ్యుడు సభ దృష్టికి తీసుకొచ్చిందేమిటంటే ఎవరినైనా ఇక్కడ సస్పెండ్ చేసినా వాళ్లకు బయటికెళ్లి ప్రెస్‌కు చెప్పుకునే హక్కుంది. కాని వాళ్లను అసెంబ్లీలోని మీడియా పాయింట్‌కు కూడా పోనీయలేదని మాకొచ్చిన సమాచారం. అదే నిజమైతే ప్రభుత్వం తప్పు అవుతుంది. అసెంబ్లీలో వున్న మీడియా పాయింట్ స్పీకర్ గారి ఆధీనంలో వుంది. అలా జరిగినట్లయితే అది ప్రభుత్వం తప్పు అవుతుంది. అలా జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మీ మీద వుంది. ఆ విషయమే చెప్పాం. మీరు విషయాన్ని మిస్ ఇంటర్‌ప్రిట్ చేయొద్దండి. అది మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. చర్చలు హుందాగా జరగాలి. అందుకనే మేం సహకరిస్తున్నాం. క్రూషియల్ సబ్జెక్ట్ ఇది. ఇలాంటి సందర్భంలో అలాంటివి జరగకుండా చూసుకోవలసిన బాధ్యత స్పీకర్ గారిపైన వుంది. అదే మాదిరిగా ప్రభుత్వం పైన కూడా వుంది. అందువలన ఆ విషయం మీ దృష్టికి తీసుకొచ్చాం.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2013 మీద మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఎమ్మెల్యేగా పని చేశాను. ప్రభుత్వ విప్‌గా పని చేశాను. ఎమ్మెల్సీగా పని చేశాను. తిరిగి ఎమ్మెల్యేగా పని చేస్తున్నాను. ఈ రోజున ఈ బిల్లు మీద మాట్లాడే దుస్థితి నాకొస్తుందని నేను కలలో కూడా ఊహించలేదు. ఎంతో బాధతో,ఆవేదనతో సీమాంధ్ర ప్రాంత ప్రజల యొక్క అభిప్రాయాలను, వారి యొక్క కష్టనష్టాలను, వారికి జరిగిన అన్యాయాన్ని సభ యొక్క దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ రాష్ట్ర విభజన అంశం అన్నది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మూడు ప్రధాన ప్రాంతాలైన రాయలసీమ, కోస్తా, తెలంగాణా ప్రాంతాల ప్రజలకు సంబంధించిన అతి ప్రధానమైన, సున్నితమైన, కీలకమైన సమస్య. ఒక్క మాటలో చెప్పాలంటే ఎనిమిది కోట్ల అర్వై లక్షల మంది ప్రజల జీవన్మరణ సమస్య. ఇటువంటి ముఖ్యమైన సమస్యను అన్ని ప్రాంతాల ప్రజల ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకొని అందరికీ ఆమోదయోగ్యమైన, ఒక సముచితమైన, న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవలసిన అవసరముండేది. కాని ఏకపక్షంగా, నియంతృత్వ ధోరణితో, అప్రజాస్వామికంగా సీమాంధ్ర ప్రాంత ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేసే విధంగా విభజనకు నాంది పలకడాన్ని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే సందర్భంలో ఈ రాష్ట్ర విభజన

రాజ్యాంగబద్ధంగా, హేతుబద్ధంగా, ధర్మబద్ధంగా, సమంజసంగా లేదని, కనీస మానవతా దృక్పథంతో కూడా ఈ బిల్లును ప్రవేశపెట్టలేదని నేను మనవి చేస్తున్నాను. అదే సమయంలో అభివృద్ధి పథంలో పయనిస్తున్న ఈ రాష్ట్రాన్ని విడగొట్టాలని, అన్నదమ్ములవలె ఆదరాభిమానాలతో, ఆప్యాయతలతో మెలగుతున్న ఈ రాష్ట్ర ప్రజలను విభజించాలని, వారి మధ్య కక్షలు, వైషమ్యాలు పెంచాలనే ఆలోచన ఎవరికొచ్చిందో, ఎందుకొచ్చిందో, ఎలా వచ్చిందో కూడా నాకు అర్థం కావడం లేదు. ఈ రాష్ట్ర ప్రజలకు కూడా అర్థం కావడం లేదని నేను ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రం సమైక్యంగా వుంటేనే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, పారిశ్రామికపరంగా అన్ని రంగాల్లోనూ అనుకున్నంత అభివృద్ధి చెందుతుందనేది నా ప్రగాఢ విశ్వాసం, అందరి విశ్వాసం కూడా అదే అని నేను భావిస్తున్నాను. మనం ఎన్నో కథలు విన్నాం చదివాం. అలాగే ఐకమత్యమే మహా బలం, కలిసి వుంటే కలదు సుఖం అని మన పెద్దలు చెప్పిన మాటలు చద్దన్నం మూటలని నేను మీకు గుర్తు చేస్తూ వాటిని మనందరం ఒక్కసారి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమయిందని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

గతానికి సంబంధించి ఎక్కువ దూరం వెళ్లనవసరం లేకుండా ఒకసారి 1956వ సంవత్సరం నవంబర్ 1వ తేదీన జరిగిన దానిని పరిశీలిస్తే హైదరాబాదు రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు, ఆంధ్ర రాష్ట్రంలో 11 జిల్లాలు అందరూ కలిసి పెద్దమనుషుల ఒప్పందంతో సువిశాల ఆంధ్ర ప్రదేశ్‌ను ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. వాళ్ల లక్ష్యం, ఆశయం, భావన ఒకటే. అదేమంటే తెలుగు మాట్లాడే ప్రజలంతా ఒకే గ్రూప్ కిందికి రావాలి, వాళ్లు ఐకమత్యంతో వుంటే రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందన్న మహత్తర ఆశయంతో ఈ సువిశాల ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

మ. 2.30

ఆ సమయంలో హైదరాబాదు రాష్ట్రంలో ఎంతో ప్రజాస్వామ్యబద్ధంగా చర్చ జరిగింది. 174 మంది శాసన సభ్యులు చర్చలో పాల్గొన్నారు. 107 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు, 103 మంది విశాలాంధ్రకు అనుకూలంగా తీర్మానం చేశారు, 29 మంది మాత్రమే సెపరేట్ తెలంగాణా కావాలని కోరారు, 15 మంది తటస్థంగా ఉండడం జరిగింది. ఆ రోజున ....

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః (మైక్ లేకుండా) అధ్యక్షా ....

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథ్ రెడ్డిః గౌరవ శాసన సభ్యులు డా. ఎన్. జనార్ధన్ రెడ్డిగారు ఆ రోజు శాసనసభలో సమైక్యాంధ్రకు మద్దతుగా మాట్లాడిన విషయాన్ని వారికి గుర్తు చేస్తున్నాను. ఈ రోజు మాట మార్చి ఆ విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. అదే సమయంలో ఈ సువిశాల ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పుడు రెండు రాష్ట్రాల ప్రజలు పండుగ చేసుకున్నారు, సంబరాలు చేసుకున్నారు. నిజాం

నిరంకుశ పాలన నశించింది, ఫ్యూడల్ వ్యవస్థ తొలగిపోయింది, రాచరిక పాలన అంతమొందింది. ప్రజలకు జరిగిన అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలు నశించిపోయాయని ఆనందంతో ఆ పొద్దు (రోజు) గడిపారు. 1969లో జై తెలంగాణా, 1972లో జై ఆంధ్ర ఉద్యమము వచ్చింది. పెద్ద మనుష్యుల ఒప్పందం, ముల్కీ నిబంధనలు, సిక్స్ పాయింట్ ఫార్ములా, 610 జి.ఓ., ఆర్టికల్ 371-డి, ఆర్టికల్ 371-ఇ మొదలైన వాటి ఫలితంగా తెలంగాణా ప్రాంత ప్రజలకు సమాన ఉద్యోగ అవకాశాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, జీవనోపాధి, కేంద్రీయ విశ్వ విద్యాలయం మొదలైనవన్నీ ఏర్పాటై మూడు పువ్వులు ఆరు కాయలుగా, ఆంధ్ర ప్రాంతానికి ఏ మాత్రం తగ్గని స్థాయిలో తెలంగాణా ప్రాంతం అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోతే ఆర్టికల్ 371-డి ఏమవుతుంది? ఆర్టికల్ రద్దు లేదా సవరణ చేసిన తరువాత రాష్ట్రాన్ని విభజించాలి. కాని రాష్ట్రమే లేనప్పుడు రాష్ట్రానికి సంబంధించిన ఆర్టికల్ ఏమవుతుందనేది మిలియన్ డాలర్ ప్రశ్న. దాని గురించి రాజ్యాంగ నిపుణులు తెలుపవలసిన అవసరం ఉందని సభ దృష్టికి తెస్తున్నాను.

అదే విధంగా 2008లో ఈ సమస్య గురించి ప్రణబ్ ముఖర్జీ కమిటీ వేశారు. 2009వ సంవత్సరంలో రోశయ్య కమిటీ వేశారు. 2009 డిసెంబర్ 11వ తేదిన చిదంబరంగారు ఒక ప్రకటన చేశారు, మరల డిసెంబర్ 22వ తేదిన దానిని విత్‌డ్రా చేసుకున్నారు. 2010వ సంవత్సరంలో శ్రీ కృష్ణ కమిటీ వేశారు. ఒక సంవత్సరం పాటు ఆ కమిటీ నిపుణులు రాష్ట్రం అంతా పర్యటించి అన్ని వర్గాల ప్రజలను సంప్రదించారు. ఆ కమిటీకిగాను రు.25 కోట్లు ఖర్చు చేశారు. వారు ఆరు సిఫారసులు ఇచ్చారు. నాకు తెలియక ఒక మాట అడుగుతున్నాను. ఏదైనా ఉద్యోగాల లిస్టులో 1, 2, 3, 4, 5, 6 అని పెడతారు. మొట్టమొదటగా ఒక ఉద్యోగం వస్తే మొదటి వారికి, రెండవ ఉద్యోగం వస్తే రెండవ వారికి, ఇంకొకటి వస్తే మూడవ వారికి ఉద్యోగం ఇస్తారు. కాని హటాత్తుగా 5వ సూచనకు బైపాస్ అయి సూచన చేస్తున్నారు. ఆ విధంగా ఎలా సూచన చేస్తున్నారో అర్థం కావడం లేదు. శ్రీ కృష్ణ కమిటీ నివేదికను పార్లమెంట్‌లో పెట్టకపోవడం అనేది ప్రజాస్వామ్యమా? అది యుపిఏ ప్రభుత్వానికి జవాబుదారితనంగా ఉందా అని ప్రశ్నిస్తున్నాను. శ్రీ కృష్ణ కమిటీలో ఐదవ సూచనలో కూడా అన్ని సమస్యలు, సూచనలు పరిశీలించిన అనంతరం ఐదవ సూచన ఆచరణ యోగ్యం కావాలంటే, విధి లేని పరిస్థితులలో ప్రాంతాల మధ్య అంగీకారంతో ఈ సూచన అమలు చేయాలని ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇది అమలు చేయాలంటే అన్ని ప్రాంతాల ప్రజలకు ఆమోద యోగ్యంగా ఉండాలని చెప్పారు. అయినా దానిని బుట్ట దాఖలు చేశారని గుర్తు చేస్తున్నాను.

శ్రీమతి ఇందిరాగాంధీ పార్లమెంట్‌లో ఏమి మాట్లాడారనే విషయం గురించి వట్టి వసంత కుమార్‌గారు చెప్పారు. "I stand firmly for an integrated State." యుపిఏ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ గారి అత్తగారు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రాష్ట్రం యునైటెడ్‌గా ఉంటేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చరిత్రాత్మకంగా పార్లమెంట్‌లో ఇందిరాగాంధీ గారు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అదే సమయంలో ఇందిరా గాంధీగారు మాట్లాడుతూ భావోద్వేగాలు ప్రజలకు

ఉండవచ్చు కాని ప్రభుత్వానికి ఉండకూడదని, భావోద్వేగాలు ఉంటే ఆ వెల్లువలో ప్రభుత్వాలు కొట్టుకొని పోతాయని, కూలి పోతాయని, ఊడ్చుకు పోతాయని చెప్పిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ప్రజలకు భావోద్వేగాలు ఉండవచ్చు కాని ప్రభుత్వానికి భావోద్వేగాలు ఉండకూడదని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

జవహర్ లాల్ నెహ్రూగారు 1956వ సంవత్సరంలో నిజాం రాష్ట్రంలో మాట్లాడుతూ "Hyderabad does not belong only to Telangana. India does not belong only to you or me but to all of us. Bharatmata does not belong only to the people of Hyderabad or Uttar Pradesh alone. The whole country belongs to all of us from the Himalayas down to Kanya Kumari. You cannot tell me that Hyderabad and Nizamabad belong to you and Allahabad and Delhi to me. I too have a right in Hyderabad just as you have claimed to the Himalayas, Delhi and other places." దానికి అర్థం ఒకటే. హిమాలయాలు నావని క్లెయిమ్ చేయకూడదు, అవి అందరివి. అదే విధంగా హైదరాబాద్ నాదని క్లెయిమ్ చేయకూడదు, హైదరాబాద్ మీది, మాది, అందరిది. జవహర్ లాల్ నెహ్రూగారు మీ పార్టీలో అత్యంత ప్రాముఖ్యత గల నాయకుడు చెప్పిన మాట కూడా యుపిఎ ఛైర్ పర్సన్ అర్థం చేసుకొని, ఆ ప్రతిని తెప్పించుకొని చదివి విభజన బిల్లు మీద పునరాలోచన చేస్తారని నేను గుర్తు చేస్తున్నాను.

విభజన చేసే ప్రక్రియ మాత్రం చాలా అప్రజాస్వామికంగా ఉంది. కారణం ఏమిటంటే సిడబ్ల్యుసి కమిటీ మీటింగు ఒకటే రోజున ఏర్పాటు చేస్తారు. జిఓఎమ్ త్వరగా ఏర్పాటు చేస్తారు, క్యాబినెట్ ఆమోదం పొందుతారు, రాష్ట్రపతికి త్వరగా పంపిస్తారు, ఆ బిల్లును అంత త్వరగా యుద్ధ విమానంలో హైదరాబాద్‌కు పంపడంలో గల ఔచిత్యమేమిటి? అంత అత్యుత్సాహాన్ని ఎందుకు ప్రదర్శిస్తున్నారు? మిగతా రాష్ట్రాలలో పాటించిన విధి విధానాలు ఈ రాష్ట్రంలో ఎందుకు పాటించడం లేదు? స్కూలుకు వెళ్లే పిల్లవాడికి కూడా అంత అత్యుత్సాహం ఎందుకనేది అర్థమవుతుంది. ఇంత కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నా ఇదొక వికృతమైన రాజకీయ ప్రక్రియ అని గంటాపథంగా చెబుతున్నాను. ఈ విభజనకు కారకులు ముగ్గురు. ఒకరు ఱఱ [*]

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి (ప్రభుత్వ ప్రధాన సచేతక్)ః అధ్యక్షా, వారి యొక్క ప్రసంగాన్ని కొనసాగించవచ్చు కాని వారికి సోనియా గాంధీ పేరు ఎందుకు? ఈ రోజు వాళ్లు మాట తప్పవచ్చు, వారికి మాట మీద నిలబడే స్వభావం ఉండక పోవచ్చు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా మాట మీద నిలబడి ఆమె ఈ రోజు కార్యక్రమం చేస్తున్నారు. వారి యొక్క కార్యాచరణ అమలు చేస్తున్నారు. ఱఱ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం భావ్యం కాదు.

మ.2.40

---

[*] Expunged as ordered by the Chair

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్ర విభజనకు సంబంధించి ముఖ్య కారకులలో సోనియా గాంధీ గారు ఒకరు. ౘౘ •

MR. DEPUTY SPEAKER: Please stop the mike……

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

Rules do not permit. I am sorry please sit down. Please take your seats. She (Smt. Sonia Gandhi garu) is not here in the House to defend. I cannot allow you to speak like that.

(ఈ దశలో పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులుౘౘ అంటూ నినాదాలు చేశారు)

Keshav garu, please ask your Members to resume their seats. ……… I request the Members to resume their seats. Please go back to your seats. If you want the debate to be taken up, please go back to your seats. Please ask your Members to go back to their seats. You are all responsible Members.

(INTERRUPTIONS)

Keshav garu, please ask your Members to resume their seats. This is not the way. After all we are talking on serious subject. Your own party Member is speaking. Yes, Dronamraju Srinivasa Rao garu…….

(INTERRUPTIONS)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావు (ప్రభుత్వ సచేతక్) : అధ్యక్షా, ౘౘ మాట్లాడారు. సోనియా గాంధీ గారు త్యాగం చేశారు. ఈ రాష్ట్రాన్ని విభజించమని 2008 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ చెప్పింది, భారతీయ జనతా పార్టీ కాకినాడలో తీర్మానం చేసింది. అట్లాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రాన్ని విభజించమని చెప్పారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అక్కడ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయాన్ని సీమాంధ్ర కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలుగా మేము కూడా వ్యతిరేకిస్తున్నాము. కాని ౘౘ మాట్లాడడం సభాసాంప్రదాయం కాదు. ఇది రికార్డుల నుండి తొలగించి ఆ విధంగా మాట్లాడే వారిని కట్టడి చేయవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : సభలో లేని వ్యక్తి అయిన సోనియా గాంధీ గారి పేరు ప్రస్తావించడం గురించి రికార్డులలోకి వెళ్లదని నేను ఆల్‌రెడీ చెప్పాను. దానిగురించి పెద్దగా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. దయచేసి అందరూ సహకరించండి. Please go back to your seats.

• Expunged as ordered by the Chair

శ్రీ కొండ్రు మురళీమోహన్ (ఆరోగ్య శాఖా మంత్రి): అధ్యక్షా, విభజన బిల్లు గురించి సభ్యులు మాట్లాడుతూ సోనియా గాంధి గారి గురించి, వారి కుమారుడైన రాహుల్ గాంధీ గారిని కూడా కోట్ చేశారు. ఇది చాలా అన్యాయం. వారు విజ్ఞాన వంతులు, వివేక వంతులు, తెలివైన వారు అయితే ఒక్క విషయం ఆలోచించాలి. ఆయన 2004, 2009 లలో కూడా పార్లమెంట్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. నిజంగా ప్రధానమంత్రి అవ్వాలనుకుంటే పది సంవత్సరాలలో ఎప్పుడైనా అయ్యేవారు. ఈ విషయం ప్రజలకు తెలుసు. వారు ఈ విధంగా సోనియా గాంధీ గారి గురించి, రాహుల్ గాంధీ గారి గురించి మాట్లాడడాన్ని మేము ఖండిస్తున్నాము. ఇది నిజంగా ఖండించదగిన విషయం. ఈ రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు కూడా తెలుసు. త్యాగానికి మారుపేరు రాహుల్ గాంధీ. లోక్‌పాల్ బిల్లును తీసుకొచ్చి అవినీతి లేని పరిపాలనను అందించాలని చూస్తున్నారు. రాహుల్ గాంధీ గారిని, సోనియా గాంధీ గారిని కామెంట్ చేస్తే ఒప్పుకోము. దీనిని ఖండిస్తున్నాము.

MR. DEPUTY SPEAKER: I request the Members to please go back to their seats.

(INTERRUPTIONS)

I request Sri Chandrababu Naidu garu to please ask your Members to resume their seats. Please sit down. After all we are talking on serious subject. Your own Member is speaking. You cannot stick to me like that. You are not supposed to speak like that. Please go back to your seats. Chandrababu Naidu garu, please ask your Members to go back to their seats. I will not give you the mike. Please sit down. The practice of this House is, not to allow any Member to point out the names of those who are not there in the House. Now please go back to your seats. Yes, Gali Muddu Krishnama Naidu garu, ask your Members to resume their seats.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, పల్లె రఘునాథరెడ్డి గారు అభ్యంతరకమైన పదజాలం వాడలేదు. ....

MR. DEPUTY SPEAKER: I have already given you the mike. Please request your Members to resume their seats.

(ఈ దశలో పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు ౙౙ • అంటూ నినాదాలు చేశారు)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, ౙౙ

(మైక్ కట్ చేయబడింది)

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, నేను మీ ద్వారా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులను రిక్వస్ట్ చేస్తున్నాను. రాష్ట్ర భవిష్యత్ గురించి చర్చించే సమయంలో అనవసరమైన విషయాలు జోలికి

• Expunged as ordered by the Chair

పోవడం మంచిది కాదని మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి టిడిపి శాసనసభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చోవలసిందిగా మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు.

మ.2.50

ప్రస్తుత రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యపైన ఏ పార్టీకి ఎంత బాధ్యత ఉందో మా పార్టీకి అంతే బాధ్యత ఉంది. ఈ రోజుకు కూడా తెలుగుదేశం పార్టీ విధానం సమైక్యాంధ్రప్రదేశ్ అని ప్రకటించలేని పరిస్థితిలో ఆ పార్టీ ఉంది. (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీరు పోడియం దగ్గర గలాభా చేయాల్సిన అవసరం లేదు. ఈ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలని, సమైక్యాంధ్రప్రదేశ్ కొరకు తీర్మానం చేయమని ఆ పార్టీకి చెందిన నాయకులు చెబితే సగం సమస్య పరిష్కారమవుతుంది.

(అంతరాయం)

పూర్వాపరాలలోకి వద్దు. వెనక్కిపోవాల్సిన అవసరం లేదు. ఏ పార్టీ నాయకుల పట్ల ఆ పార్టీకి చెందినవారికి గౌరవం ఉంటుంది. దయచేసి మా పార్టీ నాయకుల గురించి మాట్లాడడం మంచిది కాదు. మీ పార్టీ నాయకుల పట్ల మీకు ఎంత ప్రేమ ఉందో, గౌరవముందో................

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 2-52p.m.)

(విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం.03.27 నిమిషాలకు సమావేశమైనది.)
(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)
--xx--

సభా కార్యక్రమము

శ్రీ పి.కేశవ్‌: అధ్యక్షా...

MR.DEPUTY SPEAKER: Keshav garu, please sit down. సభలో లేని వ్యక్తుల గురించి ప్రస్తావించడం సభా సాంప్రదాయాలకు విరుద్ధం. గౌరవ సభాపతి గారు కూడా ఉదయం దీనిమీద రూలింగ్ ఇచ్చారు. అత్యంత ప్రధానమైన డ్రాఫ్ట్ బిల్లు గురించి మనమందరం మాట్లాడుకుంటున్నాం. గౌరవ సభ్యులందరూ ఈ బిల్లు మీద అభిప్రాయాలు చెప్పటం వరకే పరిమితమైతే బాగుంటుందని నా విజ్ఞాపన. దయచేసి సభ్యులందరూ సభ సజావుగా జరగడానికి సహకరించండి. బిల్లు మీద అభిప్రాయాలు తెలుసుకోవడానికి ప్రయత్నం చేయండి. Keshav garu, please make an appeal.

శ్రీ పి.కేశవ్‌: సార్,తమరు కూడా మా ఆవేదనను అర్థం చేసుకోండి. పల్లె రఘునాధ రెడ్డి గారు చెప్పేది ఆయన సొంత అభిప్రాయం కాదు. ఇవేళ సీమాంధ్ర ప్రాంతంలో ఉన్న ప్రజానీకం వ్యక్తపరుస్తున్న భావాన్ని ఒక సభ్యుడు స్వేచ్ఛగా సభలో వ్యక్తం చేసుకునే అవకాశాన్ని సభాపతిగా మీరు కల్పించాలి. అది తమరికి, అధికార పార్టీకి ఇష్టమున్నా లేకపోయినా వినాల్సిన బాధ్యత ఉంది. వాళ్లు చెప్పేటప్పుడు మేమెవరం అడ్డు తగల లేదు. ఇవేళ సభలో ఉన్న వాళ్ల గురించి మాత్రమే మాట్లాడాలంటే ఈ 300 మంది గురించి మాట్లాడుకోవడానికి 300 మందితో సభ అవసరం లేదు సార్. బయట ఉన్న 8 కోట్ల మంది వారి సంక్షేమం గురించి మాట్లాడటానికి ఈ సభ ఉంది. ఈ దేశంలో ఈ నిర్ణయానికి కారణమైన వాళ్ల గురించి మాట్లాడే హక్కు ఈ సభకు, మాకు ఉందనే విషయాన్ని తమరి దృ ష్టికి తీసుకు వస్తున్నాను. అవసరమైతే మీరు సమీక్ష చేసుకుని దీని మీద రూలింగ్ ఇవ్వమని నేనడుగుతున్నాను. ఈ 300 మంది గురించి మాట్లాడుకోవడానికి ఈ సభ లేదు. ఖచ్చితంగా ఈ నిర్ణయాన్ని ప్రభావితం చేసిన వ్యక్తులు వారు ప్రధాని కావచ్చు, యుపిఎ ఛైర్‌పర్సన్ కావచ్చు, వేరే వాళ్లెవరైనా కావచ్చు. మాకు నష్టం కలిగింది అని చెప్పుకునే అవకాశం గానీ, స్వేచ్ఛ గానీ ఈ శాసన సభ మాకు కల్పించింది. ఈ శాసన సభాపతిగా దానిని మీరు పరిరక్షించాలి సార్.

(ఈ సందర్భంలో తెలంగాణాకు ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

దయచేసి వినండి సార్. నేనెవరి పేర్లు ఎత్తలేదు. మా హక్కుల్ని గుర్తు చేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Please make an appeal.

శ్రీ పి.కేశవ్‌: సార్, శాసన సభాపతిగా మీరు మా రక్షణకు రావాలి. మా ఆవేదనను నిర్ద్వంద్వంగా తేల్చి చెప్పుకునే అవకాశం మాకు ఉంది. తమరు కూడా పదే పదే అడ్డు తగిలే ప్రయత్నాన్ని మానుకోమని సవినియంగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను సార్. మా ఆవేద, మా ఆక్రోశం, మా బాధ చెప్పుకునే అవకాశం............. (మైకు కట్ చేయబడింది)

శ్రీ కె. జానారెడ్డి (పంచాయితీరాజ్ శాఖా మంత్రి): అధ్యక్షా, సభలో గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 8 కోట్ల మంది ప్రజల అభిప్రాయాలను, వారి సంక్షేమాన్ని, లేక వారిని దృష్టిలో ఉంచుకుని సభ్యులు సభలో మాట్లాడాల్సిన అవసరం ఉందనే విషయం వాస్తవం. సభలో నియమ, నిబంధనలున్నాయి. పరుష పదాలను ఉపయోగించరాదని గానీ, లేక ఇతరత్రా పద్ధతులెన్నో ఉన్నాయి. స్పీకర్‌గా మీకున్నటువంటి సర్వాధికారాలు ఉపయోగించి ఏది సబబు, ఏది సబబు కాదనే విషయాన్ని సభకు తెలియజేస్తూ మాట్లాడించాల్సిన అవసరముంది. ఇదే సందర్భంలో నేను ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఒకవేళ ఈ విభజనకు ఎవరు కారణమనేది చెప్పదల్చుకుంటే ఇక్కడున్నటువంటి సభ్యులు అనేకమంది కారణమని చెప్పాల్సిన పరిస్థితి వస్తుంది. ఒకవేళ అటువంటి పరిస్థితిని లేవనెత్తితే అది మళ్లీ ఒక గందరగోళం సృష్టించడానికి, ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడానికి, అభియోగాలు మోపుకోవడానికి పనికొస్తుంది. ఏదైతే మనమందరం చర్చ జరుపుకోవాలని అవగాహనకొచ్చామో, దానికి అభ్యంతరకరమౌతుంది, ఇబ్బందికరమౌతుంది. అందుకని, ఇక్కడ సోనియా గాంధీ గారి పేరు ప్రస్తావనకు తెచ్చిన విషయం ఏదైతే వుందో, దాని విషయమై సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ మాటల్ని విత్‌డ్రా చేసుకోండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: అది రికార్డుల్లోకి వెళ్లదని ఇందాకే రూలింగ్ ఇవ్వడం జరిగింది.

శ్రీ కె. జానారెడ్డి: లేదంటే ఉదయం స్పీకరు గారిచ్చిన రూలింగ్‌ని దృష్టిలో ఉంచుకుని, వెంటనే ఆ విధమైన రూలింగ్ ఇచ్చి సభని సజావుగా జరపడానికి ప్రయత్నించాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అనవసరంగా ఆవేశకావేశాలకు పోయే పరిస్థితి వద్దు. అందుచేత, మీరే (తెలుగుదేశం పార్టీ) కారణమని ఇక్కడ (అధికార పక్ష సభ్యులు) చెబుతున్నారు. దీనికి మీరు అంగీకరిస్తారా? ఈ పద్ధతి మంచిది కాదని చెబుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: పల్లె రఘునాథరెడ్డి గారూ..

శ్రీ పి. కేశవ్: సార్, సోనియా గాంధీ గారి పేరు రికార్డుల్లో ఉండి తీరాల్సిందే. భావితరాలకు తెలియాలి. ఎవరు ఈ రాష్ట్ర విభజన ప్రక్రియకు ఆలోచన చేశారన్నది భావి తరాల వారికి తెలియాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కేవశ్ గారూ.. ప్లీజ్ కోపరేట్. అశోక్ గజపతిరాజు గారూ.. I gave you mike.

(తె.దే.పా. సభ్యులు శ్రీ పి. కేశవ్‌చే అంతరాయం)

Repeatedly, you are doing the same thing. Please resume your seat. Ashok Gajapathi Raju Garu…

శ్రీ ఎం.రామలింగారెడ్డిః ఈ మంత్రులందరూ ### •

MR.DEPUTY SPEAKER: You are deviating from the serious discussion.

SRI. P. ASHOK GAJAPATHI RAJU: Sir, I want to bring to your notice certain things. Basically there is a Freedom of Speech in this august House. The restrictions are to be used in the positive sense. It should not be derogatory or personal. In an official capacity, everybody works and their works have an implication. Now, if those implications are also not to be discussed here, then they reflect on the Freedom of Speech in this august House. If there is any freedom in this august House, it is freedom of Speech. The Member has to personally satisfy himself that what he is speaking is true. If he knows that what he is speaking is untrue, he is not expected to speak the truth. This is the responsibility of all the individual members. The instrument of this House should not be used as a Censor board. If an iota of doubt goes into the people's mind that this House has degenerated into a censor board confidence in this House is lost and purpose for democracy is lost.. So it is the Chair's responsibility and the responsibility of all the Members in this House- whether we like the thing or not- to restrict ourselves and avoid derogatory words.

MR.DEPUTY SPEAKER: No derogatory… That is what I have been telling. Palle Reghunadha Reddy garu….

శ్రీ పి.కేశవ్ః సోనియా గాంధీ గారు తీసుకున్న నిర్ణయం భావితరాల వారికి తెలియాలి. It cannot be expunged from the records of the House. It is part of the record, it cannot be expunged. (Without mike)

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఈ శాసన సభలో ..

MR.DEPUTY SPEAKER: Keshav Garu, Please co-operate. Palle Raghunadha Reddy garu…

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఈ శాసన సభలో ఉండే వాళ్ల గురించి మాత్రమే మాట్లాడాలంటే 294 మంది సభ్యుల గురించే మాట్లాడాలి. ప్రజల గురించి మాట్లాడకూడదనే అభిప్రాయం కరెక్టు కాదు. అధ్యక్షా, నేను ఏదీ కూడా అవాస్తవం మాట్లాడలేదు. అన్‌పార్లమెంటరీ ల్యాంగ్వేజీ అంతకన్నా వాడలేదు.

MR.DEPUTY SPEAKER: One second.. Let me make an appeal. ఇప్పటికే అశోక్ గజపతి రాజు గారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. సభలో లేని వారి గురించి మాట్లాడకూడదు. అలాగే, సభలో ఉన్న వాళ్ల గురించే మాట్లాడాలనే దాని కంటే కూడా.. లేని వాళ్ల గురించి మాట్లాడేటప్పుడు కూడా డెరొగేటరీ కామెంట్స్ లేకుండా, వేరే రకంగా మాట్లాడటానికి ఇబ్బంది లేదని చాలా స్పష్టంగా చెప్పారు. ప్లీజ్ క్యారీ ఆన్ రఘునాథ రెడ్డి గారూ...

• Expunged as ordered by the Chair

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః రాష్ట్ర విభజన గురించి సభలో మాట్లాడుతూ, అసలు రాష్ట్ర విభజనకు కారకులైన వారి గురించి మాట్లాడకపోతే ప్రజల్లోకి ఏ సంకేతం పోతుంది? ౘౘ • **రాష్ట్ర విభజనకు కారణమని తెలంగాణాలో సంబరాలు చేసిన మాట వాస్తవం కాదేమో గౌరవ జానారెడ్డి గారిని అడగండి. ఈ రాష్ట్ర విభజనకు ౘౘకారణమని చెప్పి, ఎలక్ట్రానిక్ మీడియాలోనూ, ప్రింట్ మీడియాలోనూ ఈ మంత్రులు గానీ, శాసన సభ్యులు గానీ మాట్లాడిన మాటలు వాస్తవం కాదా? వాస్తవాలు మాట్లాడుతుంటే ఎందుకు ఉలిక్కిపడతారు?**

(ఈ సందర్భంలో మంత్రివర్యులు శ్రీ కె. జానారెడ్డి గారు మాట్లాడేందుకు తమ స్థానం వద్ద నిలబడ్డారు)

MR.DEPUTY SPEAKER: You are asking Telangana Ministers to make a comment. Yes, Jana Reddy garu….

శ్రీ కె. జానారెడ్డిః చిన్న విజ్ఞప్తిని గమనించాలి అధ్యక్షా. మా పార్టీ ౘౘఅధ్యక్షతన సీడబ్ల్యూసీలో ఒక నిర్ణయం తీసుకుంది. దీనికి కారణం ఎవరని అంటే – చంద్రబాబు నాయుడి గారి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ఒక లేఖ వ్రాసింది. దీనికి ఎవరు కారణమని చెప్పాలి? ఇరువైపులా కారణమని చెప్పి డిబేట్ చేద్దామా? ఇది సమంజసమా? కానీ, ౘౘ అధ్యక్షతన ఉన్న సీడబ్ల్యూసీ నిర్ణయం చేసిందని చెప్పండి. ఫర్వాలేదు. కారణం ఎవరని అంటే మాత్రం మీరు (ప్రధాన ప్రతిపక్షం) కూడా కారణమని అంటారు. ఇది సమంజసమా?

(Interruptions)

MR.DEPUTY SPEAKER: Please avoid comments. గౌరవ సభాపతి గారిచ్చిన రూలింగ్‌ని దృష్టిలో పెట్టుకుని, దయచేసి మీరు బిల్లుకు సంబంధించి పరిమితమైతే బాగుంటుంది. చర్చ కూడా సజావుగా జరగడానికి అవకాశముంటుంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, మా నాయకులు, గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారు లేఖ ఇచ్చింది అన్ని ప్రాంతాల ప్రజల ప్రయోజనాలు పరిరక్షించబడాలని, సమన్యాయం చేయాలని. అంతేగానీ, ఏకపక్షంగా, నియంతృత్వ ధోరణిలో ఒక ప్రాంతానికి అన్యాయం చేయమని ఇవ్వలేదనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గొంతు కోయమని చెప్పలేదు. గౌరవ మంత్రివర్యులు జానారెడ్డి గారు సోనియాగాంధీ గారు కారణం కాదని ధైర్యంగా చెప్పగలరా? ఆ మాట చెప్పండి, నేను నా మాటలు విత్‌డ్రా చేసుకుంటాను. ఈ రాష్ట్ర విభజనకు సోనియా గాంధీ గారు కారణం కాదని గౌరవ మంత్రివర్యులను ఈ నిండు సభలో చెప్పమనండి, నేను నా మాటలు విత్‌డ్రా చేసుకుంటాను. వారిని చెప్పమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ఎస్.. జానారెడ్డి గారూ..

• Expunged as ordered by the Chair

శ్రీ కె.జానారెడ్డి : మా పార్టీ పాలసీగా తీసుకున్న నిర్ణయం అధ్యక్ష. దానికి శ్రీమతి సోనియా గాంధీ గారు అధ్యక్షులు. ఇప్పుడు ఆయనను తెలియజేయమనండి.

భారత రాజ్యాంగంలోని 3వ పరిచ్ఛేదం క్రింద గౌరవ భారత రాష్ట్రపతి నిర్దేశించిన విధంగా 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ (రెండవరోజు) (కొనసాగింపు)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : తర్వాత రాష్ట్ర విభజనకు కారణమైన రెండవ వ్యక్తులు గులాంనబీ ఆజాద్ గారు, వీరప్ప మొయిలి గారు, చిదంబరం గారు, అహ్మద్ పటేల్ గారు, షిండే గారు, దిగ్విజయ్ సింగ్ గారు. వీళ్లకు ఈ రాష్ట్రం యొక్క సరిహద్దులు తెలియవు, మన భాష తెలియదు, ఈ ప్రాంత ప్రజల ఆచార వ్యవహారాలు, సంస్కృతి అంతకంటే తెలియదు. ఈ ప్రాంతం గురించి ఏబీసీడీలు కూడా తెలియని వ్యక్తులు, ఈ రాష్ట్ర విభజనకు దారి తీయడం చాలా దురదృష్టకరం చాలా విచారకరం.

MR.DEPUTY SPEAKER: All those allegations will not go in to the records.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : ఈ విభజనకు మూడవ కారణం స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ఎక్కడ ఇరవై ఏళ్ల పాటు అధికారంలో కొనసాగుతుందో, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను దెబ్బతియ్యాలనే కుట్రతో వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 2000వ సంవత్సరంలో చిన్నారెడ్డి గారి నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ కోసం 41 మంది ఎమ్మెల్యేలను పంపిన మాట వాస్తవమా కాదా అని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను. ఆరోజున ఆయన వేసిన విష బీజమే ఈ రోజు మహావృక్షమై సీమాంధ్ర ప్రాంత ప్రజల యొక్క ప్రయోజనాలను బలిగొన్నది. ఈ ప్రాంత ప్రజల యొక్క గొంతులను కోసిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 2004వ సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకొని ఎన్నికల ఏర్పాట్లతో తెలంగాణాకు అనుకూలంగా పోవడం వలన ఈ సమైక్యాంధ్ర వినాశనానికి దారి తీసిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు మహబూబ్ నగర్‌లో తేది.06.05.2003 నాడు పాదయాత్ర చేస్తూ తాము తెలంగాణాకు వ్యతిరేకం కాదు అనుకూలమని చెప్పిన మాట ఎలక్ట్రానిక్ మీడియాలోనూ ప్రింట్ మీడియాలో వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అదే విధంగా తేది.12.02.2009 నాడు ఇదే శాసన సభలో వైఎస్ రాజశేఖరరెడ్డి గారు తెలంగాణాకు అనుకూలమని చెప్పిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అదే విధంగా తేది.09.07.2011 నాడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు ఇడుపులపాయ ప్లీనరీ సమావేశంలో తెలంగాణ సెంటిమెంటును గౌరవిస్తున్నాను, మా అక్క కొండా సురేఖ అభిప్రాయాలను గౌరవిస్తున్నానని చెప్పిన మాట పత్రికల్లో రాలేదా? వారి పేపర్లో కూడా రాలేదా? అని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

అదే విధంగా వైఎస్ విజయమ్మ గారు పరకాల ఉప ఎన్నికల్లో తేది.09.06.2012 నాడు తెలంగాణ సెంటిమెంటును గౌరవిస్తామని చెప్పిన మాట వాస్తవమా కాదా? అని అడుగుతున్నాను. వైఎస్ఆర్‌సిపి వారిది పూటకో మాట, గంటకో మాట. మాట మార్చే పార్టీ మాది కాదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. సమైక్యాంధ్రా ముసుగులో ఉన్న అసలుసిసలైన విభజనవాది వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదా అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను. ఆయన చేసే ప్రతి ఒక్క ప్రక్రియ, రాజీనామా చేయాలి ఇది ఓడించాలి అని ప్రయత్నం చేసిన మాట వాస్తవమా కాదా అదే విధంగా ఎన్‌జిఓ ఎన్నికల్లో కూడా ఒక ప్యానల్ క్రింద ఇస్తే ౫౫ * అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను. అంతేకాకుండా ఆ నాయకుడు రాష్ట్రమంతా పర్యటిస్తాడు కానీ సోనియా గాంధీ గారి దగ్గరకు పోడు అంటే దీనిని బట్టి చూస్తే ఈ వైఎస్ఆర్‌సిపి ఒక పద్ధతి ప్రకారం సమైక్యాంధ్రాకు తూట్లు పొడుస్తోందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారు. ఎవరు సమైక్యాంధ్ర కోసం పని చేస్తున్నారు? ఎవరు సమైక్యాంధ్రకు తూట్లు పొడుస్తున్నారు? ఎవరు సీమాంధ్ర ప్రాంత ప్రజల యొక్క ప్రయోజనాలను బలిగొంటూ వాళ్ల గొంతులను కోస్తున్నారనే విషయం ప్రజలందరికీ తెలుసని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ రోజున ప్రజలు మన మీద నమ్మకం ఉంచారు. గౌరవం ఉంచారు. విశ్వాసం ఉంచారు. వాళ్ల అభిప్రాయాలను వారి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత మన పైన ఉండగా, హఠాత్తుగా మైలేజీ కోసం రాజకీయ లబ్ధి కోసం, ఈ రోజు చర్చలకు అడ్డు పడి బయటకు పోయి ఇవన్నీ చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

ఇకపోతే, దేశవ్యాప్తంగా 23 క్రొత్త రాష్ట్రాలు కావాలని డిమాండ్ ఉంది. యుపిలో పూర్వాంచల్ బుందేల్‌ఖండ్, అవద్‌ప్రదేశ్, పశ్చిమాంచల్, ఈ నాలుగు ప్రాంతాలను విభజించాలని చెప్పి అప్పటి ముఖ్యమంత్రి మాయావతి 2011వ సంవత్సరంలో అసెంబ్లీలో తీర్మానం చేస్తే, దాని అతీ గతీ లేదు. దానిని పట్టించుకున్న పాపాన పోలేదు. దానిని బుట్టదాఖలు చేసింది యుపిఎ ప్రభుత్వమని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అదే విధంగా మహారాష్ట్ర – విదర్భా విడిపోవాలని గుజరాత్ నుండి సౌరాష్ట్రా, పశ్చిమబెంగాల్ నుండి గుర్కాల్యాండ్, అసామ్ నుండి బోడోల్యాండ్ కావాలని వారు ప్రయత్నం చేస్తుంటే, వాళ్ల శాసన సభలో తీర్మానాలు చేసి పంపిస్తుంటే కూడా బుట్టదాఖలు చేసి, ఇక్కడ శాసన సభలో తీర్మానం లేకుండా ఏకపక్షంగా నియంతృత్వ ధోరణితో సీమాంధ్ర ప్రజల మీద గుదిబండగా ఈ విభజన బిల్లును ప్రవేశపెట్టడాన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.

వైఎస్ఆర్‌సిపి పార్టీ వాళ్లు ఆర్టికల్–3 ప్రకారం మీరు విడగొట్టొచ్చని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసారు. ఈ ఆర్టికల్–3ని డా.బాబాసాహేబ్ అంబేద్కర్ గారు విలీనం కోసం పెట్టారు. దేశ సమగ్రతను

* Expunged as ordered by the Chair

సార్వభౌమాధికారాన్ని కాపాడటం కోసం పెట్టిన ఆర్టికల్ ఇది, ఇది ఒక గొప్ప ఆయుధం. ఈ ఆయుధాన్ని కన్‌స్ట్రక్టివ్‌గా వాడుకోవాలే గానీ డిస్ట్రక్టివ్‌గా వాడుకోకూడదు. కత్తిని చేతికిస్తే పండు కోసుకోవాలి గానీ గొంతు కోయకూడదని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, వీళ్లు ఆర్టికల్-3ని ఉపయోగించమని చెప్పినందుకు నిజంగా వీళ్ల ఉద్దేశ్యాన్ని ఖండిస్తున్నానని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉంది. సభాసాంప్రదాయాలను పాటిస్తున్నాము. ఆర్టికల్-256 దుర్వినియోగ మవుతుంది. ఆర్టికల్-3ని దుర్వినియోగం చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : ఈ రాష్ట్ర విభజన వలన భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు వస్తాయి, ఉపద్రవాలు వస్తాయని వాహనవతి నివేదిక చెబుతోంది, మాజీ లోక్‌సభ జనరల్ సెక్రటరీ విశ్వనాధ్ నివేదిక చెబుతోంది, ఎన్నో సమస్యలు ఉన్నాయి పరిష్కారించడం అసాధ్యమని అంటోని నివేదిక కూడా చెబుతోంది. 'టాస్క్‌ఫోర్స్' వారు వచ్చే నక్సల్స్ సమస్యలు వస్తాయని చెప్పారు. సిఎస్ఓ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఇన్ని అభ్యంతరాలను ప్రక్కన పెట్టి ఈ రాష్ట్ర విభజన చేయవలసిన అవసరం ఉందా అని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను. అంతేకాకుండా సువిశాల ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు కూడా రెండు రాష్ట్ర అసెంబ్లీలు ఏకగ్రీవ తీర్మానం చేయడం వల్లనే ఇది జరిగింది కాబట్టి, ఇక్కడ కూడా తీర్మానం ప్రవేశ పెట్టాలి. తీర్మానం మీద ఓటింగ్ పెట్టాలని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా ఈ బిల్లులో ఎయిమ్స్ లేవు, రీజన్స్ లేవు, ఫైనాన్స్ మెమోరాండం లేదు. ఈ బిల్లుకు తల తోక లేదని చెప్పి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అదే విధంగా ఈ రాష్ట్ర విభజనలో పార్టు-2 సెక్షన్-5 తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌కు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ అని అన్నారు. ఇది ఎంత విచిత్రమంటే, ఉమ్మడి రాజధాని అనే పదమే రాజ్యాంగంలో లేదు. దీనిని ఏ నిబంధన ప్రకారం పెడతారో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. చరిత్రలో ఎప్పుడూ కూడా విడిపోయిన రాష్ట్రాలకు కొత్త రాజధానులను ఇచ్చారు. ఇదేమి చోద్యమో, ఇదేమి విచిత్రమో గానీ కలిసి ఉన్న రాష్ట్రాన్ని విభజిస్తూ కట్టుబట్టలతో ఒదిలిపొమ్మన్నారు. విడిపోతామన్న రాష్ట్రానికి రాజధానిని కట్టబెట్టడం ఎంత అనైతికమో, ఎంత అక్రమమో ఒక్కసారి ఆలోచన చేయవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

అదే విధంగా ఈ రాజధానికి విషయమై ఎక్స్‌పర్ట్ కమిటీని వేశారు. ఈ ఎక్స్‌పర్ట్ కమిటీ శ్యాంక్టిటీ ఏమిటో అర్థం కావడం లేదు. ఈ నిపుణుల కమిటీని ప్రభుత్వం నిర్ణయిస్తుందా? కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందా? దానిని బిల్లులో పొందుపరచలేదు. ఆఫీషియల్స్ కమిటీ ఉంటుందా? మినిస్టీరియల్ కమిటీ ఉంటుందా? అది కూడా చెప్పలేదు.

ఆంధ్రప్రదేశ్ కొత్త రాష్ట్ర రాజధానికి లక్షల ఎకరాల భూమి కావాలి. అది ఏ విధంగా ఇస్తారు? ఫారెస్టు భూమినైనా ఇస్తామంటున్నారు అంటే మమ్మల్ని అడవులకు పంపిస్తారా అని అడుగుతున్నాను. అంతే కాకుండా రాజధానిని నిర్ణయించే శక్తి, సత్తా ఈ ప్రభుత్వానికి లేదా? ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు 60 సంవత్సరాలలో నాలుగవ రాజధానిని చూసుకోవలసిన పరిస్థితి వస్తున్నది. 1952 సంవత్సరంలో మొదట మద్రాసు నగరం రాజధానిగా ఉండేది. 1953 సంవత్సరంలో కర్నూలు రాజధానిగా ఏర్పాటైంది. 1956 సంవత్సరం నుంచి హైదరాబాదు రాజధానిగా చేశారు. ఇప్పుడేమో మెజారిటీ సభ్యులున్న సీమాంధ్ర ప్రాంతానికి ఇంకొక రాజధానిని చూసుకోమంటున్నారు. మేం ఏం పాపం చేశాము? గతంలో రాముణ్ణి అడవులకు పంపిన పద్ధతిలో మమ్మల్ని అడవులకు పంపిస్తారా అని అడుగుతున్నాను.

హైదరాబాదు నగరం 17 లక్షల 55 ఎకరాలలో ఉన్నది. హైదరాబాదు నగరాన్ని మా నాయకుడు చంద్రబాబునాయుడు గారు పారిశ్రామికంగా, అద్భుతంగా గొప్ప నగరంగా తీర్చిదిద్దారు. హైదరాబాదు ఉన్నంత కాలం చంద్రబాబునాయుడు గారి పేరు చిరకాలం నిలిచి ఉంటుందని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఏ ఒక్క చిన్న పిల్లవాడిని అడిగినా హైదరాబాదు అంటే చంద్రబాబునాయుడు గారు గుర్తుకొస్తారని చెబుతారు. అటువంటి హైదరాబాదు నగరాన్ని ఈరోజున సీమాంధ్ర ప్రాంతానికి సంబంధం లేదంటూ పంపించడమంటే తల లేకుండా కేవలం మొండాన్ని మాత్రమే అవశేషాంధ్రప్రదేశ్‌కి ఇవ్వడమేనని తెలియజేస్తున్నాను. ఉమ్మడి రాజధాని ఏర్పాటుకు కావలసిన నిధులు, స్థలం, భవనాల నిర్మాణానికి సంబంధించిన వ్యయాన్ని ఎవరు భరిస్తారు? అదే విధంగా గతంలో జార్ఖండ్ రాజధాని రాంచీలో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.15,000 కోట్లు ఇస్తామన్నారు కానీ ఇప్పటివరకు రూ.500 కోట్లు కూడా ఇవ్వలేదు. అందువల్ల యూపీఏ ప్రభుత్వం చెబుతున్న మాటలు నమ్మశక్యమైనవి కావని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

దేశంలో ఎక్కడా లేని విధంగా రెండు రాష్ట్రాలకు ఉమ్మడి గవర్నర్, ఉమ్మడి హైకోర్టు పెడుతున్నారు. ఇక్కడ సీమాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణలను కాపాడవలసిన బాధ్యత గరవ్నర్ గారిదే. బిల్లులో ప్రస్తావించిన ఇంకొక అంశమేమిటంటే తెలంగాణ కేంద్ర మంత్రి మండలి సూచనల ప్రకారం గవర్నర్ పరిపాలన చేయాలని ఉన్నది. ఇప్పటికే సీమాంధ్ర ప్రాంత ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకున్నారు. వారి ధన, మాన, ప్రాణాలు కాపాడటానికి ఈ బిల్లులో సీమాంధ్ర ప్రాంత కేబినెట్‌లో కూడా నిర్ణయం తీసుకొనేలా బిల్లులో మార్పు చేయాలి. సెక్షన్-7ని మార్చవలసిన అవరం ఎంతైనా ఉన్నదని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ బిల్లులో ఉమ్మడి రాజధానిలో నివసించే సీమాంధ్రుల భద్రతకు సంబంధించిన ప్రస్తావన లేదు. దాని కోసం ప్రత్యేకమైన చట్టం చేసి 35 లక్షల మంది సీమాంధ్రులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కల్పించే బాధ్యత గవర్నర్ గారిదేనని తెలియజేస్తున్నాను.

అదే విధంగా పోలీస్ కమీషనర్ నియామకాలు, బదిలీ వ్యవహారాలు గవర్నర్ గారి ఆధీనంలో ఉంటుందా లేదంటే తెలంగాణ ప్రభుత్వం ఆధీనంలో ఉంటుందా? హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ దాటిన తరవాత ప్రజాప్రతినిధులకు, అధికారులకు రక్షణ ఏ విధంగా ఇస్తారు? ఈ మధ్య కాలంలోనే ఎన్.జి.ఓ.ల మీద జరిగిన దాడి ఇప్పటికి కూడా అందరి హృదయంలో ఉన్నది కాబట్టి వారికి రక్షణ ఎలా కల్పిస్తారనేది చెప్పాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికున్నది. అదే విధంగా రాజధానిని నిర్మించే విషయంలో ఏ విధమైన ప్రత్యేక వసతులు, ఎంత బడ్జెట్ ఇస్తారనేది కూడా బిల్లులో పొందుపర్చలేదు.

అదే విధంగా హైదరాబాదు ఆదాయం రూ.72,000కోట్లు. రాయలసీమ ఆదాయంకంటే కూడా రూ.18,000 కోట్లు అధికంగా ఉన్నది. హైదరాబాదు ఆదాయంపై అందరికీ హక్కు ఉన్నది. 2/3 వంతు ఆదాయాన్ని సీమాంధ్ర ప్రాంత ప్రజలకు కూడా కేటాయించాలి. హైదరాబాదు ఆదాయాన్ని ఇరుప్రాంతాలకు పంపిణీ చేయకపోతే వారి జీతభత్యాలు, పెన్షన్‌లు, సంక్షేమ కార్యక్రమాలు ఉండవు కాబట్టి హైదరాబాదు ఆదాయాన్ని సీమాంధ్ర ప్రాంత ప్రజలకు కూడా పంపిణీ చేసే విధంగా బిల్లులో పొందుపర్చాలి.

అదే విధంగా హైదరాబాదులోని ఉద్యోగావకాశాలు సీమాంధ్ర ప్రాంత నిరుద్యోగులను కలచివేసే సంఘటన. హైదరాబాదులో 9 యూనివర్సిటీలు, 28 రక్షణశాఖ వ్యవస్థలు, 57 సెజ్‌లు, 60 పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌లు, 72 కెమికల్ ఇండస్ట్రీలు, 24 ఇండస్ట్రీలు, 1353 ప్రింటింగ్ ప్రెస్‌లు, 1351 లైబ్రరీలు, 14 ఫైర్ స్టేషన్‌లు, అదే విధంగా నల్సార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, అగ్రికల్చర్ యూనివర్సిటీ, జే.ఎన్.టి.యు తెలంగాణలో ఉన్నందున లక్షలాది ఉద్యోగాలు ఇక్కడే ఉన్నందున సీమాంధ్ర ప్రాంత ప్రజలకు కూడా వాళ్ల కోటా ఇవ్వాల్సిన అవసరం ఉన్నందున బిల్లులో ఈ రకంగా పొందుపర్చాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా హైదరాబాదులో ఉపాధికల్పన, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్, మైక్రోసాఫ్ట్, డెల్, నోకియా, ఇన్ఫోసిస్, ఒరాకిల్, టి.సి.ఎస్. వంటి కంపెనీలు ఉన్నందున రాష్ట్ర విభజన జరిగితే ఉద్యోగావకాశాలు పోతాయని సీమాంధ్ర నిరుద్యోగ యువత చాలా బాధ పడుతున్నారు కాబట్టి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. మేం ఈ విభజనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. ఆస్తులు, అప్పుల పంపకాల విధానం మాత్రం నిర్దిష్టంగా లేదు. హైదరాబాదులోని ఆస్తుల అమ్మకాలకు బుక్‌వ్యాల్యూ ఇస్తున్నారు. దాని ప్రకారం పోతే ఒక ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది కాబట్టి బుక్ వ్యాల్యూ ప్రకారం కాకుండా హైదరాబాదులో ఉండే ఆస్తులను మదింపు చేసి అందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాను.

ఈ విభజన సీమాంధ్ర ప్రాంత ప్రజలకు విద్య, ఉద్యోగం, పరిశ్రమలలో అన్యాయం జరుగుతున్నది కాబట్టి ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈ ప్రభుత్వం చెవులుండి కూడా వినలేని చెవిటి ప్రభుత్వం, కనులుండి కూడా చూడలేని గుడ్డి ప్రభుత్వం. ఇన్ని వాస్తవాలు ఖచ్చితంగా

కనబడుతున్నా ఏకపక్షంగా మా మీద బిల్లు రుద్దడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. అదే విధంగా కోట్లాది మంది ప్రజలు తాగునీరు, సాగునీరు, ఉద్యోగావకాశాలు, ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది. ప్రజలు చాలా ఇబ్బందుల్లో, కష్టాల్లో ఉన్నారు. ప్రజలు మనమీద నమ్మకం, విశ్వాసం ఉంచారు. ఆ ప్రయోజనాలను కాపాడవలసిన నైతిక బాధ్యత మనమీద ఉన్నది కాబట్టి సీమాంధ్ర ప్రాంతానికి చెందిన అన్ని పార్టీల సభ్యులు పార్టీలకు అతీతంగా, కులాలకు, వర్గాలకు, విచక్షణకు అతీతంగా ఒకే తాటి మీద, ఒకే బాట మీద, ఒకే మాట మీద ఒకే లక్ష్యంతో జెండాలను పక్కకుపెట్టి ఒకే అజెండా సమైక్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఈ బిల్లును వ్యతిరేకించి తిప్పికొట్టాలని కోరుతూ ఈ బిల్లుపై చర్చ పూర్తి అయిన తర్వాత కూడా రాష్ట్రపతి గారి ఎదురుగా అందరం కలిసి సీమాంధ్ర ప్రజల ప్రయోజనాలను పరిరక్షించాలని కోరదామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: గండ్ర వెంకట రమణారెడ్డి గారూ.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సంబంధించిన ముసాయిదా బిల్లుపైన చర్చకు నాకు అనుమతిచ్చినందుకు ముందుగా మీకు, మా పార్టీ తరఫున అవకాశమిచ్చిన మా సభా నాయకుడైన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇదొక చారిత్రాత్మకమైన సందర్భమని తెలియజేస్తున్నాను. మనం చర్చించుకునే తెలంగాణ రాష్ట్ర బిల్లు అధునాతన సమాజంలో ప్రపంచంలో ఏదో ఒక మూల ప్రజలు తమ స్వేచ్ఛ కోసం, స్వయంపాలన కోసం, హక్కుల కోసం ఎలాంటి హింసలకు తావివ్వకుండా పోరాటం చేస్తూనే ఉన్నారు. 56 సంవత్సరాల నుంచి తెలంగాణ ప్రజలు తమ అస్తిత్వం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని పోరాటం చేస్తున్న సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన వర్గం ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల సభ్యులతో సంప్రదింపులు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలనే ప్రయత్నంలో భాగంగానే 2013 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ ముసాయిదా బిల్లు వచ్చిందని నేను తెలియజేస్తున్నాను.

సా.4.00

ఈరోజు ప్రజాస్వామ్యమంటే సంఖ్య అని, ప్రజాస్వామ్యమంటే ఆర్థిక బలమని, ప్రజాస్వామ్యమంటే ఏదైనా చెయొచ్చనే భావనను ఈ రాష్ట్ర శాసనసభలో కొంతమంది సభ్యులు వ్యక్తం చేసినా ఇంతకు ముందే నా మిత్రుడు మహాభారతంలోని విషయాలను సభలో మాట్లాడటం జరిగింది. తప్పకుండా ఇది మహాభారతానికి అనువదించేటటువంటి విషయమని తెలియజేస్తున్నాను. ఆనాడు పాండవులు వారి న్యాయబద్ధమైనటువంటి హక్కుల గురించి ఐదు గ్రామాలైనా మాకివ్వమని అడిగితే, అధికారముందని, సంఖ్యాబలముందని, అన్ని పక్షాల ప్రజలు మా పక్షానే ఉన్నారనుకుని అడిగిన విషయాన్ని పెడచెవిన పెడితే మహాభారత యుద్ధం ఏ విధంగా జరిగిందో అదే విధంగా ఈనాడు రాష్ట్ర విభజన కొరకు చేస్తున్న పోరాటం కూడా అందులో భాగమనే విషయాన్ని నేను ఎంతో సంతోషంతో

సభాముఖంగా తెలియపరుస్తున్నాను. కానీ సభలో లేనటువంటి యు.పి.ఏ. ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారిని గురించి సభలో పదే పదే కొంత మంది సభ్యులు ఉచ్చరించడం బాధాకరం. ఈ రోజున సభలో ఉన్నటువంటి మా సోదరులు శ్రీ ఇ.దయాకర్ రావు గారు మరియు పెద్దలు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు గారు ముందు ప్రతిపక్షం వైపు వరుసలోనే కూర్చున్నారు. నేను ఈరోజున వారిని సూటిగా ఒక మాట అడుగుతున్నాను. తెలుగు దేశం పార్టీకి నిజంగా ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే 2008వ సంవత్సరంలో ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు దసరా పండుగ రోజున మూడున్నర గంటల పాటు సుదీర్ఘ ఉపన్యాసమిచ్చి ఈ రాష్ట్రాన్ని ఎందుకు విభజించాలనేటటువంటి మాటను చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకోవల్సిందిగా నేను వారిని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వానికి ఆరోజున వారి పార్టీ నిర్ణయం తెలియజేసినందునే 2009వ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, 2004వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీతో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పొత్తు పెట్టుకుని తిరిగి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన విషయాన్ని కూడా గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన అంశంలో ఆరోజు కాంగ్రెస్ పార్టీ, టి.ఆర్.ఎస్. ఇరు పార్టీలు ఒకే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలమని చెప్పిన కారణంగానే ఆనాడు పార్టీ నిర్ణయం తీసుకుని ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ అంశాన్ని ప్రజల ముందు పెట్టిన విషయం వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. ఈరోజున తెలుగు దేశం పార్టీ నాయకులు మా పార్టీ నాయకురాలి గురించి, 'ఎవరినో ప్రధాన మంత్రిని చేయడానికిగాను' తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నిర్ణయాన్ని తీసుకున్న విషయం గురించి సభలో మాట్లాడటమనేది సమంజసంగా లేదు. తెలుగు దేశం పార్టీ 2008వ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎన్నికలు నాలుగు, నాలుగున్నర నెలల సమయం మాత్రమే ఉన్నటువంటి సందర్భంలో మీ పార్టీ తీసుకున్న నిర్ణయం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయమేనా అని కూడా నేను సూటిగా వారిని ప్రశ్నిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీకి ఏనాడు ఎన్నికల మీద నమ్మకం లేదు. ప్రజల యొక్క ఆకాంక్షకు అనుగుణంగా నడుచుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుని ఈనాడు యు.పి.ఏ. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన నిర్ణయాన్ని తీసుకున్నదనే విషయాన్ని ఈ సందర్భంగా నేను సభా ముఖంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, తెలుగు దేశం పార్టీకి ఎన్నికలు, ఓట్లు, ఆ పార్టీకి అధికారం రావాలనే తపన తప్ప ప్రజల యొక్క ఆకాంక్ష వారికి ఏనాడు గుర్తుకు రాదు. అందుకే వారు ప్రభుత్వం పైన దుమ్మెత్తిపోస్తున్నారు. ఈరోజున తెలుగుదేశం పార్టీ మాట్లాడుతున్న మాటలను, వారి పద్ధతిని చూస్తుంటే కేవలం కాంగ్రెస్ పార్టీ ఒక్కటే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన విషయంలో ఏదో తప్పు చేసినట్టుగా, ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా ఏదో నిర్ణయం తీసుకున్నట్టుగా మాట్లాడటం ఒక దురదృష్టకరమైన సంఘటనగా నేను పరిగణిస్తున్నాను. ఎందుకంటే మా పార్టీకి సంబంధించిన కొంత మంది పెద్దలు కూడా సభలో మాట్లాడుతూ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమనే

విధంగా చెప్పడం జరిగింది. నేను వారిని కూడా సూటిగా అడుగుతున్నదేమిటంటే ఏ విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నిర్ణయం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమో కూడా సభకు తెలియజేయాల్సిన అవసరముంది. కానీ, తీసుకున్న నిర్ణయం పూర్తిగా రాజ్యాంగానికి లోబడి తీసుకున్నటువంటి నిర్ణయమేనని నేను తెలియజేస్తున్నాను. భారత దేశంలో ఎన్నో కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అలా ఏర్పడిన కొత్త రాష్ట్రాల్లో పదహేనవ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం, భారత దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకుని ఆ నిర్ణయానికి అనుగుణంగానే యు.పి.ఏ. ప్రభుత్వం ముందుకు సాగుతుందనే విషయం అందులో భాగంగానే విభజన ముసాయిదా బిల్లు రాష్ట్ర చట్ట సభల ముందుకు గౌరవ సభ్యుల అభిప్రాయం నిమిత్తమే వచ్చిందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా కొంత ఉపోద్ఘాతం సభకు చెప్పాల్సిన అవసరముంది. ఈనాటి తెలంగాణ ప్రాంత వెనుకబాటుతనం గురించి, కొత్తగా ఏర్పడే తెలంగాణ రాష్ట్రం గురించి ఈనాడు ప్రతిపక్ష నాయకుడిగా, ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించినటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆనాడు వారి పార్టీ శాసనసభ్యుడు మరియు మా జిల్లా వాసి అయినటువంటి శ్రీ దాస్యం ప్రణయ భాస్కర్ తెలంగాణ వెనుకబాటు తనం గురించి, తెలంగాణ ప్రాంతం గురించి సభలో మాట్లాడినటువంటి సందర్భంలో తెలంగాణ గురించి గానీ, తెలంగాణ వెనుకబాటుతనం గురించి గానీ మాట్లాడటానికి వీలులేదనే మాటను మాట్లాడటం నిజం కాదా అని నేను అడుగుతున్నాను. తెలంగాణ గురించి ప్రస్తావించలేనటువంటి పరిస్థితిని ఈనాడు తెలుగుదేశం పార్టీ ఎదుర్కొంటోంది. తెలంగాణ అంటూ ప్రత్యేకంగా ప్రస్తావించకూడదని, వెనుకబడిన ప్రాంతంగా మాట్లాడాలనే ఆదేశాన్ని ఆనాడు వారి పార్టీ శాసనసభ్యుడికి సూచించిన విషయం వాస్తవం కాదా అని కూడా అడుగుతున్నాను. కాబట్టి తెలంగాణ విషయంలో గతంలో ఎవరు పాలించినా, ఎవరు పాలన చేసినా తెలంగాణలో ఉండే నాయకత్వాన్ని..............

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: మా పార్టీ సభ్యులు శ్రీమతి సోనియా గాంధీ పేరును ప్రస్తావించడం తప్పని మీరంటున్నారు

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి: శ్రీమతి సోనియా గాంధీ గారు సభలో ఉన్నారా? లేరు కదా! సభలో ఉన్నటువంటి ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పేరును నేను ప్రస్తావిస్తున్నాను. నేను ప్రసంగిస్తున్నప్పుడు ప్రతిపక్ష పార్టీ సభ్యులు అభ్యంతరం చెప్పడం తగదు. మీరు వారికి అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడమని చెప్పండి అధ్యక్షా.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సర్వశ్రీ ఎ.రేవంత్ రెడ్డి, ఇ.దయాకర్ రావు, యం.కిషన్ రెడ్డి తదితరులు వారి స్థానాల్లో నిల్చొని సభలో ఉన్న వారి గురించి అసత్యాలు కూడదనే విషయాన్ని పోడియం ముందుకు వచ్చి చెప్పారు)

(సభకు అంతరాయం)

యు.పి.ఏ. ప్రభుత్వం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నిర్ణయం గురించి ప్రతిపక్షాలు మాట్లాడుతూ, ఏదో ఆవేశంతో తీసుకున్న నిర్ణయమని, సీమాంధ్ర ప్రాంత ప్రజల మీద వ్యతిరేకతతో, కక్ష కట్టి తీసుకున్న నిర్ణయమనే మాటలను మాట్లాడటం సమంజసంగా లేదు. వారు మాట్లాడే మాటల్లో ఏ మాత్రం వాస్తవం లేదనే విషయాన్ని తెలియజెప్పడానికి చేసే ప్రయత్నంలో భాగంగానే నేను కొన్ని అంశాలను ప్రస్తావిస్తున్నాను. గతంలో పాలించినటువంటి పాలకులు తీసుకున్న నిర్ణయాల వల్ల, వివక్షత వల్ల తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడిపోయింది. తద్వారా తెలంగాణ ప్రాంతానికి న్యాయం జరగదనే విషయాన్ని గుర్తించి తెలంగాణ ప్రాంతానికి చెందిన 41 మంది శాసనసభ్యులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన మాట వాస్తవం. తెలంగాణ ప్రాంతానికి చెందిన ఆనాటి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు, ఈనాడు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు కూడా ఆనాటి పాలనలో తెలంగాణకు అన్యాయం జరిగిందనే విషయాన్ని గుర్తించి ఆ పార్టీకి రాజీనామ చేసి తదుపరి కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సమితి'ని స్థాపించి తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలనే ప్రయత్నం చేసిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. కాబట్టి ఈరోజున గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకోవాల్సిన అవసరం లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో ప్రతిపక్షపార్టీలకు మాట్లాడే అవకాశం లేదనే విషయాన్ని కూడా నేను ప్రస్తావిస్తున్నాను.

శ్రీ ఇ.దయాకర్ రావు (పాలకుర్తి): స్పీకర్ సార్, మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి. ఈ సందర్భంగా మేం మాట్లాడాల్సిన అవసరముంది. దయచేసి మాట్లాడే అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయాకర్ రావు గారు మీకు అవకాశం ఇస్తున్నాను. మాట్లాడండి.

శ్రీ ఇ.దయాకర్ రావు: సార్, ప్రభుత్వ చీఫ్ విప్ గారు బాగా ●●● * స్పష్టంగా చెబుతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయాకర్ రావు గారు ●●● అనే పదాన్ని సభలో ప్రస్తావించకూడదు. "సత్య దూరం" అనే పదాన్ని వాడాలి.

శ్రీ ఇ.దయాకర్ రావు: సరే సార్, తెలుగుదేశం పార్టీ కేంద్రానికి లేఖ ఇవ్వడం మూలానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం తీసుకున్నదనే విషయాన్ని బయట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు. ఇప్పుడాయనే రెండు విధాలుగా మాట్లాడుతున్నారు. ఒక విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుచేసుకోవాలనే విషయాన్ని చెబుతున్నాను. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన

---

* Expunged as ordered by the Chair

ఉద్యమానికి తెరతీసింది మీరు (కాంగ్రెస్) కాదా? ఆనాడు ప్రతిపక్షనేతగా ఉన్న డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు కాదా అని నేను అడుగుతున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి: అధ్యక్షా.............

శ్రీ ఇ.దయాకర్ రావు: అయ్యా, ఇందాక మీరు చెప్పింది నేను విన్నాను. ఇప్పుడు నేను చెప్పేది మీరు వినండి. నాకు మాట్లాడే అవకాశాన్ని గౌరవ ఉప సభాపతి గారిచ్చారు. మాట్లాడుతున్నాను. మాట్లాడనీయండి. అంతరాయం ఎందుకు కల్పిస్తున్నారు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారే ఉద్యమానికి ఊతం ఇచ్చారు. అధికారంలోకి వస్తే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు జరుగుతుందనే విషయాన్ని మీ పార్టీనే ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి, చివరకు అధికారంలోకి వచ్చారు. తరువాత కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఇరు పార్టీలు ॥॥ •

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన సభ్యులు సర్వశ్రీ టి.హరీష్ రావు, గంప గోవర్ధన్, జోగు రామన్న తదితరులు వారి స్థానాల్లో నిల్చొని అభ్యంతరం వ్యక్తం చేస్తూ శ్రీ ఇ. దయాకర్ రావు గారి ప్రసంగానికి అడ్డు చెప్పారు)

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా.............

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: హరీష్ రావు గారు దయచేసి కూర్చోండి.

శ్రీ ఇ.దయాకర్ రావు: హరీష్ రావు గారు మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. మీ పార్టీ కాంగ్రెస్ పార్టీ రెండు పార్టీలు కుమ్మక్కైనాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయాకర్ రావు గారు మీరు సభలో రెచ్చగొట్టే ప్రసంగం చేయకండి.

(అంతరాయం)

శ్రీ ఇ.దయాకర్ రావు: నేను రెచ్చగొట్టే ప్రసంగం చేయడం లేదు. వాస్తవాలే చెబుతున్నాను. నేను చెప్పే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులు వినాల్సి ఉంది. తదుపరి వాస్తవాలను గుర్తించండి. ఇరు పార్టీలు ఎన్నికల సమయంలో కలిసి తెలంగాణ ప్రాంతంలో తిరిగి అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తామని ప్రజలను మభ్యపెట్టారు. తొమ్మిదిన్నర సంవత్సరాల క్రితం డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నాయకుడు ఇద్దరు కలిసి తెలంగాణ ప్రాంత ప్రజలను మభ్యపెట్టి, ప్రజలను మోసగించింది నిజం కాదా? ఇద్దరు కలిసి చేసిన కుట్రకు తెలంగాణ ప్రాంతానికి చెందిన వెయ్యి మంది విద్యార్థి యువత మరణానికి మీరు కారణం కాదా?

• Expunged as ordered by the Chair

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కారణం కాదా? పది సంవత్సరాల కాలం అయింది. ఇప్పటి వరకు ప్రజలను మభ్యపెడుతున్న ఇద్దరూ ౘౘ •

(ఆ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీ టి. హరీష్ రావు వారి స్థానంలో నిల్చొని ప్రసంగించసాగారు)

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా, అన్యాయం. మాకు అవకాశం ఇవ్వాలి. సభలో లేని మా పార్టీ నాయకుడి గురించి వారు ప్రస్తావిస్తున్నారు.

(సభకు అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్ రావు: తెలుగుదేశం పార్టీ ఈనాటికి కూడా చాలా స్పష్టంగా ఉంది. లేఖ ఇచ్చిన మాట వాస్తవమే.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: సభలో రెచ్చగొట్టే విధంగా మాట్లాడకూడదు దయాకర్ రావు గారు. You get your turn. Please sit down. It is unparliamentary.

శ్రీ ఇ.దయాకర్ రావు: అధ్యక్షా, మీరు వినాలి. నేను వాస్తవం మాట్లాడుతున్నాను.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు వారి స్థానాల్లో నుంచి బయలుదేరి పోడియం వద్దకు వచ్చేందుకు ప్రయత్నించారు)

MR. DEPUTY SPEAKER: Please sit down. Please sit down first. Please resume your seats. హరీష్ రావు గారు దయచేసి కూర్చోండి.

సా.4.10

మీరు ఇద్దరు ౘౘ

(ఈ దశలో టీఆర్ఎస్ సభ్యులు శ్రీ హరీష్ రావు నిలబడి అభ్యంతరం వ్యక్తం చేశారు)

MR. DEPUTY SPEAKER: Please sit down. Please sit down.

(At that juncture the Hon'ble Members belonging to TRS entered the Well of the House.)

సభను సజావుగా నడపడం కోసం మీకు అవకాశం ఇచ్చాం కానీ, మీరు మరింత రెచ్చగొట్టేవిధంగా మాట్లాడతారని మీకు మైకు ఇవ్వలేదు. Please sit down. Please take your seats. All of you

• Expunged as ordered by the Chair

please sit down. Please go back to your seats. Please go back to your seats. సభను సజావుగా మీరు సలహా చెప్పగలిగితే చెప్పండి, Dayakar Rao garu, please make an appeal and take your seat. హరీష్‌రావు గారు దయచేసి మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.

(At that juncture the Hon'ble Members of TRS went back to their seats. నీవే (శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావుని ఉద్దేశించి) ౹౹• మాటలు మాట్లాడుతున్నావు అని టీఆర్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.)

MR. DEPUTY SPEAKER: Please address the Chair, Dayakar Rao garu. Please make an appeal to the House and sit down.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : నేను మీ ద్వారా ఒక్కటే చెప్పదలచుకున్నాను, నా మీద ఆరోపణలు చేశారు, మా నాయకుని మీద ఆరోపణలు చేశారు, నేను వివరణ ఇచ్చుకోవాలి.

(ఈ దశలో టీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

నేను ఒకటే చెపుతున్నా .. ఆ నాడు వేల మంది విద్యార్థులు చనిపోతుంటే మా నాయకుడు తెలంగాణా ఇవ్వాలని లెటర్ ఇచ్చారు. అది ఇచ్చేప్పుడు కూడా సమన్యాయం చేయాలని ఇచ్చారు, దాన్ని రెండు కళ్ల విధానమని, ఒకరు కొబ్బరికాయ అని, ఒకరు ఇది అది అని చిత్రీకరిస్తున్నారు. తెలంగాణా ఇవ్వవలసిందేనని, ఆంధ్ర ప్రాంతానికీ న్యాయం చేయవలసిందేనని ఆ రోజు మా నాయకుడు లెటర్ ఇచ్చారు, దాని మీదే మాట్లాడుతున్నారు. నేను టీఆర్ఎస్ పార్టీ వాళ్లను కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు పొద్దున లేస్తే తెలుగుదేశం పార్టీని తిట్టే ప్రయత్నం చేసి రాజకీయ లబ్ధిని పొందాలనే ప్రయత్నం చేస్తున్నారే తప్ప మీకు తెలంగాణా రావాలనే చిత్తశుద్ధి కనపడుట లేదు. మా నాయకుడు ఇప్పటికి కూడా ఆ విషయంలో వెనుకకు పోలేదు. కాంగ్రెస్ పార్టీ వారికి మాట్లాడటానికి ౹౹ మీకు ౹౹ మరలా ఇప్పుడు నాటకమాడుతున్నారు. మీ ముఖ్యమంత్రి గారు ఏం మాట్లాడుతున్నారు, "తెలంగాణా ఎట్లొస్తదో సూస్తాం" అంటున్నాడు, మీ ముఖ్యమంత్రిని, మీ మంత్రులను అడగండి ఏ మాట్లాడుతున్నారో.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ ఛీఫ్ విప్ శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి మరికొంతమంది సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు)

MR. DEPUTY SPEAKER: Please restrain yourself. Please sit down. Please sit down. దయాకర్ రావు గారు చాలు, దయచేసి కూర్చోండి.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి : సార్, గౌరవనీయులు దయాకర్ రావు గారు మాట్లాడిన భాష సరిగా లేదు, ౹౹ అనే మాట it is totally unparliamentary. నిజంగా ౹౹ వారికి ఏ ఎండకు ఆ

• Expunged as ordered by the Chair

గొడుగు పట్టే సాంప్రదాయం మాది కాదు, ఎప్పుడు పడితే అప్పుడు ఎవరితోనైనా పొత్తులు పెట్టుకునే పార్టీ మాది కాదు.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

ఈ రోజు మాట్లాడుతున్న వారు, 2009లో, వారితో పొత్తు ఎందుకు పెట్టుకున్నారు. పొత్తు పెట్టుకోవడంలో ఉద్దేశం ఏమిటి? 2008లో తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు గారు ఏమి మాట్లాడారు, ఇప్పుడేం మాట్లాడుతున్నారో జనం అంతా చూస్తూ ఉన్నారు, వారి యొక్క నైజం అర్థమైపోయింది. దయాకర్ రావు గారు మాట్లాడిన మాటలను దయచేసి రికార్డులనుండి తొలగించాలి.

గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ అసెంబ్లీలో తెలంగాణా అని పేరు ఎత్తడానికే నిషేధం, తెలంగాణా వెనుకబాటుతనం గురించి, జరుగుతున్న అన్యాయం గురించిగానీ మాట్లాడటానికి హక్కు ఉండేది కాదు. ఈ రోజు తెలంగాణా గురించి మాట్లాడటానికి వారికి నైతిక హక్కుందా అని అడుగుతున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు పోడియం వద్దకు చేరి మైకు ఇవ్వవలసిందిగా డెప్యూటీ స్పీకర్ గారిని కోరారు)

ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నైజం వారిది, అధికారం వస్తుదంటే ౬౬ • కాంగ్రెస్ పార్టీని పేరెత్తి విమర్శించే నైతిక హక్కు వారికి లేదు.

(At that juncture the Hon'ble Members belonging to TRS entered the Well of the House.)

MR. DEPUTY SPEAKER: Let him conclude.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి : సభ ఆర్డర్‌లో లేనిది నేను మాట్లాడలేను.

MR. DEPUTY SPEAKER: Please conclude.

నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినప్పుడు సభ ఆర్డర్‌లో ఉండాలి, నేను చెప్పదలచుకున్నది చెప్పాలి.

(At that juncture the TRS Members were raising slogans.)

MR. DEPUTY SPEAKER: I am sorry. Please do not disrupt the House. I appeal to the Members to make the House to run. This is not the way. Please sit down.

• Expunged as ordered by the Chair

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు పోడియం వద్దకు చేరి మైకు ఇవ్వవలసిందిగా డిప్యూటీ స్పీకర్ గారిని కోరారు)

సా. 4.20

MR DEPUTY SPEAKER: Please sit down. I am repeatedly making a request. సభని రెచ్చగొట్టే విధంగా కాకుండా దయచేసి సజావుగా నడవటం కోసం మీరేమాత్రం సలహాలు, సూచనలు ఇచ్చినా తీసుకోవడానికి సభ సిద్ధంగా ఉంది. దయాకర్ రావుగారూ, please make an appeal and sit down. దయచేసి మీరెవరినీ రెచ్చగొట్టొద్దు. దయాకర్ రావు గారూ మాట్లాడండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు: సార్ నేనిప్పుడు చీఫ్ విప్‌గారిని ఒకటే అడుగుతున్నాను. శ్రీ నారా చంద్ర బాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ అభివృద్ధి అయ్యిందా కాలేదా అనేది గుండె మీద చెయ్యేసుకొని చెప్పమనండి. హైదరాబాదు డెవలప్ అయ్యింది, తెలంగాణ డెవలప్ అయ్యింది, వరంగల్ జిల్లా డెవలప్ అయ్యిందయ్యా. మీ భూపాల పల్లిని డెవలప్ చేసింది శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు. అది మర్చిపోకు. చాలెంజ్ చేస్తున్నా, ఈఈ*. చంద్రబాబునాయుడిగారి పీరియడ్‌లో హైదరాబాద్, తెలంగాణ కూడా డెవలప్ అయ్యింది. ఈఈ

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఎర్రబెల్లి దయాకర్ రావు గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు: హైదరాబాదు, తెలంగాణ ప్రోపర్టీ అంతా ఈఈ ఈరోజు ఛాలెంజ్ చేస్తున్నావు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయాకర్ రావు గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు: మా నాయకుడు ఇచ్చిన లెటర్‌కు కట్టుబడి ఉన్నాడు. లెటరు వెనుకకు తీసుకోలేదు. తెలంగాణ విషయంలో కట్టుబడే ఉన్నాం. అక్కడి ప్రాంతానికి కూడా న్యాయం చేయాలనే కోరిక తప్పా, అడ్డు పడాలనే ఆలోచన ఎవరికీ లేదు. రాజకీయ లబ్ధి కోసం మీరు మాట్లాడి వక్రీకరణ చెప్పొద్దనేదే నా విజ్ఞప్తి. దయచేసి తెలంగాణ ఎం.ఎల్.ఏ.ల అందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: హరీష్‌రావు గారూ మీరు మాట్లాడండి. దయాకర్ రావు గారూ దయచేసి కూర్చోండి. You only make an appeal please. Please co-operate with the Chair. Kindly sit down.

---

* Expunged as ordered by the Chair

శ్రీ టి. హరీష్ రావుః స్పీకర్ సర్ దయచేసి మీరు మైక్ కట్ చేయొద్దు. నాకొక మూడు నిమిషాలు టైం ఇవ్వండి. మా నాయకుడి మీద, మా పార్టీ మీద స్వీపింగ్ రిమార్క్స్ చేసినపుడు క్లారిఫై చేయడం మా బాధ్యత. నేను ఒకటే అడుగుతున్నా, మమ్మల్ని పట్టుకుని, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని పట్టుకుని ౘౘ •అనే మాటను మాట్లాడడం చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పుడు మేము ఒకటే అంటున్నాము సర్. కొబ్బరికాయ సిద్ధాంతం, రెండు కళ్ళ సిద్ధాంతం, ఇద్దరి కొడుకుల సిదాద్ంతం, ఆపరేషన్ సిద్ధాంతమని నేను చెప్పానా? నేను మా మిత్రుల్ని సూటిగా అడుగుతున్నాను. ఇదే శాసనసభలో మీ స్థానంలో శ్రీ యనమల రామకృష్ణుడు గారు, సభా నాయకుడిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడు ఈ సభలో తెలంగాణ పదాన్ని నిషేధించింది వాస్తవమా? కాదా? నిన్నగాక మొన్న గుంటూరుకు వెళ్ళి ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఆపింది నేనేనని చెప్పింది మీ నాయకుడా? కాదా? ఇప్పటికైనా మీ నాయకుడి చేత వెంటనే పార్లమెంటులో బిల్లు పెట్టమని ఒక్క మాట చెప్పించగలుగుతారా? అసలు మీ నాయకుడికి మారు పేరు ఉందండీ. ౘౘ

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

MR.DY.SPEAKER: Those words will not get into the records.

Please go back to your seats. I have already given the ruling, నేను ఏమి మాట్లాడుతున్నానో వినండి. నేను మాట్లాడేది వినకుండా మీరు మాట్లాడితే నేనేమీ చేయలేను. దయచేసి మీరు మీమీ స్థానాలో కూర్చోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. I have already given the ruling. Please go back to your seats. Please resume your seats. Please co-operate with the Chair to run the House. It is a very important Bill.

(INTERRUPTIONS)

అందరి సభ్యులకు మనం అవకాశం ఇవ్వాలి. మిగతా సభ్యులను కూడా మాట్లాడనివ్వాలి. మనం మాట్లాడుతూ, మనతోపాటు మిగతా సభ్యుల అభిప్రాయాలను కూడా చెప్పనివ్వాలి. దయచేసి కూర్చోండి.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు "చెప్పాలి చెప్పాలి క్షమాపణ చెప్పాలి" అనే నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

MR. DY.SPEAKER : The House is adjourned to meet again at 9-00 a.m. tomorrow.

(The House then adjourned at 4.27 p.m. to meet again at 9.00 a.m. on Friday, 10th January, 2014.)

• Expunged as ordered by the Chair